RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal




సంపుటి : 13 | సంచిక : 11 | ఆదిలాబాద్ | బుధవారం, మే 14, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

# ప్రజల ప్రభుత్వం ఉండరాదని బిఆర్ఎస్ కుట్రలు

- గత పది సంవత్సరాలు దోపిడీ మూలంగానే
- రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం రాష్ట్ర ప్రజలకు అందలేదు
- గత ప్రభుత్వం గిరిజన మహిళ రైతులను చెట్టుకు కట్టేసి కొట్టింది
- ఈనెల 18న ఇందిరా గిరి జల సౌర వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు
- గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్ : ప్రతి పథకం ప్రజల మంచి కోసం తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వం ఉండరాదని టిఆర్ఎస్ కుట్రలు చేస్తుంది ప్రజలు గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని లక్ష్మీ నరసింహపురం లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నాం అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నట్టు తెలిపారు. ధనిక రాష్ట్రాన్ని గత పాలకుల చేతిలో పెడితే పదేళ్లు పాలించిన వారు ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ఆనాడు వారు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ప్రజల సొమ్మును గత పాలకులు దోపిడీ చేయడం మూలంగానే నేడు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న రైతు రుణమాఫీ, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇల్లు వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందకుండా పోయాయి అన్నారు. గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వివరించారు.

అటవీ హక్కుల చట్టం కింద కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వెళితే.. మహిళలని చూడకుండా గత పది సంవత్సరాలు పాలించిన ప్రభుత్వం చెట్టుకు కట్టేసి కొట్టింది అన్నారు. గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట లోని చెంచు కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించబోతున్నాం అని వివరించారు. ఈ పథకం కింద 12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు గిరిజనులకు ఆదాయం వచ్చేలా ఉద్యానవన శాఖతో ప్రణాళికలు సిద్ధం చేసినట్టు వివరించారు. ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపుసెట్టు, స్ప్రింక్లర్లు, అవకాడో, పామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తాం అన్నారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే మన జీవితాలు మెరుగవుతాయి, దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణ ఎదుగుతుందని పోరాటం చేశామని గుర్తు చేశారు. వనరులు, ఆర్థిక సంపద తెలంగాణ ప్రాంత ప్రజలు వాడుకుంటే వారికి మేలు జరుగుతుందని సోనియాగాంధీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిందని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని వారి చేతికి అప్పగిస్తే 7 లక్షల కోట్ల అప్పులు మిగిల్చారు అన్నారు. పదేళ్ల కాలంలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదు, ఏ ఒక్క దళితునికి మూడెకరాల భూమి పంపిణీ చేయలేదు, ఇంటికో ఉద్యోగం ఇవ్వలేదు, ప్రతి మండలంలో కేజీ టు పీజీ పాఠశాలలో నెలకొల్పుతామన్నారు దాన్ని పక్కన పడేశారు.

7 లక్షల కోట్ల అప్పుచేసి ఒక పెద్ద పరిశ్రమ, నాగార్జునసాగర్, ఎస్సారెస్పీ వంటి ఒక భారీ నీటి ప్రాజెక్టును కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు నిర్మించలేదు అన్నారు. రాష్ట్ర సొమ్ము కాజేసి దివాలా తీయించి బ్యాంకులకు రాష్ట్రాన్ని కుదరపెట్టి తగుదునమ్మ అంటూ కేసిఆర్ కుటుంబం మాట్లాడుతుందని విమర్శించారు. ఈ రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశాం, 22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నాం, గిరిజన నియోజకవర్గాల్లో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఈ పథకం దేశ చరిత్రలోనే ఓ రికార్డు అన్నారు. ఇంటికో ఉద్యోగం అని 10 సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారు కానీ మేం అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించాం, ఏడాదిన్నర కాలంలో 57, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు యువతను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం అనే స్వయం ఉపాధి పథకాన్ని తీసుకు వచ్చాం. 5 లక్షల మంది నిరుద్యోగులు వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్ల నిధులు ఖర్చు చేయనున్నాం. జూన్ 2న నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం శాంక్షన్ లెటర్లు అందజేస్తాం అన్నారు. 10 సంవత్సరాలు పాటు పాలించిన కేసీఆర్ నిరుద్యోగ యువత గురించి ఎందుకు ఆలోచించలేదు అని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి వంటి ఏ పథకాన్ని ఆపలేదు రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నాం అన్నారు. లక్ష రుణమాఫీనీ కెసిఆర్ ప్రభుత్వం పదేళ్లపాటు చేయలేకపోయింది అదే ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం 21,500 కోట్లు ఖర్చు చేసాం అన్నారు. 13వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతినెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రంలో సగభాగంగా ఉన్న మహిళలు రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి, గుడికి, లేదా పిల్లల బడికి వెళ్లేందుకు ప్రతి మహిళ ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యాన్ని ఇందిరామా ప్రభుత్వం కల్పించింది, అయితే మహిళలు తిరగొద్దు ఉచిత బస్సు ప్రయాణం బాగాలేదని సీఎం కేసీఆర్ అంటున్నారని తెలిపారు. పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం అన్నారు. 200 యూనిట్ల లోపు వాడుకునేవారికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నాం అందుకు సంబంధించిన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖకు చెల్లిస్తుందని ఈ పథకం ద్వారా ప్రతి గ్రామంలో 80 నుంచి 90 శాతం మంది కరెంటు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేకుండా పోయింది అన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు అందిస్తూ వారి తరఫున 12,500 కోట్ల రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది అన్నారు. కెసిఆర్ 10 ఏళ్లపాటు నీటిపారుదల ప్రాజెక్టులను గాలికి వదిలేస్తే మేము రాగానే ఆరు నెలల్లో పూర్తి అయ్యేవి, మూడు సంవత్సరాల్లో పూర్తి అయ్యేవి గుర్తించి నిధులు కేటాయించి వాటిని పూర్తి చేసే పనిలో పడ్డాం అన్నారు.

రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు.



## వాహ్.. చార్మినార్...

వివిధ దేశాలకు చెందిన మిస్ వరల్డ్ పోటీ దారులు మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని చార్మినార్ సందర్శించి హెరిటేజ్ వాక్ నిర్వహించారు. తదుపరి లాడ్ బజార్ లో ఉన్న గాజులు, ముత్యాల దుకాణాలను సందర్శించారు. అనంతరం చౌమహల్ల ప్యాలెస్‌కు వెళ్లారు.

## రైలు కార్యకలాపాల నిర్వహణభద్రతపై సమీక్ష

- ఎలాంటి పొరపాట్లు జరక్కుండా చూడండి
- దక్షిణ మధ్య జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్




దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రత కోసం తీసుకోవలసిన చర్యలపై సమగ్ర సమీక్షా సమావేశాన్ని ఈ రోజు అనగా తేదీ మే 13, 2025 న సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ శ్రీ నీరజ్ అగ్రవాల్ గారు, వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతోపాటు మొత్తం 6 డివిజన్ల అనగా సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు మరియు, నాందేడ్ డివిజనల్ రైల్వేమేనేజర్లు (డి.ఆర్.ఎమ్ లు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో పాల్గొన్నారు. అరుణ్ కుమార్ జైన్ జోన్ రైలు కార్యకలాపాల భద్రతపై వివరణాత్మక సమీక్ష నిర్వహించారు. ఎప్పటికప్పుడు జారీ చేసిన రైల్వే బోర్డు మార్గదర్శకాల ప్రకారం భద్రతా నియమాలు మరియు విధానాలను ఖచ్చితంగా పాటించాలని ఆయన అధికారులు మరియు సిబ్బందిని ఆదేశించారు. రైలు కార్యకలాపాలలో భద్రతను నిర్ధారించడంపై కూడా ఆయన నొక్కిచెప్పారు మరియు ఎటువంటి సత్వర పద్ధతులను అనుసరించవద్దని ఆదేశించారు. విధి నిర్వహణలో ఎలాంటి చిన్న పొరపాట్లు కూడా జరగకుండా మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులు/సిబ్బందికి సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో శ్రీ అరుణ్ కుమార్ జైన్ గారు వర్షాకాలం దృష్ట్యా రుతుపవనాలు ప్రభావితమయ్యే అవకాశం ఉన్న విభాగాలు, వంతెనలు, సొరంగాలు మరియు వాటి నిర్వహణ స్థితిపై ప్రాథమిక దృష్టిని పెట్టారు. ట్రాక్‌లపై వరదలు రాకుండా మరియు రైళ్లు సజావుగా నడిచేలా సైడ్ వాటర్ డ్రెయిన్‌లు మరియు జలమార్గాలను శుభ్రపరచడం మరియు నిర్వహణ చేయడం, అదనపు జలమార్గం ఏర్పాటు చేయడం వంటి వాటిని నిర్ధారించాలని జనరల్ మేనేజర్ సంబంధిత అధికారులకు తెలియజేశారు. పరికరాలు సురక్షితంగా పనిచేసే స్థితిని నిర్ధారించుకోవాలని మరియు అవసరమైన అన్ని వర్షాకాల జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులు మరియు సిబ్బందికి సూచించారు. అరుణ్ కుమార్ జైన్ అగ్నిమాపక భద్రత మరియు సిగ్నలింగ్ వ్యవస్థలకు సంబంధించి జోన్‌లో నిర్వహిస్తున్న వివిధ భద్రతా డ్రైవ్‌ల పురోగతిని కూడా సమీక్షించారు. ఆరు డివిజన్లలో లోకో పైలట్లు/అసిస్టెంట్ లోకో పైలట్లు మరియు వారి కుటుంబ సభ్యుల కోసం చేపడుతున్న సమగ్ర కౌన్సెలింగ్ సెషన్‌ల స్థితిని కూడా ఆయన సమీక్షించారు.



## వేగంగా కొనసాగుతోన్న ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ

-ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడి

హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 61.45 శాతం యాసంగి వడ్ల కొనుగోళు పూర్తయ్యాయి. మే 12వ తేదీ నాటికి రాష్ట్రవ్యాప్తంగా 43.10 లక్షల మెట్రిక్? టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. నిరుడు 202324 సంవత్సరం ఇదే సమయానికి 29.88 లక్షల టన్నుల ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయి. 2022 23లో 19.62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు జరిగాయి. గత ఏడాదితో పోలిస్తే యాసంగి సీజన్?లో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఎక్కువ కొనుగోలు కేంద్రాలను నెలకొల్పింది. 2023 24లో 7178 కేంద్రాలు ఏర్పాటు చేయగా... ఈసారి 8245 కేంద్రాలు నెలకొల్పింది. ఈ ఏడాది యాసంగిలో రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 60.14 లక్షల ఎకరాల్లో వరి సాగయింది.

మొత్తం 1.29 కోట్ల మెట్రిక్? టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. మొత్తం 70.13 లక్షల మెట్రిక్? టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది.

## కార్పొరేట్ కాలేజీలు లెక్చరర్స్ నీ వేసవిలో వేధించడం సరికాదు

-టీపీటీఎల్ఎఫ్ డిమాండ్

హైదరాబాద్ : ప్రైవేట్ విద్యాసంస్థలు తమ సంస్థల్లో పని చేసే ప్రైవేట్ లెక్చరర్స్ నీ వేసవిలో అడ్మిషన్ ల పేరుతో వేధింపులు చేయడాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ (టీపీటీఎల్ఎఫ్) ఆధ్వర్యంలో ఈరోజు ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శికి రాష్ట్ర అధ్యక్షులు ఏ.విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు కొమ్ము విజయ్, రాష్ట్ర నాయకులు పి.విజయ్ లు మేమోరండం ఇవ్వడం జరిగింది. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు ఏ విజయ్ కుమార్ మాట్లాడుతూ సమ్మర్ లో అడ్మిషన్ ల పేరుతో విద్యార్థులను ఎక్కువ మందిని చేర్పించాలని టార్గెట్ లు పెడుతూ లెక్చరర్లను యాజమాన్యాలు వేధిస్తున్నాయని, వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. వేసవిలో కాలేజ్ కి రమ్మని అంటూ, వచ్చిన వారికి టార్గెట్స్ పెడుతూనే మరో పక్క జీతాలు రెండు నెలలు ఏప్రిల్, మే ఇవ్వటం లేదు. ఇది చాలా దారుణమైన విషయం. ఇప్పటికే అంతంత జీతాల తోటి జీవనం లాగిస్తున్న ప్రైవేట్ లెక్చరర్లకు రెండు నెలలు జీతం రాకపోతే అప్పులు చేస్తూ బతుకు ఈడుస్తున్న పరిస్థితి. యాజమాన్యాలు కావాలనే వేసవిలో జీతాలు ఆపుతున్నారు. ఇలాంటి బాధలు పెట్టే చర్యలను ఆపాలని డిమాండ్ చేశారు.

ప్రైవేట్ లెక్చరర్స్ విద్యారంగానికే సేవలు చేస్తున్నారు. కావున సంక్షేమం పట్టించుకోవడం ఇంటర్ బోర్డు కర్తవ్యం. అందుకే 12 నెలలు జీతం ఇచ్చేలాగా ఇంటర్ బోర్డు ఉత్తర్వులు జారీచెయ్యాలి. జీతాలు ఇవ్వని కాలేజ్ పై చర్యలు తీసుకోవాలని ఇంటర్మీడియెట్ కార్యదర్శిని కోరడం జరిగింది.

## వన్యప్రాణులకు తాగునీరు, ఆహారం అందించడంలో అశ్రద్ధ వద్దు: కొండా సురేఖ

హైదరాబాద్: రాష్ట వ్యాప్తంగా అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యారణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధికారులను ఆదేశించారు. అలాగే వన్యప్రాణులకు తాగునీరు( ఆహారం విషయంలో ఎటువంటి అశ్రద్ధ వహించద్దని సూచించారు. ఒకేసారి పెద్ద అగ్ని ప్రమాదాలు జరిగితే వాటిని నివారించేందుకు అన్ని రకాల పరికరాలు అందుబాటులో ఉన్నాయా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అడవుల్లో అగ్ని ప్రమాదాలు, నివారణ, వన్యప్రాణి సంరక్షణ చర్యలపై సంబంధిత ఉన్నతాధికారులతో సచివాలయంలోని తన ఛాంబర్‌లో మంగళవారం రాష్ట్రంలోని వివిధ జోన్ల సీసీఎఫ్‌లు, అన్ని జిల్లాల డీఎఫ్ఓలతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రి మాట్లాడుతూ అగ్నిప్రమాదాల వల్ల వన్యప్రాణులు ఇబ్బందులు పడకుండా ఏమి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. అటవీ శాఖ తరఫున ఏం చర్యలు తీసుకుంటున్నదీ వైల్ లైఫ్ బోర్డు ఉన్నతాధికారులు మంత్రికి వివరించారు. వేసవి దృష్ట్యా అడవుల్లో, జూ లలో వన్యప్రాణుల, ఇతర జంతవులకు తగిన తాగునీటి సదుపాయాల కల్పన ఉందా అని మంత్రి సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఇందుకు అధికారులు సమాధానం ఇస్తూ అయితే, ఈ వేసవిలో జంతువుల కోసం 2,168 నీటి గుంతలు ఏర్పాటు చేసినట్టు మంత్రికి వివరించారు. నీటి గుంతల్లోకి నీటిని ప్రతిరోజూ ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా ఎప్పటికప్పుడు తీసుకువస్తున్నామని తెలిపారు.

# సంపాదకీయం

## రిజర్వేషన్లపై కులగణన ప్రభావం

భారత దేశంలో బ్రిటిష్ పాలనా కాలం నుండే జనాభాను లెక్కించడం మొదలైంది. 1881లో మొదలైన జనగణన ప్రతి పదేళ్ళకోసారి లెక్కించడం జరుగుతున్నది. 1931 జనగణన వరకు కులాల వివరాల్ని కూడా సేకరించేవారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1951లో జరిగిన జనగణన నుండి షెడ్యూల్డు కులాలు, తెగల వారిని మినహాయించి మిగిలిన కులాల వివరాల్ని నమోదు చేయడం లేదు. 2021 లో జరగాల్సిన జనగణన కరోనా మహమ్మారి వల్ల జరగలేదు. వివిధ రాష్ట్రాలో అసెంబ్లీ ఎన్నికలు, తదనంతరం లోక్‌సభ ఎన్నికలు జరగడంతో జనాభా లెక్కలు వాయిదా పడుతూ వచ్చాయి. దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన కూడా చేయాలని కాంగ్రెస్ పార్టీతో సహా అన్ని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం అనూహ్యంగా జనాభా లెక్కలతోపాటు కులగణన కూడా చేయనున్నట్లు ప్రకటించింది. జనాభా లెక్కలు అనే అంశం భారత రాజ్యాంగంలోని కేంద్ర జాబితాలో పేర్కొనబడిన అంశం కాబట్టి కేంద్రమే సమగ్రంగా జనగణన చేస్తామని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. భారత దేశమంటే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక. వివిధ మతాలు, కులాలు, ప్రాంతాలు, భాషలు, సంస్కృతులు, ఆచార వ్యవహారాలు ఎన్ని ఉన్నా మనమంతా భారతీయులమనే భావన ఇక్కడి ప్రజల్లో బలంగా ఉంటుంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగే ఎనిమిదో జనగణన ఇది. దీంట్లో కులాలవారీగా వివరాల్ని సేకరించడం ద్వారా దేశంలో ఉన్న 28 రాష్ట్రాలు, 8 కేంద్ర ప్రాంత పాలిత ప్రాంతాల్లో ఆయా సామాజిక వర్గాల్లోని కులాల జనాభాతోపాటు వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు, విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో వారి వాటా కూడా తెలిసే అవకాశం ఉంటుంది. దేశంలో జనాభాను ఒసి, బిసి, ఎస్‌సి, ఎస్‌టి సామాజిక వర్గాలుగా వర్గీకరించారు.

అయితే ఒక్కో కులం, ఒక్కో రాష్ట్రంలో, ఒక్కో వర్గంలో ఉంటుంది. వివిధ రాష్ట్రాల్లో ఆయా కులాల సామాజిక, ఆర్థిక వెనకబాటు ఆధారంగా ఈ విధంగా వర్గీకరించబడ్డాయని చెప్పవచ్చు. ఒక రాష్ట్రంలో ఒక సామాజిక వర్గం ఒసి జాబితాలో ఉంటే మరో రాష్ట్రంలో బిసి జాబితాలో చేర్చబడింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 1976 వరకు బిసి జాబితాలో ఉన్న కొన్ని కులాల్ని ఎస్‌టి జాబితాలోకి చేర్చడం జరిగింది. ఇప్పటికీ చాలా కులాలు తమను బిసి, ఎస్‌సి, ఎస్‌టిల జాబితాలో చేర్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్ని డిమాండ్ చేస్తున్నాయి. జనాభా లెక్కలతోపాటు కులాల వారీగా వివరాల్ని సమగ్రంగా సేకరించడం వల్ల దేశవ్యాప్తంగా ఏయే కులాలు సామాజిక, ఆర్థిక, రాజకీయ వెనకబాటుకు గురయ్యాయో తెలుసుకునే అవకాశం ఉంటుంది. దీని ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించే సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగే వీలుంటుంది. గత లోక్‌సభ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా కులగణన జరపాలని పెద్ద ఎత్తున కాంగ్రెస్ ప్రచారం చేసింది. తాము అధికారంలోకి వస్తే రిజర్వేషన్ పరిమితిని తొలగిస్తామని కూడా చెప్తోంది. దేశవ్యాప్తంగా పౌరులందరికీ విద్య, ఉద్యోగావకాశాలతోపాటు, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని కల్పించడం రిజర్వేషన్ ముఖ్య ఉద్దేశంగా చెప్పవచ్చు. 2011 జనగణన ప్రకారం దేశంలో ఎస్‌సి సామాజిక వర్గజనాభా 16.6% అయితే వారికి 15% రిజర్వేషన్, ఎస్‌టి జనాభా 8.6% అయితే వారికి 7.5% రిజర్వేషన్ అమలవుతుంది. ఒబిసి జాబితాలో ఉన్న వారికి 27% రిజర్వేషన్ అమలు అవుతుంది. అయితే ఒబిసి జనాభా ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉంది. పేదరికానికి కులం, వర్గంతో సంబంధం లేదని 2019 లో కేంద్ర ప్రభుత్వం ఒసిల్లోని పేదల కోసం ఎస్‌సి, ఎస్‌టి, బిసి వర్గాల రిజర్వేషన్ ప్రయోజనాలకు నష్టం వాటిల్లకుండా 103 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఇడబ్లుఎస్ చట్టం తీసుకువచ్చి 15(6), 16(6) ఆర్టికల్స్ ప్రకారం 10% రిజర్వేషన్‌ను కల్పించింది. దీంతో దేశంలోని ఒసి, బిసి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాల్లో అర్హులైన ప్రతి వ్యక్తికి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ ఫలాలు దక్కేందుకు అవకాశం ఏర్పడింది. రిజర్వేషన్ అనే అంశం సమాజంలోని సామాజిక న్యాయం, సమానత్వం, చట్టపరమైన పరిమితుల మీద ఆధార పడి ఉంటుంది. ఈ అంశం పై భారత సుప్రీంకోర్టు 1992లో ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో 50% పరిమితిని నిర్దేశించింది. తెలంగాణలో కాంగ్రెస్ 2023 ఎన్నికల్లో బిసిలకు కామారెడ్డి డిక్లరేషన్‌లో 42% రిజర్వేషన్ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ వ్యాప్తంగా కులగణన నిర్వహించి రాష్ట్ర జనాభా 3.70 కోట్లని తెలిపింది. దేశంలో రిజర్వేషన్ పెంపు అంశం తెర మీదకు వచ్చినపుడు అందరికీ తమిళనాడులో అమలవుతున్న రిజర్వేషన్ విధానం గుర్తుకు వస్తుంది. కానీ అక్కడ ఈ అంశాన్ని రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్‌లో చేర్చడం వల్ల న్యాయ సమీక్షకు అతీతంగా మారింది. 2007లో వచ్చిన ఐ.ఆర్ కోయల్హో కేసులో సుప్రీం కోర్టు తీర్పు చెబుతూ 9 వ షెడ్యూల్‌లో చేర్చిన అంశాలు రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విరుద్ధంగా ఉండరాదని, అవి న్యాయ సమీక్షకు అతీతం కావని పేర్కొంది. రిజర్వేషన్ పెంపు అంశం కేంద్ర పార్లమెంటు అధికార పరిధిలో రాజ్యాంగ సవరణతో ముడిపడి ఉంటుంది. దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కుల గణన కూడా నిర్వహించనున్నట్లు కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో ఈ ప్రభావం రిజర్వేషన్ల పై ఏ విధంగా ఉండబోతుందో అన్నదానికి కాలమే సమాధానం చెప్తుంది.

# సామాజిక సమానత్వానికి మార్గదర్శి

తెలంగాణ చరిత్రలో నిజాం పాలన వ్యతిరేకంగా సాగిన ఉద్యమాలు ప్రజల హక్కుల సాధనకు, సామాజిక సమానత్వానికి మార్గాన్ని చూపినవిగా నిలిచాయి. ఆ ఉద్యమాలకు ప్రాణం పోసిన వారు అనేకమందే ఉన్నా, వారిలో నూతి విశ్వామిత్ర వంటి నాయకులు ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన ఆర్యసమాజ తత్త్వాల ప్రభావంతో ఆక్రమిత రాజ్యాన్ని ఎదిరించిన నాయకుడిగా చరిత్రలో నిలిచారు. ఆయన జీవితం– శీలవంతమైన తపన, సాంఘిక స్పృహ, ధర్మ నిష్ఠకు ప్రతీక. ఆయన ఆర్యసమాజం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి, నిజాం పాలనను వ్యతిరేకించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు. నల్గొండ జిల్లాకు చెందిన ఆయన, ఆ ప్రాంతంలో ఉద్యమాన్ని నడిపించారు. నూతి విశ్వామిత్ర (1926–2005) నిజాం పాలన వ్యతిరేక ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన ఆర్యసమాజ నాయకుడు. ఆయన 1926 మే 14న జన్మించారు. నూతి విశ్వామిత్ర జన్మించిన నల్గొండ జిల్లా అప్పట్లో నిజాం పాలనలో ఉన్నది. ప్రజలపై ఆ పాలకుల దమన విధానాలు తీవ్రంగా ఉండేవి. సామాన్యులకు న్యాయం దొరకని పరిస్థితుల్లో మతపరమైన వివక్షలు, సామాజిక అసమానతలు తీవ్రమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయన ఆర్యసమాజ ప్రభావంతో ప్రజలకు అక్షర జ్ఞానం, స్వాతంత్ర్యం, సమానత్వం అనే విలువల పట్ల అవగాహన కలిగించారు. ఆర్యసమాజం ద్వారా వచ్చిన వేదాధారిత సమాజ దృష్టితో ఆయన గ్రామగ్రామాన ప్రచారం సాగించారు. శుద్ధి ఉద్యమం ద్వారా మార్పిడులను తిరిగి హిందూ మతంలో చేర్చే ప్రయత్నాలు, సమాజ పునర్నిర్మాణానికి ఊపిరిలా పనిచేశాయి. ఆర్యసమాజం ద్వారా మతపరమైన చైతన్యం కలిగించిన ఆయన, రాజకీయంగా కూడా ప్రజల్లో ఉద్యమ తీవ్రతను కలిగించారు. నిజాం రాజ్యంలో హిందూ ప్రజలపై ఉన్న ఒత్తిడిని గమనించిన విశ్వామిత్ర, మొదట ప్రజల్లో ధైర్యం నూరిపోశారు. తర్వాత వారి ఆత్మ బలాన్ని రాజనీతిక మార్గంలో మార్చేందుకు కృషిచేశారు. ఆయన ప్రసంగాలు, భిన్న వర్గాల మధ్య సమభావనకు నాంది పలికాయి. ఆయన అభిప్రాయంలో మతం ఎప్పుడూ మానవ హితం కోసం ఉండాలి కాని అధికారిక హింసకు అడ్డం కాలేదు. 1940లలో ఆయన స్థానిక యువకులతో కలిసి ఆరెంజ్ ఆర్మీ అనే రహస్య విప్లవ సంస్థను ఏర్పాటు చేశారు. ఇందులో యువకులు, రైతులు, దళితులు పాల్గొని, నిజాం ప్రభుత్వం చేసిన అన్యాయాలను ఎదుర్కొనే ప్రయత్నం జరిగింది. ఈ ఆర్మీ సంస్థ ప్రభుత్వ భూముల ఆక్రమణ, జమీందార్ల దోపిడీని వ్యతిరేకించే కార్యక్రమాలు చేపట్టింది. దేశవ్యాప్తంగా గాంధీ ప్రారంభించిన అసహకార ఉద్యమం ప్రభావం ఆయన పైనా పడింది. కానీ, నిజాం రాజ్యంలో బ్రిటీష్ శాసనాల కన్నా బలమైన ఉగ్ర నిర్బంధాలు ఉండటంతో, ఉద్యమం గుప్తంగా, సాయుధంగా మారాల్సిన అవసరం ఏర్పడింది. 1946 నుండి ప్రారంభమైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సమయంలో ఆయనకు నాయకత్వం లభించింది. నిజాం రాజ్యంలో భూములు దళారుల చేతిలో ఉండి, రైతు దాస్య జీవితం గడిపేవాడు. మున్సిపాలిటీలలో, పోలీస్ వ్యవస్థలో, విద్యా సంస్థలలో మతపరమైన వివక్షా చెలామణిలో ఉండేది. ఈ నేపథ్యంలో కమ్యూనిస్టు భావజాలం, ఆర్యసమాజ సిద్ధాంతాలు కలిసిపోయి ప్రజలలో తిరుగుబాటుకు రూపమిచ్చాయి. నూతి విశ్వామిత్ర ఆ ఉద్యమాలకు నైతిక మార్గదర్శకుడిగా నిలిచాడు. ఆయుధాన్ని చేతబట్టి పోరాడే వారికి ఆయన మాటలే స్ఫూర్తిగా నిలిచాయి. అన్ని దిక్కుల నుంచీ వచ్చిన ఒత్తిడులను ఎదుర్కొంటూ, ఆయన భయపడకుండా ప్రజల పక్షాన నిలిచారు. ఆయన పరోక్షంగా ప్రజలకు 'ఆత్మరక్షణ హక్కు' అనే భావనను బలంగా బోధించారు. ఆయన తన మతసామరస్య ప్రసంగాల్లో ఎక్కడా ద్వేష భావన రేకెత్తించ లేదు. హింసను ప్రేరేపించలేదు. కానీ అబలుల పరిరక్షణ కోసం ధైర్యంగా నిలవాలన్న సందేశాన్ని ఇచ్చారు. నిజాం పాలన అంతరించాక కూడా ఆయన జీవితం ప్రజల మధ్యనే సాగింది. రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వాలపై తన సూచనలు, విమర్శలు ఓ స్వచ్ఛతను కలిగి ఉండేవి. ఆయన విద్యాభివృద్ధిపై, బాలికా విద్యపై ఎక్కువ దృష్టి పెట్టారు. గ్రామాల్లో యువతను సంఘటనలుగా మారుస్తూ, వారిని ప్రజాసేవకు సిద్ధం చేసారు. ఆయనకు పదవుల పట్ల ఆశక్తి లేకపోయినా, ప్రజల మన్నన సంపాదించడంలో ముందుండేవారు. ఆర్యసమాజం నిర్వహించిన పాఠశాలలు, వేద పాఠశాలలు ఆయన ఆశయాల ప్రతిరూపాలుగా నిలిచాయి. ఆయన 2005 డిసెంబర్ 3న హైదరాబాద్లో తల గాయంతో మరణించారు. నూతి విశ్వామిత్రకు తగిన స్థాయిలో చరిత్ర రికార్డుల్లో స్థానం దక్కలేదు. కానీ ఆయన జీవితం మౌనంగా ప్రసారమైన ఉద్యమ గాథ. ఆయన రాసిన కొన్ని ఆత్మపరిశీలనాత్మక రచనలు, భాషణలు ఇంకా వ్యక్తిగత డైరీలు ఇప్పుడు కూడా విద్యార్థి పరిశోధకులకు ఒక కొత్త వేదంగా నిలుస్తున్నాయి. నూతి విశ్వామిత్ర జీవితం ప్రజల హక్కుల సాధనకు, సామాజిక సమానత్వానికి మార్గదర్శకంగా నిలిచింది. ఆయన సేవలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. ఈరోజు తెలంగాణ రాజ్యంగా ఏర్పడినప్పటికీ, అలాంటి గొప్ప యోధుల సేవలు మరువకూడదు. వారి త్యాగాల వల్లే ఈ భూమి గర్వించగలిగిన స్థాయికి వచ్చింది. నూతి విశ్వామిత్ర ఆత్మగౌరవం, మానవహక్కుల పట్ల నిబద్ధత, ఆర్యసమాజ స్ఫూర్తితో చేసిన ఉద్యమం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. నూతి విశ్వామిత్ర జీవిత కథ అనేది ఒక ప్రజా యోధుని గాథ మాత్రమే కాదు. అది ఒక ఉద్యమం ప్రతిబింబం, ప్రజల సంకల్పానికి నిలువెత్తు రూపం. నిజాం రాజ్యంలో అణచివేత ఎదుర్కొన్న తెలంగాణ మట్టిలోంచి మొలిచిన ఈ ధీరుడు, భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఒక ఊహించని శక్తి. ఇలాంటి వ్యక్తుల జీవితాలను మనం గుర్తించాల్సిన అవసరం ఇప్పుడు మరింత ఉంది.

# జ్ఞానసదిలో ముక్తిస్నానం

భారతీయ సంస్కృతి నదుల చుట్టూ పరిమళించింది. ప్రతి నది మన ఆధ్యాత్మిక జీవనశైలిలో ఓ జీవిత దేవత. అయితే వాటిలో సరస్వతీకి అత్యంత ప్రాముఖ్యత ఉంది. ఇది కేవలం జలసంధి కాదు. ఇది జ్ఞానానికి, విద్యకు, సంస్కృతికి ప్రాతినిధ్యంగా నిలిచిన ఆధ్యాత్మిక ప్రవాహం. వేదకాలం నుంచే సరస్వతీ నదికి ఉన్న గౌరవం అపారమైనది. ఋగ్వేదంలో ఈ నదిని "సప్తథీ సిందుమాతా"గా వర్ణించి, వేదవిద్యలకు మూలంగా, వాక్దేవతగా ప్రతిష్ఠించారు. సరస్వతీ అనే పదం తన పేరులోనే ప్రవాహాన్ని, చైతన్యాన్ని వ్యక్త పరుస్తుంది. వాక్సిద్ధిని ప్రసాదించే శక్తిగా సరస్వతీ మనం పూజించే దేవతగా మారింది. పుష్కరాల పునర్విన్యాసం గ్రహచారాల ఆధారంగా నిర్ణయించ బడుతుంది. గురుగ్రహం మిథునరాశిలో ప్రవేశించినప్పుడే సరస్వతీ నదికి పుష్కరాలు వస్తాయి. ఇది ప్రతి 12 సంవత్సరాల కోసారి సంభవించే మహా పుణ్యకాలం. ఈ ఏడాది పుష్కరాలు మే 15న ప్రారంభమవుతున్నాయి.

తొలి 12 రోజులు అధిక పవిత్రమైన ఘట్టంగా భావించ బడతాయి. భక్తులు ఈ కాలంలో నదీ తీరాలకు పోటెత్తి, స్నానం, తర్పణం, దానధర్మాలతో సత్యాన్వేషణ సాగిస్తారు. ఇక భౌగోళికంగా సరస్వతీ నది భూమిపై కనిపించని 'అదృశ్య ప్రవాహం'. శాస్త్రవేత్తలు ఉపగ్రహ చిత్రాల ద్వారా పాకిస్తాన్ హక్రా నది, రాజస్థాన్, హర్యానా ప్రాంతాల్లో ప్రాచీన ప్రవాహ మార్గాలను గుర్తించారు. భూగర్భజల అధ్యయనాల ద్వారా ఈ నది గతంలో హిమాలయాల నుంచి ప్రవహించిన ఘన జలసంధిగా తేలింది. ఇది సింధూ సరస్వతీ నాగరికతకు మూలాధారమైంది. 1980లలో ఇస్రో చేసిన అధ్యయనాలు ఈ నదికి ఆధారిత వాస్తవాలను వెలికి తీశాయి. ఇది భగీరథ ప్రయత్నంతో మళ్ళీ జల రూపాన్ని సంతరించుకునే ఆశాజ్యోతి కూడా. పురాణ పరంపరల్లో సరస్వతీకి గొప్ప స్థానం ఉంది. బ్రహ్మ తన మనస్సులో కల్పించిన ఈ నది త్రిమూర్తుల ఆదేశంతో భూగర్భంలోకి వెళ్లిందన్న కథలు ప్రసిద్ధమైనవి. గంగ, యమునలతో తులన చేస్తూ తన శ్రేష్ఠతను ప్రదర్శించిన సరస్వతీకి గర్వం వచ్చిందని, దానిని తొలగించేందుకు భూగర్భ ప్రవాహంగా మార్చినట్టు పురాణ గాథలు చెబుతాయి. అయినా సరస్వతీ నది అంతర్భాగంగా, త్రివేణీ సంగమంలో భగ్న ప్రవాహంగా ప్రవహిస్తూనే ఉంది. ప్రయాగ్, మానా గ్రామం, కాళేశ్వరం వంటి ప్రాంతాల్లో సరస్వతీ సంధి ప్రాచీన ధార్మిక స్థలాలుగా నిలిచాయి. ఈసారి పుష్కరాల ప్రధాన ఘట్టాలు ఉత్తర భారతంలో జరుగు తున్నాయి. మానా గ్రామం నుంచి బద్రినాథ్ దాకా, హరిద్వార్ నుంచి కురుక్షేత్ర, పుష్కర, ప్రయాగ్ వరకు, దక్షిణాన కాళేశ్వరంలో పుష్కరాల వేడి కనిపిస్తోంది. భక్తులు సరస్వతీ తీరాలకు చేరి స్నానాలు, తర్పణాలు, పూజలు ఆచరిస్తారు. దక్షిణ భారతదేశం లోనూ కాళేశ్వరం సరస్వతీ పుష్కర ఘట్టాలు సందడి చేయ నున్నాయి. ఇక్కడ గోదావరికి సరస్వతీ ప్రతిరూపంగా పూజలు నిర్వహించడం విశేషం. విద్యకు ప్రతీకగా సరస్వతీని సేవించే గుడుల వద్ద వేడుకలు నిర్వహిస్తున్నారు. కేరళ, తమిళనాడులోనూ తీరాల పట్ల భక్తి, అభిమానం కనబడుతోంది. పుష్కరాలు కేవలం జలస్నానం అనుభూతి మాత్రమే కాదు. ఇది ఒక ఆధ్యాత్మిక దిశానిర్దేశం. భక్తులు పుణ్యకాలంలో నదీతీరాలకు చేరి వేద పారాయణాలు, సామూహిక పూజలు, దానధర్మాలు నిర్వహిస్తారు. పుష్కర స్నానం ద్వారా శరీర శుద్ధితో పాటు ఆత్మ శుద్ధి కోరుతారు. పితృదేవతలకు తర్పణం చేస్తూ పరమశాంతిని పొందాలనే ఆశయం ఉన్నది. పురాణాల్లో దశరథుడు పుష్కర స్నానంతో పాప విమోచన పొందినట్లు రామాయణం పేర్కొంటుంది. ఇదే భావన జనాల్లో విశ్వాసంగా స్థిరపడింది.

ఈ పుష్కరాల సమయంలో విద్యా సంస్థలు, వేద పాఠశాలలు, గురుకులాలు విశిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. విద్యార్థులు గురువులతో కలిసి సరస్వతీ హోమాలు చేస్తూ జ్ఞానార్జనంలో నూతన ఉత్సాహాన్ని పొందుతున్నారు. ఈ కాలంలో స్వచ్ఛ సేవా కార్యక్రమాలు, ఆహార దానాలు, అనాథాశ్రమాల సేవలు భక్తుల చేతులారా జరుగు తున్నాయి. ఇది భక్తిని అనుభూతిగా, సేవగా, సమానత్వంగా మలిచే సంధి. ఈ సందర్భం మనకు వేద పరిణతిని గుర్తుచేస్తుంది. సరస్వతీ పుష్కరాలు భారతీయ సంస్కృతిలోని జ్ఞాన ప్రవాహానికి పునరుజ్జీవనంగా మారుతున్నాయి. ఇది ఓ నదీ పూజ కాదు – ఓ సమష్టి స్మృతి. సరస్వతీ జ్ఞానానికి, సంస్కృతికి పునాదిగా నిలిచిన ఆత్మ ప్రవాహం. ఆ ప్రవాహంలో ముక్తి స్నానం మన జీవితాలకు కొత్త మార్గాన్ని చూపించగలదు. ఈ పుష్కరాల విశిష్టతను గుర్తు చేసుకుంటూ, మనం భాగస్వాములవ్వడం ఓ అరుదైన ఆధ్యాత్మిక వరం.

# మర్యాద' గీత దాటితే అశాంతి మంటలే !



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

మర్యాదకు నిలువెత్తు రూపం భద్రాద్రి రామయ్యే. మర్యాద రాముడిగా జీవితం గడపడం ఓ అద్భుత కళ. మర్యాదను ఆంగ్లంలో 'డీసెన్సీ' అని పిలుస్తాం. డీసెంట్‌గా ప్రవర్తిస్తే మనకు సమాజంలో మర్యాద రామన్న అని పేరు వస్తుంది, పలు ప్రయోజనాలను తెచ్చి పెడుతుంది. మర్యాద అనేది ఓ నైతిక ప్రవర్తన మాత్రమే. రాముడి భక్తి, ధర్మం, కరుణల అత్యున్నత ప్రమాణాలను కలిగిన శ్రీరాముడు మర్యాద పురుషోత్తముడు అయ్యాడు. ఇతరులతో మంచిగా, దయగా ఉండడమే మర్యాద అవుతుంది. మన మాటలు, చేతలు, దయాగుణం లాంటివి మన మర్యాదను ప్రభావితం చేస్తాయి. దురుసుతనం, అసభ్యత, స్వార్థం లాంటివి అమర్యాద పేరును తెచ్చి పెడతాయి. సున్నితంగా మాట్లాడటం, ఇతరుల అభిప్రాయాలను గౌరవించడం, తీవ్రమైన చర్యలకు పూనుకోకపోవడం, వాదనలకు దిగకుండా సుహృద్భావ వాతావరణంలో చర్చించుకోవడం మర్యాదకు పునాదులు అవుతాయి. జాతీయ మర్యాద (డీసెన్సీ) దినోత్సవం:

మర్యాద అనేది సున్నితమైన వ్యక్తి ప్రత్యేక ప్రవర్తన. పెద్దలు, పిల్లలు, సహచరులతో సరిగ్గా నడుకోవలసిన విధానమే అసలైన మర్యాద. సంస్కృతంలో మర్యాద అంటే 'సరిహద్దు' అని అర్థం. సమాజంలో ప్రతి సందర్భంలో మనం ఏ మేరకు చొరవ తీసుకోవాలి, ఏం మాట్లాడాలి, ఎలా మాట్లాడాలో తెలిపే సరిహద్దులను మర్యాదగా పిలుస్తాం. హద్దులు దాటి మాట్లాడినా, చర్యకు ఉపక్రమించినా అమర్యాద అవుతుందని తెలుసుకోవాలి. ఏ విషయంలోనైనా హద్దులు దాటితే అధోగతే పడుతుందని తెలుసుకోవాలి. మర్యాద లేదా డీసెన్సీ ప్రాధాన్యాన్ని గుర్తించి అమెరికన్ మహిళ లిసా చొల్నోకి ప్రతి ఏట 14 మే రోజున "జాతీయ మర్యాద దినోత్సవం" లేదా "నేషనల్ డీసెన్సీ డే" పాటించుట ఆనవాయితీగా మారింది. నిస్వార్థత, సరైన రీతిలో స్పందించడం, మాటలను తూటాలుగా కాకుండా ప్రేమతో సున్నితంగా వాడడం, వాదనకు దూరంగా ఉండడం, దయ/కరుణలకు బద్ధులుగా ఉండడం, నైతికంగా ప్రవర్తించడం, సహనాన్ని కలిగి ఉండడం, ఆశావహ దృక్పథంతో ప్రవర్తించడం, నిజాయితీగా ఉండడం, గౌరవాన్ని ఇచ్చి పుచ్చుకోవడం, కలుపుగోలుగా ఉండడం లాంటి లక్షణాలు మనకు మర్యాద రామయ్య పేరును మోసుకొని వస్తాయి. మర్యాదస్థులుగా నిలిపే సూత్రాలు: ఇతరులను, వారి అభిప్రాయాలను సముచితంగా గౌరవించడం అలవాటు చేసుకోవాలి. ఇతరుల అభిప్రాయాలను వ్యతిరేకించినా సున్నితంగా చెప్పగలగాలి. మాటలను అదుపులో పెట్టుకోవాలి. అనేక సందర్భాదిలో మన మాటలే మనకు శత్రువును పెంచుతాయి, అపకీర్తిని తెచ్చి పెడతాయి. వాదన కాకుండా చర్చించడం నేర్చుకోవాలి. వాదనలతో మనుషులు హద్దు మీరి మాట్లాడడం లేదా చేయకూడని పనులు చేయడం లేదా ఇతరులను నొప్పించడా జరుగుతుందని తెలుసుకోవాలి. వాదనలు కోపాలకు దారి తీసి, కొట్లాటల వరకు తీసుకు వెళతాయి. పిల్లలు, యువతలో మర్యాద బీజాలను నాటి మహా మర్యాద వృక్షాలుగా పెంచుకుందాం. మర్యాదపూర్వకమైన సమాజం సుఖశాంతులతో ప్రశాంతంగా ఉంటుంది. డిజిటల్ యుగంలో మాటలు తగ్గిపోయి, ఆన్‌లైన్ రాతలు పెరిగాయి. పిల్లలు మానవ సంబంధాల విలువలను తెలుసుకోలేక పోతున్నారు. ప్రజా సంబంధాలు, కీర్తిప్రతిష్టలు, నమ్మకం, సముచిత గౌరవాలకు పునాదిగా మన మర్యాద కలిగిన ప్రవర్తన ఉపకరిస్తుంది. ప్రతి సందర్భంలో మర్యాద గీత దాటవద్దు, అపఖ్యాతి పాలుకావద్దు. మనిషికి మాత్రమే అద్భుత వ్యక్తిత్వ శాశ్వత ఆభరణంగా నిలుస్తున్న 'మర్యాద లేదా డీసెన్సీ''ని స్వంతం చేసుకుందాం, మర్యాదరామన్న వారసులుగా పేరు తెచ్చుకుందాం.

# స్కైలాబ్ భయోత్పాతం...



స్కైలాబ్...ఈ పేరు నేటి తరానికి అంతగా తెలియకపోవచ్చు. దాదాపు అర్ధ శతాబ్ది క్రితం జనజీవనాన్ని అతలాకుతలం చేసిన సంఘటన. ప్రధానంగా తెలంగాణ అదీ ఉత్తర తెలంగాణ ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురిచేసిన నేపథ్యం. యాభై ఏళ్ల పైబడిన వారిని కదిలిస్తే ఈనాటికీ వెంటనే గుర్తుకు వచ్చి, ఆనాటి తీవ్ర భయాందోళనల పరిస్థితులను కళ్ళకు కట్టినట్లు వివరించే అరుదైన సంఘటనల అపురూప అపూర్వ దృశ్యం. అంతరిక్షంలో మానవులచే నిర్మించిన పరిశోధనా ఉపగ్రహం లాంటి పరికరాల నిర్మిత అతిపెద్ద కేంద్రాన్ని స్కైలాబ్ అంటారు. భూమి గురుత్వాకర్షణ శక్తిని ఛేదించి మొదటి కృత్రిమ ఉపగ్రహం స్పుత్నిక్–1ని 1957–అక్టోబర్‌లో అప్పటి సోవియట్ యూనియన్ పంపించడంతో అంతరిక్ష పరిశోధనలు వేగం పుంజుకున్నాయి. ఆ తర్వాత అంతరిక్షంలోనే మానవుడు పరిశోధనా కేంద్రాన్ని (స్కైలాబ్) స్థాపించి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం, దానిలోనే ఉంటూ పరిశోధనలు చేస్తూ సౌరకుటుంబాన్ని గురించి ఎన్నో కొత్త విషయాలను తెలుసుకోవడానికి ఈ విజ్ఞానం ఉపయోగించుకున్నాడు. ఈ కేంద్రాన్ని అమెరికా, రష్యా, ఇతర అభివృద్ధి చెందిన దేశాలు అంతరిక్షంలో పరిశోధనలు చేయడానికి నిర్మించాయి. ఈ అంతరిక్ష కేంద్రం భూమి పరిభ్రమించే లోపలి కక్ష్యతో నిర్మించబడింది. ఈ అంతరిక్ష కేంద్రం భూమికి 278 నుండి 460 కి. మీ. ఎత్తులో ఉండి, సరాసరి గంటకు 27, 743 కి. మీ. వేగంతో పరిభ్రమిస్తూ ఉండేది. ఇది రోజుకు 16 సార్లు భూమి చుట్టూ ప్రదక్షిణలు చేసేది. ఈ కేంద్రంలో వ్యోమగాములు ఉంటూ, భూగోళ వాతావరణ అధ్యయనానికి, సమాచార ప్రసార సాధనంగా స్కై లాబ్ ను వినియోగించుకున్నారు. స్కైలాబ్ మొదటి యునైటెడ్ స్టేట్స్ అంతరిక్ష కేంద్రం, నాసా ప్రారంభించింది. మే 14 1973, ఫిబ్రవరి 1974 మధ్య 24 వారాలపాటు క్రియాశీలంగా ఉంది. ఇది అంతరిక్ష పరిశోధక నౌక. అమెరికా అంతరిక్ష సంస్థ నాసా దీన్ని రూపొందించింది. కక్ష్యలోకి ప్రవేశపెట్టిన దీని జీవిత కాలం ఏడేళ్లు. అయితే అంతరిక్షం లోకి పంపిన తర్వాత దీన్ని భూమి మీదకు తిరిగి సురక్షితంగా ఎలా తీసుకు రావాలన్న విషయంలో నాసా సరిగా వ్యవహరించలేదు. అయితే ల్యాబ్ గతి తప్పడం మొదలైంది. ఉపగ్రహ జీవిత కాలం ప్రణాళిక ప్రకారం 1974 లో స్కైల్యాబ్ జీవిత కాలం ముగిసిన తరువాత 8 –10 ఏళ్ళ వరకు కక్ష్యలోనే ఉండాల్సి ఉండగా, సౌర కార్యకలాపాలు ఎక్కువ కావడంతో ఉచ్ఛస్థాయిల్లో వాతావరణం పలుచబడి జీవిత కాలం సమయానికంటే ముందే స్కైల్యాబ్ భూ వాతావరణంలోకి ప్రవేశించింది. 1978 చివరలో స్కైలాబ్ నియంత్రణ కోల్పోయి గతి తప్పడం గుర్తించారు. చివరకు అది వేగంగా వచ్చి భూమిని ఢీకొనడం తప్ప వేరే మార్గం లేదని అంతా భావించారు. అదే విషయాన్ని నాటి ప్రధాన ప్రసార మాధ్యమం అయిన రేడియోల ద్వారా పదే పదే ప్రకటింపచేశారు. ఫలితంగా ప్రజలు విపరీత భయాందోళనలకు గురయ్యారు. ఇంకా భారత భూభాగంలోనే ఢీ కొంటుందన్న ప్రచారం ఊపందుకుంది. అదే సమయంలో తెలంగాణ ప్రాంతంలో... నిజామాబాద్ ఎక్కడైనాపడే అవకాశం ఉందంటూ పత్రికల్లో వెలువడ్డ వార్తలు మరింత ఆందోళనకు దారితీసింది. నాడు ఊరూరికీ పత్రికలు రాకున్నా, ఈ వార్తలు దావనంలా వ్యాపించాయి. నాటి ప్రధాన ప్రసార సాధనమైన రేడియో ఉన్న ఇళ్ళ వద్ద జనం గుమి కూడడం, భయాందోళనలకు లోనవడం సర్వ సాధారణంగా మారింది. తెలంగాణ మొత్తం స్కైలాబ్ బారిన పడుతుందన్న శరవేగ ప్రచారం చదువుకున్న, చదువులేని వారు అన్న తేడా లేకుండా తీవ్ర ఆందోళనలో ముంచెత్తి వేసింది. 1979లో జరిగిన ఈ సంఘటన మూడు వారాల పాటు ప్రతి ఆవాస ప్రాంతంలో ఆబాల గోపాలాన్ని కంటికి కునుకు లేకుండా చేసింది. స్కైలాబ్ వలన భూమికి భారీ నష్టం కలుగుతుందని శాస్త్రవేత్తలు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. భూమి పై పడితే మహా ప్రళయం సంభవించినట్టేనని భావించిన అనేక మంది ప్రజలు చాలామంది తమ జీవితాలకు అవే చివరి రోజులని భావించి ప్రాణాలను అరి చేతుల్లో పెట్టుకుని కాలం వెళ్ళ దీశారు. ఆకాశం నుంచి నక్షత్రం లాంటిది భూమిని ఢీకొనబోతోందని, దీంతో ప్రళయం వస్తుందని, మనుషులంతా చనిపోతారన్న ప్రచారం నానాటికీ అధికం అయింది. అయితే అంతరిక్షంలో 24 వారాల పాటు పనిచేసిన తరువాత, కక్ష్య క్షీణించి భూవాతావరణంలోకి ప్రవేశించి స్కైలాబ్ విచ్ఛిన్నమైపోయింది. అంతరిక్ష ముగ్గురు వ్యోమగాముల బృందం స్కైల్యాబ్ భూమిపైపడి నాశనమయ్యే లోపు తమకున్న పరిజ్ఞానంతో 1974 ఫిబ్రవరి 8న భూమికి తిగి వచ్చేశారు. 1979 జూలై 11 న స్కైల్యాబ్ భూవాతావరణం లోకి ప్రవేశించి విచ్ఛిన్నమై పోయింది. స్కైలాబ్ కక్ష్య క్షీణించి, జూలై 11, 1979 న హిందూ మహాసముద్రం మీదుగా వాతావరణంలో కాలిపోయింది.

దాని శకలాలు హిందూ మహా సముద్రం లోను, పశ్చిమా ఆస్ట్రేలియా లోనూ పడ్డాయి.

# హుస్నాబాద్ పట్టణంలో జిల్లా కలెక్టర్ పర్యటన పలు పనులను పరిశీలించారు



హుస్నాబాద్ మే 13(వుదయం ప్రతినిధి): పట్టణంలోని బంజారా భవన్ వెనకాల గల మిషన్ భగీరథ ట్యాంక్ పక్కన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కోసం గుర్తించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి ఆర్ అండ్ బి అధికారులకు ఆ యొక్క స్థల నమూనా ఆధారంగా భవన నిర్మాణానికి ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.ఎల్లమ్మ చెరువు కట్టపై సుందరీకరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారుపట్టణ పరిధిలోని ఉమ్మాపూర్ శివారులో గుట్ట ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి చదును పనులు వేగంగా జరుగుతున్నందున నెల రోజుల్లోపు చదును చేసి ఆ స్థలాన్ని ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ కు అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లెల గడ్డ ప్రాంతంలో నేషనల్ అకాడమిక్ సెంటర్ భవన నిర్మాణానికి సేకరించిన రెండు ఎకరాల స్థలాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థలాన్ని చదును చేసి శంకుస్థాపనకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి క్షేత్రస్థాయిలో సందర్శించి కొత్తగా 150 పడకల ఆసుపత్రి సాంక్షన్ అయినందున ఇప్పుడున్న పాత ఆసుపత్రి భాగాన్ని కూల్చేసి దాని స్థానంలో కొత్త భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని టీజీ ఎంఎస్ఐడిసి అధికారులకు జిల్లా కలెక్టర్ తెలిపారు. పాత భవనంలోని పలు విభాగాలు కొత్తగా నిర్మించిన ఎం సి హెచ్ లోకి మార్చాలని తెలిపారు.

కలెక్టర్ వెంట జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, ఆర్డీఓ రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

# ప్రజలను మోసం చేస్తే ప్రభుత్వాన్ని నిలదీయక తప్పదు

**సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరాలన్నదే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం: సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు**



మధిర,మే 13 వుదయం ప్రతినిధి : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయక తప్పదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు అన్నారు.మంగళవారం సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అధ్యక్షతన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం రెడ్డి గార్డెన్ లో జరిగింది. కౌన్సిల్ సమావేశంలో ప్రజల ఎదుర్కొన్న సమస్యలు వాటిపై పార్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యలు,పార్టీ బలోపేతానికి భవిష్యత్తు కార్యాచరణ పై కౌన్సిల్ సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా బెజవాడ రవి బాబు మాట్లాడుతూ,సంక్షేమ పథకాలు ప్రతి పేదకుటుంబానికి చేరాలన్నదే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని అందుకోసం ప్రభుత్వంపై పోరాడేందుకు వెనుకాడబోమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,ఇతర సంక్షేమపథకాలకోసం దరఖాస్తు చేసుకున్న వారిపేర్లు రాజకీయాలకు తావులేకుండా జాబితాలో చేర్చి పథకాలు అందించాలని,అధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఇప్పటికే ప్రజల వద్ద నుండి ప్రజాపాలన పేరిట ఒకసారి దరఖాస్తులు తీసుకున్నారని కులగణన పేరిట మరోసారి వివరాలు సేకరించారని ఆ తర్వాత గ్రామసభలు పెట్టి మరోసారి దరఖాస్తులు స్వీకరించారని దరఖాస్తుల తోనే కాలం గడిచిపోతుంది తప్ప పథకాలు ప్రజల వద్దకు చేరటం లేదని అన్నారు.సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు ఎం.ఏ రహీం,ఏఐటియుసి డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు,ఏఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్,తలారి రమేష్,ఊట్ల రామకృష్ణ,జిల్లా బ్రహ్మం,పున్నవెల్లి అప్పారావు,తదితరులు పాల్గొన్నారు.

# దోపిడి పాలకులకు వామపక్ష సామాజిక ఐక్యతే ఏకైక మార్గం.

**ఓంకార్ పీడిత ప్రజల మహాశక్తి.**

**ఎం సి పి ఐ (యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్.**





నర్సంపేట మే13(వుదయం ప్రతినిధి): ఓంకార్ శత జయంతి వార్షికోత్సవ ప్రారంభ సభలో వామపక్ష సామాజిక రాష్ట్ర నేతలు పాల్గొని దేశంలో పెరిగిపోతున్న ఆర్థిక అసమానతలకు దోపిడీ వ్యవస్థకు ప్రత్యామ్నాయం వామపక్ష సామాజిక శక్తుల ఐక్య ఉద్యమాలు అని ఎం సి పి ఐ యు జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. కమ్యూనిస్టుల ఐక్యతకు అమరజీవి మద్దికాయల ఓంకార్ కలలు కన్నాడని అది నిజం చేయడం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అసెంబ్లీ టైగర్ ఎం సి పి ఐ యు వ్యవస్థాపకులు అమరజీవి మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభ కామ్రేడ్ గోనె కుమారస్వామి అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అశోక్ ఓంకార్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ప్రజాకవి జయరాజు, సినీ డైరెక్టర్ బాబ్జి, సిపిఐ ఎంఎల్ యు డెమోక్రసీ అధికార ప్రతినిధి చలపతిరావు, బిఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్యప్రకాష్, మురహరి తదితరులు మాట్లాడుతూ అమరజీవి ఓంకార్ త్యాగాలు ఆదర్శాలు ప్రతి కమ్యూనిస్టు ఉనికిబుచ్చుకొని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ దిశలో బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని అందరికీ చెందాల్సిన సంపదను పెట్టుబడిదారులకు కట్ట పెడుతున్నారని ప్రజా ఉద్యమాలను ఆనచివేస్తున్నారని భద్రత వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి మతం అంట కడుతున్నారని ప్రజలకు కనీస అవసరాలు సమకూర్చడంలో కనీస చిత్తశుద్ధి ప్రదర్శించని పాలకులు పోరాడే వారిపై మాత్రం అణిచివేత చర్యలకు పాల్పడుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో ఓంకార్ స్పూర్తితో ఎంతటి త్యాగానికైనా సిద్ధపడి పోరాటాలను నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, పోలి బ్యూరో సభ్యులు కాటం నాగభూషణం, వల్లెపు ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వనం సుధాకర్, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, యువ రచయిత యోజన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ రెడ్డి అంశారెడ్డి, మస్తుల మట్టయ్య, వరికుప్పల వెంకన్న, మంద రవి, కుంభం సుకన్య, తుకారాం నాయక్ లింగంపల్లి శ్రీనివాసరెడ్డి వర్ణం వెంకటరెడ్డి సోమిడ్డి శ్రీనివాస్ తదితరులతోపాటు ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న బృందం ఇతర కళాకారులు ఆటపాట అలరించాయి

# ఈనెల 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని అఖిలపక్షం రౌండ్ టేబుల్ సమావేశం



మధిర మే 13 (వుదయం ప్రతినిధి)మే 20వ తారీకు యావత్ భారతదేశం లో జరిగే సార్వత్రిక సమ్మె కార్యక్రమంలో భాగంగా రెడ్డి గార్డెన్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ మధిర నియోజకవర్గ ఇన్చార్జి కోరంపల్లి చంటి మదిర పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు ఎస్కే బాజీ అధ్యక్షతన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం అన్ని పార్టీల మద్దతుతో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ, సిపిఎం పార్టీ, సిపిఐ పార్టీ మద్దతు తెలిపాయి. రౌండ్ టేబుల్ సమావేశంలో మే 20వ తారీకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి 29 కార్మిక సంఘాలను చేస్తూ నాలుగు కార్మిక చట్టాలు అనే పేరుతో కొత్త విధానాన్ని తీసుకువచ్చి కార్మికులను వెన్నుపోటు పొడిచే విధంగా పని భారాన్ని పెంచే విధంగా ఈ యొక్క కొత్త కార్మిక చట్టాలను తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం చూస్తుంది ఆ చట్టాలకు వ్యతిరేకంగా మే 20వ తారీకు దేశవ్యాప్త సమ్మె జరుగుతుంది. ఈ సమ్మెను అనుసరించి మధిర నియోజకవర్గం లో పైన తెలుపబడినటువంటి పార్టీల ఐక్యమత్యంతో అందరు కలిసి సమ్మెను విజయవంతం చేయాలని మంగళవారం జరిగిన మధిర రెడ్డి గార్డెన్లో సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో ముఖ్య అంశాలు మే 16 వ తారీకు మధిర వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుండి ఆత్కూరు రింగు వరకు బైకుల ర్యాలీ ప్రదర్శన నిర్వహించాలని 18 19 తారీకుల్లో ఆటో యూనియన్ స్టాండ్లు అలాగే మధిర ఆర్టీసీ డిపో లలో ఈ సమయం యొక్క సారాంశం తెలియజేసి వారి మద్దతు కోరడం జరుగుతుంది. ఈ సమ్మెలో అందరూ పాల్గొనవలసిందిగా వాళ్లను కూడా కలిసి మద్దతు తీసుకుంటాము అలాగే తాపీ వర్కర్స్ ఎలక్ట్రికల్ వర్కర్స్ హమాలీ వర్కర్స్ పెయింటింగ్ వర్కర్స్ ఆశా వర్కర్లు ఇలా అన్ని కార్మిక సంఘాలని కార్మికులను కలుపుకొని ఈ సమ్మెను విజయవంతం చేసే విధంగా ముందుకు తీసుకెళ్లాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన వాళ్ళు బి ఆర్ ఎస్ పార్టీ టిఆర్ఎస్ కెవి నుండి ఎస్కే ఖాదర్ సిపిఎం పార్టీ సిఐటియు నుండి సిఐటియు మడుపల్లి గోపాలరావు కార్యదర్శి శీలం నరసింహారావు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బెజవాడ రవి కాంగ్రెస్ పార్టీ మధిర పట్టణ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవి టిఆర్ఎస్ పార్టీ టౌన్ కార్యదర్శి అరిగ శ్రీనివాసరావు మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావతి రమణా నాయక్ మాజీ కౌన్సిలర్ వైవి అప్పారావు మార్కెట్ డైరెక్టర్ ఎస్.కేషను బొగ్గుల భాస్కర్ రెడ్డి ఓట్ల కొండలరావు పెరుమలపల్లి ప్రకాష్ రావు చెరుకూరి వెంకటేశ్వరరావు పాపినేని రామ నర్సయ్య తెల్లప్రోలు రాధాకృష్ణ, బుల్లెద్దు రాజేంద్ర, మంగళగిరి రామాంజనేయలు, పరిస శ్రీనివాసరావు,

పడికంటి మురళి, ఎర్రగుల రాము, ఆళ్ల నాగబాబు, సజ్జ రామారావుక, చింతల నాగేశ్వరరావు, నామాల శ్రీనివాసరావు, వడ్డాణపు మధు, వీరంశెట్టి సీతయ్య ,ఓట్ల రామకృష్ణ మడుపల్లి లక్ష్మణ్, జిల్లా బ్రహ్మం పొన్నవల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# రైతు కుటుంబానికి 5 లక్షల చెక్కు అందజేత



నారాయణపేట టౌన్ మే13(వుదయం ప్రతినిధి) కోస్గి మండలం విద్యుత్ శాఖ వల్ల చనిపోయిన వ్యక్తికి ఐదు లక్షల నష్టపరిహారం చెక్కు అందజేసినట్లు బి కే ఎస్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా తెలిపారు.నారాయణపేట జిల్లా కోస్గి మండలం లోదిపూర్ గ్రామానికి చెందిన వల్పాల్ చెన్నయ్య విద్యుత్ షాకుకు గురై మృతి చెందారు. భార్య అయినా భగవతమ్మకు నారాయణపేట విద్యుత్ శాఖ కార్యాలయము జేఈవో ఇన్చార్జి మొగులప్ప ఐదు లక్షల చెక్కును అందజేశారు.ఇందులో 50,000 వేల రూపాయల చెక్కు మృతుడి భార్యకు అందజేయగా మిగిలినవి నాలుగు లక్షల 50,000వేల రూపాయలను నాలుగు సంవత్సరాల వరకు ఫిక్స్ డిపాజిట్ చేసినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘం జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శాసముల బాలప్ప, జిల్లా కోశాధికారి పటేల్ రంగారెడ్డి, జిల్లా సహా కార్యదర్శి ప్రభు మిస్కిన్,పగిడి మారి గ్రామ అధ్యక్షుడు నాగార్జున,మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి,నారాయణపేట పట్టణ అధ్యక్షుడు ఆకుల వెంకటప్ప, విద్యుత్ అధికారి జంగిడి మల్లేష్, బికేస్ ఉపాధ్యక్షుడు గౌడుగు లక్ష్మీనారాయణ, పట్టణ కార్యదర్శి అంజప్ప యాదవ్, పట్టణ ఉపాధ్యక్షుడు తంగు విశ్వనాథ్ రెడ్డి, బహార్ పేట్ నరసింహ,శర్మపల్లి గ్రామ అధ్యక్షుడు వీరప్ప, అవంగాపురం అధ్యక్షుడు బాలప్ప, కోస్గి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధనం వృధా చేస్తే సహించేది లేదు కూరగాయల మార్కెట్ ని సందర్శించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.

**కోట్లు వెచ్చించి కట్టిన కూరగాయల మార్కెట్ ని వెంటనే వినియోగంలోకి తేవాలి ఎమ్మెల్యే దొంతి.**



నర్సంపేట మే13వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలోని కూరగాయల మార్కెట్ నిరుపయోగంగా ఉండడంతో మున్సిపాలిటీ మరియు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి పర్యవేక్షించడం జరిగింది. అనంతరం శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ కోట్లాది రూపాయలు వెచ్చించి గత ఐదు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉంచారని, తక్షణమే వినియోగంలో తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ వర్షాకాలం సీజన్లోపు మట్టిలో బురుదలో నేల పైన పెట్టడానికి వీలు లేదని రోడ్డుపై విచ్చలవిడిగా కూరగాయలు అమ్మకుండా ప్రజల సౌకర్యార్థం ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని మరమ్మత్తు పనులను చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ, డిఈ, ఇంజనీర్లు కూరగాయల వ్యాపారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానా...జైలు తప్పదు..

## మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి నాలుగు రోజులు జైలు శిక్ష...

జగిత్యాల మే 13 (వుదయం ప్రతినిధి) జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ తమ సిబ్బందితో కలిసి సోమవారం రాత్రి గోవింద పల్లె చౌరస్తాలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో చత్తీస్గడ్ బస్తర్కు చెందిన బసంత్ ఠాకూర్ (29) %వ% వ్యక్తి 550ఎంజి/100 ఎంఎల్ ఆల్కహాల్ స్థాయి ద్వారా పట్టుబడగా అతని పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ జి కరుణాకర్ ముందు హాజరుపరుచగా అతనికి నాలుగు రోజులు జైలు శిక్ష విధించడం జరిగింది అనంతరం ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన వారు ప్రమాదాలను ఎదుర్కొనడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు హాని కలిగించడం జరుగుతుంది కావున దీనిని తీవ్రంగా పరిగణిస్తూ అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు

# పేదల ఇండ్లకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**బోట్ల చక్రపాణి డిమాండ్**




హనుమకొండ, మే 13(వుదయం జిల్లా ప్రతినిధి) : 4వ డివిజన్ పెద్దమ్మ గడ్డ ప్రాంతంలోని జ్యోతిబాస్ నగర్ ఫేస్ 1 మరియు ఫేస్ 2 అలాగే రెండవ డివిజన్ భగత్ సింగ్ నగర్ కాలనీలలో గత 20 సంవత్సరాలకు పైగా నివాసముంటున్న పేదలకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇంటి పథకం కింద ఇల్లు మంజూరు చేసి స్వంత ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొట్ల.చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈరోజు సిపిఎం హనుమకొండ నార్త్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఇన్చార్జి తాసిల్దార్ గారికి వినతిపత్రం అందజేశారు

ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ..... ప్రభుత్వం పేదోళ్లకు సంతింటికల నెరవేర్చే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఇందిరమ్మ పథకం ఈ కాలనీవాసులకు అందరి ద్రాక్ష లాగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు నగరంలో ఇల్లు లేని పేదలు ఇండ్ల కిరాయి కట్టలేక గత 20 సంవత్సరాల క్రితం జ్యోతి బస్ నగర్ ఫేస్ 1 మరియు ఫేస్ టు భగత్ సింగ్ నగర్ లో గుడిసెలు వేసుకొని నివాసము అంటూ కరెంటు మీటర్లు రేషన్ కార్డు ఆధార్ కార్డు ఇంటి ఓల్డర్ నెంబరు నల్ల కనెక్షన్ ఉండి ట్యాక్సీలు చెల్లిస్తున్నారాని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో 58 జీవో ప్రకారం ఇంటి పట్టా కోసం అప్లికేషన్ పెట్టిన నేటికీ పట్టా రాలేదని దీంతో వీరికి ఇందిరమ్మ పథకం కింద సొంత ఇంటి స్థలం ఉన్న పట్టలేకపోవడంతో వీరికి మంజూరు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే వారికి పట్టాలి ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు పట్టించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండ నార్త్ ఏరియా కార్యదర్శి గాదె రమేష్ మాట్లాడుతూ...... పేదలకు తక్షణమే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని నేను చేశారు. అలాగే కుమార్ పల్లి శివార్లలో ఉన్న ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని వాటిని ప్రభుత్వం రక్షించాలని ఆయన కోరారు. లేనియెడల ఆ భూములను ఇంటి స్థలం లేని పేదలకు పంచుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కమిటీ నాయకులు ఇంజపల్లి రాజు, మంద మల్లేశం,బొట్ల కుమారస్వామి, ఒంటెల.పాపయ్య, ఆర్ రాజు అమృత, కళావతి, యమునా స్వప్న తదితరులు పాల్గొన్నారు

# మాటూరు రైతు వేదిక లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు.



మధిర మే 13 (వుదయం ప్రతినిధి) వ్యవసాయ పరిశోధనా స్థానం మధిర, వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం మాటూరు రైతు వేదికలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి భరత్ శాస్త్రవేత్త అగ్రనమీ మాట్లాడుతూ ప్రధాన పంట ముందు పచ్చి రొట్టె ఎరువులు అయినా జీలుగు, జనుము, పిల్లి పెసలు, బొబ్బెర మరియు మినుము పంటను వేసుకోవడం ద్వారా యూరియా వినియోగాన్ని తగ్గించుకోవడంతో సాగు ఖర్చు తగ్గించుకుని నేలతల్లి ఆరోగ్యానికి కాపాడుకోవచ్చు అన్నారు. నేలలో సేంద్రియ కర్బనం పెంచడానికి పంటదార్థాలను కలియ దున్నడం, జంతు సంబంధ వ్యర్థాలు వృక్ష సంబంధ వ్యర్థాలు వేసుకుని అదేవిధంగా వరి,వరి పంట వేయకుండా వానాకాలంలో వరిపంట వేసుకొని యాసంగి పంటగా అపర పంటలైన పెసర,మినుము బొబ్బెర,కందులు, నూనె గింజల పంటలైన వేరుశనగ, పొద్దు తిరుగుడు, నువ్వులు లాంటి పంటలను వేసుకోవడం ద్వారా ఎరువుల వినియోగం,

నీటి వినియోగంతో పాటు నేల ఆరోగ్యం మరియు వాతావరణ కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చు అన్నారు. మండల వ్యవసాయ అధికారి సాయి దీక్షిత్ మాట్లాడుతూ విత్తన కొనుగోలు చేసే రసీదుల్ని భద్రపరచుకోవడం ద్వారా రైతులు కష్ట కాలంలో నష్టపరిహారాన్ని పొందడానికి సహాయపడుతుందన్నారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు ఉపయోగపడే కార్యక్రమాల గురించి వివరించారు. హార్టికల్చర్ ఆఫీసర్ విష్ణు మాట్లాడుతూ కూరగాయ పంటలు పండ్లతోటలు సాగు చేసే రైతులు ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ గురించి వివరించారు. ఆయిల్ పామ్ పంట వేసుకోవడం వల్ల కలిగే లాభాలు గురించి వివరించారు. ఈ ప్రభుత్వం అన్ని రకాల పంటలకు సబ్సిడీ మీద డ్రిప్ పైపులు ఇస్తున్నారు, ఈ డ్రిప్ పైపులకి ఎస్సీ, ఎస్టీ వాళ్లకి 100% సబ్సిడీ, బీసీ వాళ్ళకి 90% సబ్సిడీ మరియు ఓసి వాళ్లకి 80% సబ్సిడీ మీద అందిస్తున్నారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వేణు గురుమూర్తి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ రైతులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి మే 13 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సందర్శించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో నెలల తరబడి జాప్యం చేస్తుండడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు వరి పంట కోసి నెల రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు చేయట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు ఆగమేఘాల మీద కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఇప్పటి వరకు అధికారులు కన్నెత్తి కూడా చూడలేదని తెలిపారు ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం జరుగుతుందని ప్రభుత్వం గొప్పలు చెప్పడం తప్ప ఎక్కడా సమర్థవంతంగా జరగడం లేదని విమర్శించారు సాయంత్రం వేళలలో ఉరుములు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు రైతులు రెక్కల కష్టాన్ని ప్రభుత్వం ఇంత దారుణంగా చూడడం సరికాదని మండిపడ్డారు మరో వైపు నియోజకవర్గంలో తూకం వేసిన ధాన్యం బస్తాలు నిల్వలు ఉన్నాయని లారీల కోసం రైతులు ఎదురు చూసురున్నారని తెలిపారు మరో పదిహేను రోజులు గడిస్తే వర్షాలు పడుతాయని అప్పుడు ధాన్యం పరిస్థితి ఏంటని ప్రశ్నించారు జగిత్యాల జిల్లా డిసిఓ మనోజ్ తో ఫోన్ లో మాట్లాడి నియోజకవర్గంలో వరి ధాన్య కొనుగోల్లు వేగవంతం చేయాలని తడిచిన ధాన్యాన్ని కూడా తక్షణమే కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కలవకుంట్ల సంజయ్ తో పాటు పలువురు మాజీ సర్పంచులు ఎంపిటిసిలు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# సజావుగా జరుగుతున్న ధాన్యం కొనుగోలు...

కలెక్టర్ బి సత్య ప్రసాద్
నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు...
కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలి...
ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల నుంచి వెంటనే ధాన్యం తరలింపు...




మెట్పల్లి మండలం ఆరపేట (గ్రామం) ఇబ్రహీంపట్నం మండలం వర్ష కొండ (గ్రామం) మల్లాపూర్ మండలం సాతారం (గ్రామం) ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్జగిత్యాల మే 13 (వుదయం ప్రతినిధి) జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు మంగళవారం మెట్పల్లి మండలం ఆర పేట గ్రామం ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామం మల్లాపూర్ మండల్ సాతారం గ్రామం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు వడగళ్ల వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున అందుబాటులో తార్పలిన్ కవర్లు ఉండాలన్నారు కొనుగోలు చేసిన ధాన్యం ను వెంటనే మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జగిత్యాల జిల్లాలోని ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతుందని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నామని ప్రతిరోజు మిల్లులకు పంపాలి రవాణా నిమిత్తం లారీల కొరత ఎక్కడా లేదని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం 17 తేమ శాతం రాగానే కాంటా వేసి కొనుగోలు చేసి సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు ధాన్యం రవాణా అంశంలో వాహనాల కొరత హమాలీల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించార వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని రైతులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ డీఎస్ఓ డిఎం మండలాల తహసిల్దార్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# 20వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి శంకుస్థాపన...

ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్
తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు



జగిత్యాల మే 13 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో 13 కోట్ల 38 లక్షలతో 20వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి శంకుస్థావన చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు ఈ సందర్భంగా రాయల్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గం వ్యవసాయ ఆధారిత ప్రాంతమని గోదాం ల నిర్మాణం అత్యంత ఆవశ్యకమన్నారు ఏడాది కాలంలో గోదాంను అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తూ రేషన్ కార్డు పై పేద మధ్య తరగతి ప్రజలకు సన్న బియ్యం పంపిణీ దేశంలో ఎక్కడాలేదని ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయమన్నారు రాష్ట్రంలో 3 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని 24 లక్షల టన్నుల సన్న బియ్యం అవసరం ఉందన్నారు

రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందన్నారు దేశంలోనే తెలంగాణ లో అత్యంత వరి దిగుబడి వస్తుందని 5 నుండి 10 లక్షల టన్నుల గోదాం ల నిర్మాణం చేపట్టే కార్యక్రమం చేపట్టామని ఇప్పటి.వరకు 2.5 లక్షల టన్నుల గోదాంలకు ప్రణాళిక సిద్ధం చేయటం జరిగిందని జగిత్యాలలో మంగళవారం గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేయటం ఆనందదాయకమన్నారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ గోదాంల నిర్మాణంతో కూలీలకు ఉపాధి రైతులకు అత్యంత ప్రయోజనంగా ఉండబోతుందని మద్దతు ధర లేని పంటలకు ధర వచ్చే వరకు గోదాంలలో నిల్వ చేసుకోవచ్చు తర్వాత లాభం పొందవచ్చునన్నారు గత 10 ఏండ్ల లో 20 వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మిస్తే

ఈ ఏడాదిలో 20వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మించబోతున్నామని ఇంకొక 20 వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణం అవసరం ఉంని జగిత్యాలకు రైల్వే స్టేషన్ కూడా అందుబాటులో ఉందని కావున గోదాం అవసరం ఎంతైనా ఉందన్నారు గోదాంకు వచ్చే రహదారి విస్తరణ చేయాలని వాహనాల రాకపోకలు గ్రామానికి ఇబ్బంది కాకుండా బైపాస్ రోడ్డు విస్తరణ చేపడతామన్నారు లక్ష్మీ పూర్ గ్రామంలో సీడ్ ప్రాసెస్ యూనిట్ నిర్మాణం పూర్తి అయిందని కొంత యంత్ర సామగ్రి కొరత ఉందని దానిని పూర్తి చేయాలని కార్పొరేషన్ చైర్మన్ ను కోరడం జరిగిందన్నారు జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని గ్రామంలో ఈజీఎస్ నిధులు ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 60 లక్షల రహదాలు పనులు చేపట్టడం జరిగిందన్నారు జగిత్యాల నియోజకవర్గంలో అత్యధిక పల్లె దవాఖానా లు జగిత్యాల కు మంజూరు చేయటం జరిగిందని లక్ష్మీ పూర్ జాబితా పూర్ గ్రామానికి పల్లె దవాఖానా లు మంజూరు అయ్యాయన్నారు ఈ కార్యక్రమంలో గిడ్డంగుల డిఈ శ్రీనివాస్ తహసిల్దార్ శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం నాయకులు నక్కల రవీందర్ రెడ్డి సదాశివ రావు గడ్డం నారాయణ రెడ్డి చెరుకు జాన్ అంకం సతీష్ మహేశ్వర్ రావు గిద్దె శంకర్ నారాయణ గౌడ్ బోనగిరి నారాయణ రాజ గౌడ్ చిర్ర నరేష్ దుమాల రాజ్ కుమార్ సత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ములసపు మహేష్ మహేష్ శేఖర్ గంగారాం రాజు కత్రోజ్ గిరి ప్రవీణ్ రావు కోటేశ్వర రావు రవి శంకర్ అధికారులు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సంక్షోభంలో సాగు!

**రైతులు – సామాజిక స్థితిగతులు**

విత్తనాన్ని నేలలో వేస్తే పంట వస్తుంది. రైతుని గౌరవిస్తే దేశం ఎదుగుతుంది. 'భారతదేశ జనాభాలో సుమారు 55% ప్రజలు నేరుగా వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నారు. వ్యవసాయం చేసే రైతు మాత్రం ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గంగా మిగిలిపోతున్నాడు. మహాత్మా గాంధీ 'భారతదేశం ఆత్మ దాని గ్రామాల్లో నివసి "స్తుంది' అన్నారు. కానీ ఆ గ్రామాలకు ప్రాణం పోసే రైతులు మాత్రం ఆత్మహత్యలు చేసుకునే స్థితికి చేరడం దురదృష్టకరం. రుణభారం, ప్రకృతి వైపరీత్యాలు, సరైన మద్దతు ధరలు లేకపోవడం లాంటివన్నీ కలగలిసి రైతుల స్థితిని దారుణంగా మార్చాయి. ఈ పరిస్థితుల్లో అన్నదాతల స్థితిగతులను లోతుగా అధ్యయనం చేయడం, నూతన దృక్కోణంతో పరిష్కార మార్గాలను అన్వేషించడం సమాజం బాధ్యతగా మారింది.

వ్యవసాయ కూలీలు: సాగుదారులతోపాటు వ్యవసాయ కార్మికులు

కూడా పెరుగుతుండటం భారతదేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ విశిష్ట లక్షణాల్లో ఒకటి. వ్యవసాయ కూలీలను సంఘటిత రంగ కార్మికులుగా చూడటంలేదు. పని తక్కువగా ఉండటం, అప్పులు ఎక్కువవడంతో వీరెవరూ అధిక వేతనాన్ని డిమాండ్ చేయలేకపోతున్నారు. వారికి నైపుణ్యం/ శిక్షణ లేదు. ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు లేవు. వ్యవ సాయ కూలీల కుటుంబాల్లో ఎక్కువ శాతం అణగారిన సామాజిక సమూహాలు, స్థానభ్రంశం చెందిన హస్తకళాకారులు, నిర్వాసిత రైతులు ఉన్నారు. ఆస్తుల లేమి, పోషకాహారలోపం, నిరక్షరాస్యత, సామాజిక వెనుకబాటుతనం లాంటివన్నీ పేదరికాన్ని పెంచాయి.భారతీయ వ్యవసాయం లక్షణాలు: 1) స్వభావరీత్యా దేశంలో

వ్యవసాయమే ప్రధాన జీవనాధారం. రైతులు కుటుంబ అవసరాల కోసం పంటలు పండిస్తారు. అయితే పంజాబ్,

సమాజ నిర్మాణం, సమస్యలు ప్రజావిధానాలు/పథకాలు

దేశంలో రైతును రాజుగా, వ్యవసాయ రంగాన్ని దేశానికి వెన్నెముకగా చెబుతారు. అలాంటి రైతు సామాజిక స్థాయి నిరంతరం దిగజారుతూ వస్తోంది. జాతికి ఆహార భద్రతను అందించి, తాను మాత్రం ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుపోతున్నాడు. చిన్నకమతాలు, రుణభారం, మార్కెటింగ్ సౌకర్యాల కొరత, వాస్తవ ధరలకు అనుగుణంగా వ్యవ సాయ ఉత్పత్తుల ధరలు పెరగకపోవడం, అరకొర ప్రభుత్వ ప్రోత్సాహకాలు వంటివన్నీ సగటు రైతులు, వ్యవసాయ కూలీలను సంక్షోభంలోకి నెడుతున్నాయి. నేడు సామాజిక సమస్యగా మారిన అన్నదాతల స్థితిగతులు, అందుకు కారణాలను పోటీ పరీక్షార్థులు స్థూలంగా తెలుసుకోవాలి. వ్యవసాయదారుల ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలు, అమలు చేస్తున్న పథకాల స్వరూపంతో పాటు గ్రామీణ జనాభాలో నైపుణ్యాలు పెంచి, ప్రత్యామ్నాయ అవకాశాలు, ఉపాధి కల్పించాల్సిన ఆవశ్యకతను అర్థం చేసుకోవాలి.

**వ్యవసాయ కార్మికుల స్థితిగతులు మెరుగుపరిచే**

సూచనలు: 1) కనీస వేతన చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి. 2) వారి బేరసారాల శక్తిని మెరుగుపరచాలి.
3) గ్రామీణ ప్రాంతాల్లో కుటీర, చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.
4) సహకార వ్యవసాయాన్ని ప్రోత్స హించాలి. 5) వ్యవసాయ కూలీలకు పనిలో నైపుణ్యం, శిక్షణ ఇవ్వాలి. 6) నిర్బంధ బీమాను ప్రవేశపెట్టాలి.
7) కార్మికులకు బీమా, సామాజిక భద్రతా చర్యలు, వృద్ధాప్య పించను పథకాలు ఏర్పాటు చేయాలి.

రైతుల ఆదాయంలో రాష్ట్రాలవారీ వ్యత్యాసాలు: 1) రైతులకు తక్కువ ఆదాయం ఉన్న బిహార్, ఝార?ండ్,
–య కార్మిక విచారణ కమిటీ (1950–51):
ఆయ కార్మికులుగా పరిగణించింది. వారికి అదనంగా 50% ఎక్కువ రోజులు పనిచేస్తు
ఐ కార్మిక విచారణ కమిటీ (1956–57):
6 కార్యకలాపాల్లో నిమ ఇందరినీ వ్యవసాయ రూలీ
ప్రభుత్వం
ఒడిశా లాంటి రాష్ట్రాలతో పోలిస్తే ఎక్కువ ఆదాయం ఉన్న కేరళ, పంజాబ్, హరియాణా లాంటి రాష్ట్రాల్లో వారి ఆదాయాన్ని పెంచడం అంత సులువు కాదు. 2) 2015–16లో బిహార్ రైతులు 65 లక్షల టన్నుల వరి దాన్యం ఉత్పత్తి చేస్తే అందులో కేవలం 12.24 లక్షల టన్నులే ప్రభుత్వం మద్దతు ధరకు సేకరించింది.
ప్రభుత్వ చట్టాలు, చర్యలు: 1) నిర్బంధ కార్మికుల నిషేధిత
చట్టం, 1978 ద్వారా 251 లక్షల మంది నిర్బంధ కార్మికులను గుర్తించి వారికి విముక్తి కల్పించారు. 2) 1948 కనీస వేతనాల చట్టం 3) భూ గరిష్ఠ పరిమితి చట్టం ద్వారా 74 లక్షల ఎకరాల భూమిని సేకరించారు. దీనిలో 45 లక్షల ఎకరాలను 415 లక్షల మంది భూమి లేని వారికి పంపిణీ చేశారు.

**నియమించిన కమిటీలు**

–51లో వీరి తలసరి వార్షి టుంబం వార్షికాదాయం రూ.447 ఉండేది. వ్యవసాయ పద్ధతులు, యాంత్రీకరణ వల్ల ఆదాయ స్థాయి పెరిగింది. ఇదే సమ బ్రాండ్ తగ్గి నిజ వేతనాలు తగ్గాయి.

రౌండ్ ప్రకారం దాదాపు 3.5 లక్షల కార్మికులు భారతదేశంలో ఉన్నారు.
4) 1957లో 20 సూత్రాల పథకం కింద వ్యవసాయ కార్మికులకు ఇళ్ల స్థలాలిచ్చి, ఇంటి నిర్మాణం చేపట్టారు. 5) ఉపాధి పథకాలు: గ్రామీణ ఉపాధి పదకం (ఆర్ డబ్ల్యూ సి.), ఉపాధిహామీ పథకం, పనికి ఆహార పథకం, గ్రామీణ భూమి లేని వారికి ఉపాధిహామీ, జవహర్ రోజ్గర్ యోజన, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, కృషి సించాయి యోజన, సబ్సిడీ ఎరువులు, భూసార కార్డులు లాంటివన్నీ రైతు కూలీల స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఉద్దేశించినవే.
ఝార?ండ్లో 20 లక్షల టన్నులకు
కేవలం 2.06 లక్షల టన్నులే కొనుగోలు సమయంలో పంజాబ్ ప్రభుత్వం 83.5 ధాన్యాన్ని సేకరించింది.
3) చెరకు పండి కుటుంబం సగటున రూ.89,430 విలువై ఉత్పత్తి చేస్తుండగా, మొక్కజొన్న రైతులు రూ.9,391 విలువైన పంటనే పండిస్తునా బీహార్, ఝార?ండ్ రాష్ట్రాల్లో రైతుబజార్ల వడంతో మధ్యవర్తుల పైనే ఆధార పడాలి 5) వ్యవసాయ జనాభా లెక్కలు 201. ప్రకారం 5% రైతులు మాత్రమే శీ హె ఎక్కువ భూమిని సాగుచేస్తున్నారు. 6) ప్రభుత్వం ద్వారా పీఎం కిసాన్, తెలంగా బంధు రూపంలో పెట్టుబడి సహాయ = వుతున్నాయి.
రైతుల దుస్థితి సూచిక: ఈ సూచిక బా
సంబంధించింది. అయితే నాబార్డు అధ్య ప్రకారం రుతుపవన వ్యత్యాసాలు, జిల్లాజి పంటల ఉత్పత్తి అధిక వర్షపాతం, కరవు నేలలోని తేమ, భూగర్భ జలాల లోతురదాతకు ఆరబోత అగచాట్లు!

# గుండం శివాలయం అభివృద్ధి కి కృషి చేస్తా

–జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్




కొత్తగూడ మే 13(వుదయం ప్రతినిధి ):కాకతీయుల కాలం నాటి గుండం శివాలయం అభివృద్ధి కి కృషి చేస్తానని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు.మంగళవారం పర్యటన లో భాగంగా గుండం శివాలయంను సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం యొక్క విశిష్టత, చరిత్ర ను స్థానిక తహసీల్దార్ రమాదేవి ని అడిగి వివరాలు తెలుసుకున్నారు.స్థానిక గుండంపెల్లి, గుడి తండా గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం లో నివసిస్తున్న గిరిజనుల కొరకు నిరంతరం ఎస్టీ కమిషన్ పని చేస్తుందని, నేరుగా గిరిజనుల సమస్యలను ఆన్లైన్ లో ఎస్టీ పోర్టల్ ద్వారా నేరుగా పిర్యాదు చేయవచ్చు అని ఆయన పేర్కొన్నారు.12 వ శతాబ్ద కాలం నాటి గుండం శివాలయాన్ని దేవాదాయ శాఖ అధీనంలోకి ఆలయం వచ్చే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు.ఆలయ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని, కేంద్రం ద్రుష్టి కి తీసుకెళ్లి కాకతీయ కాలంలో నిర్మించినటువంటి శివాలయ అభివృద్ధి కై కేంద్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధుల ఏర్పాటు కై కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే గుండం శివాలయం కు ప్రత్యేక రోడ్డు సౌకర్యం మరియు బస్సు సౌకర్యం కల్పించేలా గిరిజన ప్రజలు కోరగా ఇట్టి సమస్యపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరగా బస్సు మరియు రోడ్డు సౌకర్యం,కల్పించేలా కృషి చేస్తానని,అదే విధంగా గుడి తండా గ్రామీణా అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల అధికారులు తహసీల్దార్ రమాదేవి, ఆర్.ఐ పరమేష్,స్థానిక పంచాయతీ కార్యదర్శి భవాని,నర్సంపేట నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ కంభంపాటి ప్రతాప్,బీజేపీ నాయకులు చెల్పూర్ వెంకన్న,గుండం శివాలయం ఆలయ కమిటీ సభ్యులు గట్టి బాబు, దానం నారాయణ,దండు ప్రవీణ్, పసునూటి సాంబయ్య,ఆలయ పూజారి పండిత బాను ప్రసాద్ శాస్త్రి, గుడితండా గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

ఖమ్మం, మే13(వుదయం (ప్రతినిధి): ఖమ్మం నగరం బ్రాహ్మణ బజారులో రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం ఉదయం ఆంజనేయస్వామి వారికి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పరమేశ్వరుడు పార్వతీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈరోజు ఉదయాన్నే అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని కీర్తించుకుంటూ హనుమాన్ చాలీసా పారాయణము నిర్వహించారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నిర్మల్, మే13వుదయం ప్రతినిధి): కుంటాల మండలం కల్లూరు వాగు సమీపంలో మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు. మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉందని మృతుడి వయస్సు 30 నుంచి 40 ఏళ్ల లోపు ఉంటుందని పేర్కొన్నారు. ఎవరికైనా వివరాలు తెలిసి ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# టీచర్లు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

మంచిర్యాల, మే13వుదయం ప్రతినిధి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వేసవి శిక్షణ కార్యక్రమాలను ప్రభుత్వ ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని డిఇఓ యాదయ్య సూచించారు. ఈ నెల 13 నుంచి 17 వరకు ఉదయం 9: 309:30 నుంచి సాయంత్రం ఐదు5 గంటల వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు. మొత్తం 512 మంది టీచర్లకు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమాలను రాష్ట్రస్థాయి, జిల్లా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

సిర్పూర్, మే13వుదయం ప్రతినిధి): సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ పట్టణ బీజేపీ అధ్యక్షులు శివ కుమార్ ఆధ్వర్యంలో పర్వీన్ భాను, తేరా బేగం, రుక్సానా బేగం, మహేందర్ లకు మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. సీనియర్ నాయకులు విశ్వేశ్వర్ రావు, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు వలపదాసు శ్రీదేవి, కార్యకర్తలు రాహుల్, కార్తీక్ పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలి

ఆసిఫాబాద్, మే13వుదయం ప్రతినిధి):కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని ఏఐటీయూసీ కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం రెబ్బెన మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు ఆర్. రమేష్ అధ్యక్షతన వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈనెల 20న జరిగే దేశ వ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# హెచ్ఐవితో జీవిస్తున్నవారికి మరింత మెరుగైన వైద్య సేవలు



వరంగల్, మే 13(వుదయం జిల్లా ప్రతినిధి) : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వరంగల్ జిల్లాలో డాక్టర్ సాంబశివరావు జిల్లా వైద్య శాఖ అధికారి వరంగల్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ హెచ్ఐవితో జీవిస్తున్నవారికి మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లా హెచ్ఐవి/ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లా లోని ఐ సి టి సి, పి పి టి సి ,ఎఆర్టి, డి ఎస్ ఆర్ సి మరియు %u×చీ+ూం% ద్వారా గత సంవత్సరం లో చేసిన హెచ్ఐవి పరీక్షలు కనుగొనబడ్డ హెచ్ఐవి పాజిటివ్ కేసులు యొక్క అంశాలను చర్చించి 114% సాధించిన వరంగల్ జిల్లా కౌన్సిలర్స్, స్వచ్ఛంద సంస్థలను అభినందనలు తెలియజేయడం జరిగింది. సరిఅయిన అవగాహనా తోటే హెచ్ఐవి ని నిర్మూలించగలం అని పేర్కొంటూ ప్రతి ఒక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూడా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. హెచ్ఐవి తో జీవిస్తున్న ప్రతిఒక్కరు ఏఆర్టి మందులు తప్పనిసరిగా వాడే విధంగా చూడాలని స్వచ్ఛంద సంస్థలు బాధ్యతతో పనిచేయాలని ఆదేశించడమైనది.ఈ సమావేశం లో వరంగల్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. ఆచార్య, హనుమకొండ డి టి సి ఓ డా. హిమబిందు, ఆర్ట్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. సూర్య ప్రకాష్, ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీమతి స్వప్న మాధురి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఐ సి టి సి సూపర్వైజర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ డబ్ల్యు ఓ గా ఎంపికైన సిద్ధబోయిన చందన.



కొత్తగూడ మే 13(వుదయం ప్రతినిధి ):మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కొత్తపెల్లి గ్రామానికి చెందిన సిద్ధబోయిన బిక్షం(ప్రభుత్వ ఉపాధ్యాయుడు,ఆదివాసి టీచర్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు) ప్రథమ కూతురు సిద్ధబోయిన చందనకు భద్రాది జిల్లాలోని గుండాల మండలం లో గిరిజన సంక్షేమ శాఖ బాలికల వసతి గృహ అధికారిగా నేడు ఐటిడిఏ పిఓ భద్రాచలం, డిడి భద్రాచలం చేతుల మీదిగా నియామక పత్రాన్ని అందజేశారు.హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా నియమితురాలైన చందన పట్ల మండలంలోని గిరిజన సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నిర్మాణ అనుమతులు లేకుండానే నిర్మించిన ఎన్ఆర్ ఫంక్షన్ హాల్

- ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ పైన ప్రమాదకరంగా ఉన్న హైటెన్షన్ వైర్లు
- విద్యుత్ ప్రమాదం అంచున శుభకార్యాలు నిర్వహించే ప్రజలు


ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్


ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ పైన ప్రమాదకంగా ఉన్న హైటెన్షన్ వైర్లు


బైపాస్ రోడ్డుకు అనుకొని ఉన్న ఎలాంటి అనుమతులు లేని ఎన్ఆర్ ఫంక్షన్ హాల్

ఇబ్రహీంపట్నం, మే 13 వుదయం ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని బైపాస్ రోడ్డుకు అనుకోని నూకల రాములు ఫంక్షన్ హాల్‌ను ఎలాంటి అనుమతులు లేకుండానే హెచ్ఎండిఏ నుంచి ఎలాంటి పర్మిషన్‌లు లేకుండానే ఫంక్షన్ హాల్ నిర్మించారు. కమర్షియల్ నిర్మాణాలు హెచ్ఎండిఏ నుంచి అనుమతులు తీసుకున్న తర్వాతనే మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణాలు చేపట్టాలి. కానీ ఈ ఫంక్షన్ హాలక్‌కు ఎలాంటి అనుమతులు తీసుకోలేదు. అయిన ఈ ఫంక్షన్ హాల్ నిర్మించి అందులో శుభకార్యాలు నిర్వహిస్తున్నారు. నిర్వహించడానికి లక్షల రూపాయలు ఆర్జిస్తున్నారు.

**ఫంక్షన్ హాల్ పైన ప్రమాదకరంగా ఉన్న హైటెన్షన్ వైర్లు...**

ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ బైపాస్ రోడ్డు అనుకోని నిర్మాణం అయ్యింది. ఈ ఫంక్షన్ హాల్ పైన హైటెన్షన్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ ఫంక్షన్ హాల్‌లో శుభ కార్యలు చేసే సందర్భంగా డిజే సౌండ్, సౌండ్ బాక్స్‌లు విపరీతంగా వాడుతున్నారు. ఈ సౌండ్‌ల వల్ల హైటెన్షన్ వైర్లు విద్యుత్ ఘూతానికి గురయ్యే ప్రమాదం ఉంది. సంబందిత అధికారులు అనుమతులు లేని ఫంక్షన్ హాల్‌ను మూసి వేయాలని ఇబ్రహీంపట్నం మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు.

**ఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌కి ఎలాంటి అనుమతులు లేవు – ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్**

ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో ఉన్న ఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌కు ఎలాంటి అనుమతులు లేవని ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్ వుదయం పత్రికతో తెలిపారు.

# క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో నర్సులకు ఘన సన్మానం



నాగర్ కర్నూల్ మే 13(వుదయం ప్రతినిధి)అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం నాడు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో క్లాస్మెట్ క్లబ్ ఆధ్వర్యంలోనర్సులకు శాలువలతో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ఆర్.రఘు మాట్లాడుతూ వైద్య వృత్తిలో వైద్యుల తదుపరి నర్సుల సేవలు శ్లాగనీయమని అన్నారు.నాగర్ కర్నూల్ ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిలో ప్రతిరోజు 1200 మంది పైగా ఔట్ పేషెంట్లకు వైద్యులు నర్సులు ప్రత్యేక ఆరోగ్య సేవలు నిత్యమందిస్తున్నారని అన్నారు. ప్రతి నెల 480 పైగా గర్భిణీలకు ఆసుపత్రిలో ప్రసవాలు,ఇతర ప్రసవ సేవలు చేస్తున్నట్లు తెలిపారు. అత్యవసర ప్రసవాలు, గుర్తింపబడిన ఆర్థోపెడిక్,సాధారణ, కుటుంబ నియంత్రణ, ఇతర సర్జరీలు ఆపరేషన్లు ప్రతిరోజు చేస్తున్నట్లు తెలిపారు. నర్సులు నర్సింగ్ ఆఫీసర్ల ఆరోగ్య సేవలు రోగులు మరువలేరని,వారి సేవలు ఎంతో అవసరమని అన్నారు. లేబర్ రూమ్ క్యాజువాలిటీ, ఐసీయూ, సర్జికల్, జనరల్, పోస్ట్ ఆపరేటివ్, ఇతర విభాగాల నర్సులను క్లాస్మెట్ క్లబ్ వారి ఆధ్వర్యంలో శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సర్జన్ రీసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి శంకర్ నాయక్, ఆర్ఎంఓ డాక్టర్ ఏ.రోహిత్, క్లాస్మేట్ క్లబ్ వైద్యులు డాక్టర్ పి లక్ష్మణ్, క్లాస్మేట్ క్లబ్ సభ్యులు రామచందర్, నర్సింగ్ ఆఫీసర్లు అమృత,ఎం ఆనంద్,సునీత పుష్పలత,రేవతి,చంద్రకళ,అనసూయ, ఆంజనేయులు, మన్మోహన్ రెడ్డి,సరస్వతి, రాధ,అనిత,చెన్నకేశవులు,అరుణ్, శ్రీనివాస్,మల్లేష్,వినయ్, ఆస్పత్రి హెల్ప్ డెస్క్ఇంచార్జ్ టి.యాదగిరి సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

కాసిపేట మే 13 (వుదయం విలేకరి) కాసిపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 61 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ 6,06,960 /- లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి అమ్మాయి వివాహానికి కుటుంబ సభ్యులు తీవ్రంగా శ్రమిస్తారని, వారికి బాసటగా ఉండడానికి ప్రభుత్వం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందజేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బొజ్జన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ మండల


కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# మోటార్ వాహన చట్టం 2019 ని సవరించాలి...

**: సిఐటియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్.**




కుత్బుల్లాపూర్, మే 13,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ జేఎన్టీయూ ఆటో స్టాండ్ వద్ద మే 20 దేశ వ్యాపిత సమ్మె జయప్రదం చేయాలని ప్రచారంలో భాగంగా బాచుపల్లి ఏరియా సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా సిఐటియు నాయకులు ఏం చంద్రశేఖర్, సిఐటియు ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మహమ్మద్ జమీల్, వెంకటేశ్వరరావు, ఆటో యూనియన్ సీనియర్ నాయకులు ప్రభుదాస్, బాబు నాయక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు ఆటో రవాణా రంగ కార్మికుల జీవితాలను దిగజార్చి, చిద్రం చేస్తున్నాయన్నారు. కార్మికుల మెడకు ఉరితాడు లాంటి నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, మోటార్ వాహన చట్టం 2019 ని సవరించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి స్కీం ద్వారా నష్టపోతున్న ఆటో క్యాబ్ డ్రైవర్లకు నెలకు రూ 4,500/బి ఇచ్చి వారి జీవితాలకు భరోసా కల్పించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ చట్టాలను సవరించి ఆటో రవాణా రంగ కార్మికులందరికీ వర్తించేలా చర్యలు చేపట్టాలన్నారు. కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షలు ఇవ్వాలని, పెట్రోల్ డీజిల్ ధరలు, టోల్ చార్జీలను తగ్గించాలని కోరారు. కార్మిక హక్కులు, కార్మిక ఉద్యమాలను, మన ఆటో రవాణా రంగాన్ని, భద్రతను కాపాడుకోవడానికి మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు అందరూ పాల్గొనాలని సిఐటియు పిలుపునిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు భాస్కర్, నరసింహ, లింగా రెడ్డి, లతీఫ్, అశోక్, అక్తర్, ప్రకాష్ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా డెయిరీ ఏర్పాటుతో మహిళల ఆర్థికాభివృద్ధి

**–పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



హనుమకొండ, మే 13(వుదయం జిల్లా ప్రతినిధి) : పరకాల నియోజకవర్గంలోని దామెరలో మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు మహిళా డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మహిళా సొసైటీలో పరకాల నియోజకవర్గం లోని మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమానికి హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముల్కనూర్ సొసైటీ ద్వారా పాడి రంగంలో మహిళలు ఏ విధంగా పురోభివృద్ధి సాధిస్తున్నారనే వివరాలను నిర్వాహకులను ఎమ్మెల్యే, కలెక్టర్లు అడిగి తెలుసుకున్నారు. మహిళా రైతులకు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను గురించి సొసైటీ నిర్వాహకులు ఎమ్మెల్యే, కలెక్టర్లకు వివరించారు. అనంతరం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళా డెయిరీ గురించి తెలుపుతూ 6 మండలాలలోని మహిళా రైతులతో డెయిరీని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇందుకు గాను 53 కోఆపరేటివ్ సంఘాలను రిజిస్ట్రేషన్ చేయించినట్లు పేర్కొన్నారు. ఏర్పాటు చేయనున్న డెయిరీని నిర్వహించే విధంగా పాల డెయిరీని గత కొన్నేళ్లుగా స్ఫూర్తిదాయకంగా, విజయవంతంగా నిర్వహిస్తున్న ముల్కనూరు డెయిరీ ద్వారా శిక్షణ ఇస్తునట్లు పేర్కొన్నారు. త్వరలో దామెర మండలం లో డెయిరీ ఏర్పాటు చేస్తునట్టు తెలిపారు. మహిళా రైతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పాల డెయిరీ ద్వారా కల్తీ లేని స్వచ్ఛమైన పాలు సరఫరా చేయడం, మహిళలని వ్యాపారరంగం లో ముందుకు తీసుకెళ్ళాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. డెయిరీ ఏర్పాటు ద్వారా మహిళల ఉపాధి కల్పనకు సాధ్యమవుతుందని తెలిపారు. 6 మండలాలలో పాడిపశువుల సర్వే, పాల దిగుబడుల సర్వే పూర్తయి నట్టు తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ వరంగల్ జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు మేన శ్రీను, కౌసల్య దేవి, ఇతర అధికారులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

# కోలన్ హన్మంత్ రెడ్డిని కలిసిన ప్రాగా టూల్స్ ఉద్యోగులు...



కుత్బుల్లాపూర్, మే 13,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 132 డివిజన్ జీడిమెట్ల పరిధిలోని ప్రాగటూల్స్ వారు 32.సం గా అక్కడ 119 ఇండ్లకు పైగా నిర్మించుకున్నారు. ప్రస్తుతం అక్కడ బల్క్ వాటర్ కనెక్షన్ ప్రస్తుత నివాసితులకు ఇబ్బంది పడుతుందని వేరు వేరు కనెక్షన్ కొరకు స్థానిక నివాసితుల ఇబ్బందులను నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసి విన్నవించగా వెంటనే సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమర్, ప్రసాదా రావు, రామ్ బాబు, వి.సుదర్శన్ రెడ్డి, బల్ రెడ్డి, ఎల్.సుదర్శన్ గౌడ్, పరమేశ్వర్ రావు, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు

వేములవాడ, మే13వుదయం ప్రతినిధి): భక్తిశ్రద్ధలతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం సందర్భంగా భక్తులు పోటెత్తారు. అందర్నీ చల్లంగా చూడు తల్లి అంటూ భక్తులు వేడుకున్నారు. అమ్మవారికిష్టమైన బోనాలను నైవేద్యాలు పసుపు కుంకుమలు సమర్పించి సేవలో తరించారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు సందడిగా మారి కనువిందు చేస్తున్నాయి.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



లక్సెట్టిపేట, మే 13 (వుదయం ప్రతినిధి): పట్టణంలోని గోదావరి రోడ్డుకు చెందిన తొగారి రాజేష్ (45) అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై సురేష్ మంగళవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... కొంతకాలంగా మృతుడు తొగారి రాజేష్ అతని భార్యకు మధ్య కుటుంబ కలహాలు రావడంతో భార్య సుమలత తన ఇద్దరు పిల్లలను తీసుకొని తన పుట్టింటికి వెళ్ళిపోయింది. దీంతో అతను తీవ్ర మనస్థాపానికి గురై మద్యానికి బానిస అయ్యాడు. ఇదే క్రమంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో లుంగీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడున్నారు. కాగా, మృతునికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మృతుని అక్క మామిడి రాయబోసు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# శిక్షణ తరగతులకు హాజరైనా మండల ఆదివాసీ నాయకుడు చెండే నవీన్ కుమార్

కాసిపేట మే 12 (వుదయం విలేకరి) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని జన్నారం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన ఆదివాసి కాంగ్రెస్ భూన్యాధి కార్యకర్త సమ్మేళన్ శిక్షణకు కాసిపేట మండలం నుండి చెండే నవీన్ కుమార్ హాజరయ్యారు. మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని చెపట్టారు. మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణలో పాల్గొని ఆదివాసీల హక్కులపై అవగాహన పెంచుకున్నారు. చివరి రోజు జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఎంఎల్ సి దండ విటల్ ,తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ ఛైర్మెన్ కొట్నాక తిరుపతి చేతుల మీదగా శిక్షణ పత్రాన్ని అందుకున్నారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.



# ఫార్మర్ ఐడీ నమోదును రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**వ్యవసాయ అధికారి సుష్మా**



బెల్లంపల్లి, మే13 (వుదయం ప్రతినిధి) ఫార్మర్ ఐడీ నమోదును రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తాండూరు మండల వ్యవసాయాధికారి కె సుష్మా సూచించారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఫార్మర్ ఐడీ నమోదుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతుకు 11 నంబర్లతో విశిష్ట సంఖ్య (యూనిక్‌కోడ్) ఫార్మర్ ఐడీని అందజేయనున్నామన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్‌లో ఏరకమైన చట్టబద్ధత యాజమాన్య హక్కును కల్పించబోదని, ఇది కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాల ప్రామాణికంగా తీసుకుని రైతులకు ఫార్మర్ ఐడీని కేటాయించడం జరుగుతుందన్నారు.అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఈ ఫార్మర్ ఐడీ అనుసంధానం చేయనున్నారు. పీఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందన్నారు. ఈమేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ చేపడుతున్నామన్నారు.

రాష్ట్ర పథకాలకు ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్‌కు ఎటువంటి సంబంధం లేదన్నారు. దీని కోసం రైతులు అధార్ కార్డు, పట్టా పాసుబుక్కు, అధార్‌కు లింక్ చేసిన పోన్ నంబర్ తీసుకోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ నెల 31వ తెదిలోగా ప్రతి రైతుల ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ తప్పని సరిగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శంకర్, ధనలక్ష్మి, వసుద, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.90 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

జహీరాబాద్, మే13వుదయం ప్రతినిధి): సంగారెడ్డి నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి పనులకు మంత్రి దామోదర్ రాజ నరసింహ రూ. 90 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఐబీ చౌరస్తా వద్ద ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను, పోతిరెడ్డిపల్లి ఎన్ హెచ్ 65 రోడ్డు నుంచి భూలక్ష్మమ్మ, కలివేముల రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, కలెక్టర్ క్రాంతి వల్లూరు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్లమ్మ జాతర

సంగారెడ్డి, మే13వుదయం ప్రతినిధి): కంది మండలం బ్యాతోల్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. నియోజకవర్గ ప్రజల్లో చల్లగా చూడాలని అమ్మవారికి మొక్కినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కొండల్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెలో భారీగా పాల్గొనాలి

మక్తల్, మే13వుదయం ప్రతినిధి): ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మెలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొనాలని టీయుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజు అన్నారు. మంగళవారం అమరచింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సార్వత్రిక సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఉపాధి హామీ కార్మికులకు రోజు రూ. 600 కూలి ఇవ్వాలని, 200 దినాల పని కల్పించాలని అన్నారు.

కార్యక్రమంలో కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

# తపాల శాఖలో తక్కువ ప్రీమియం ఎక్కువ బోనస్

సంగారెడ్డి, మే13వుదయం ప్రతినిధి): తపాల శాఖలో తక్కువ ప్రీమియం ఎక్కువ బోనస్ అందిస్తున్న బీమా పథకాలు ఉన్నాయని సంగారెడ్డి డివిజన్ పోస్టల్ ఎస్పీ ఎల్ వి మురళి కుమార్ తెలిపారు. ఇతర ప్రైవేట్ బీమా సంస్థలతో పోల్చుకుంటే తపాలా శాఖలో వున్నటువంటి బీమా పథకాలు చాలా బెటర్ అని అన్నారు.

19 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల మధ్య వయసు గల వారు ఎవరైనా తపాలా బీమా పాలసీలను తీసుకోవడానికి అర్హులని చెప్పారు.

# మంత్రికి వినతి పత్రం అందజేసిన నాయకులు

పటాన్‌చెరు, మే13వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా రామచంద్రపురంలోని రాయసముద్రం చెరువు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కి రాష్ట్ర షెపర్డ్ ఇండియా అధ్యక్షులు బూరుగడ్డ నగేష్ వినతి పత్రం అందజేశారు. హైదరాబాద్ లో మంత్రిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ ఆదేశాల మేరకు మంత్రికి వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ధనసిరి ప్రకాశ్, నగేష్ తదితరులు ఉన్నారు.

# ప్రజా అభిప్రాయం మేరకు ఎల్లమ్మ చెరువు కట్ట వెడెల్పు లిపెంచాలి- బీజేపీ డిమాండ్

**మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున్ గారికి వినతి పత్రం అందజేసిన బీజేపీ హుస్నాబాద్ పట్టణ శాఖ**



హుస్నాబాద్ మే: 13(వుదయం) ఈ రోజు హుస్నాబాద్ పట్టణంలోని మీని ట్యాంక్ బండ్ బ్యూటీఫికేషన్ పనులు జరుగుతున్న సందర్భంలో ఎల్లమ్మ చెరువు కట్ట వెడెల్పు పెంచాలని డిమాండ్ చేస్తూ బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్ట మీద బతుకమ్మ పండుగ వేడుకలు వేలాది మంది మహిళలు, వారి కుటుంబ సభ్యులతో ఘనంగా నిర్వహించుకుంటారు. ఎల్లమ్మ చెరువు కట్ట బ్యూటీఫికేషన్ పనులు జరుగుతున్న సందర్భంలో కట్ట మొత్తం వాటర్ ఫౌంటైన్, పైలాన్, పిల్లర్స్ తో కట్ట ఇరుకుగా మారింది. తెలంగాణ తల్లి విగ్రహం నుంచి చివరి వరకు కట్ట వెడెల్పు పెంచుతే ఎదావిధిగా బతుకమ్మ ఆడుకునే సౌలభ్యం, అలాగే మార్నింగ్ వాకింగ్, జాగింగ్ చేసే వారికి కూడా ఇబ్బంది లేకుండా ఉంటుంది. ఏదైనా ఈవెంట్స్ ఉన్న కట్ట పైనా చేసుకునే వెసులుబాటు ఉంటుంది. కాబట్టి ప్రజా అవసరాలకు అనుగుణంగా కట్ట వెడెల్పు పెంచాలని బీజేపీ హుస్నాబాద్ పట్టణ శాఖ పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పోలోజు రవీందర్, వరియోగుల అనంతస్వామి, బోడిగే వెంకటేష్, బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, కార్యదర్శులు వేల్పుల నాగార్జున్,వడ్డెపల్లి లక్ష్మయ్య, కోశాధికారి అకోజు అరుణ్ కుమార్, అధికార ప్రతినిధి నారోజు నరేష్, బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, మండల కార్యదర్శి బానోతు అనిల్ నాయక్, బూత్ అధ్యక్షులు పోగుల శేఖర్, దొంతరబోయిన సాంబరాజు, బొనగిరి రాజేష్, వరికోలు నాగరాజు, మోర రమేష్, బీజేపీ పట్టణ నాయకులు బొప్పిశెట్టి సాయికుమార్, పచ్చిమట్ల రాంబాబు, మల్లెత్తుల మహేష్, గడిపే శ్రీధర్, ఉప్పరపెల్లి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు అండ

**-ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుంది**
**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**




మెట్ పల్లి మే 13 (వుదయం విలేఖరి) ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు అండగా నిలుస్తుందని ఆనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్యతరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 5 లక్షల 7వేల 500 రూపాయల విలువగల 15 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను జువ్వాడి నర్సింగరావు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు గత ప్రభుత్వంలో ఇంత తొందరగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు వచ్చేవి కావాలని ఇది ప్రజా ప్రభుత్వం కాబట్టి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను త్వరగా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కులగణన చేపట్టి భారత దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు దీనికి సానుకూలంగా స్పందించిన ప్రధాని నరేంద్ర మోదీ దేశ వ్యాప్తంగా గులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమైన నిర్ణయమని కులగణన త్వరగా చేపట్టి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కులగణనకు అనుకూలంగా రిజర్వేషన్లు చేపట్టాలని కోరుకుంటున్నామన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఝాన్సీ రెడ్డి



రాయపర్తి మే 13 (వుదయం ప్రతినిధి): మండలం,ఏకే తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోదు మూల్యా,కొత్తూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ యాదగిరి,జేతూరం తండా గ్రామ పంచాయతీ పరిధిలోని రావుల తండాకు చెందిన నేతావత్ తార్ సింగ్ ,రాయపర్తి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయ సిబ్బంది కొమురయ్య నాన్నగారైన ఉప్పలయ్య మృతిచెందగా పాలకుర్తి నియోజకవర్గం హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాలను పరామర్శించే ఆర్థిక సాహయం అందించారు. ఝాన్సీ రెడ్డి బ్లాక్ అధ్యక్షులు హామ్యా నాయక్ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఉల్లెంగల నరసయ్య, నరసింహారెడ్డి, మల్యాల నరసింహమూర్తి, ఎండి ఉస్మాన్, అయిత సాంబయ్య, గారే బిక్షపతి, పిరని ప్రవీణ్, చెదుపాక నాగేష్ మండల ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందియ్యాలి



జయశంకర్ భూపాలపల్లి మే 13(వుదయం ప్రతినిధి) సరస్వతి పుష్కరాలలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందియ్యాలి అని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీంద్ర నాయక్ అన్నారు సోమవారం కాళేశ్వరం లో పర్యటించిన ఆయన కాళేశ్వరంలో 15వ తేదీ ప్రారంభం అవుతున్న సరస్వతి పుష్కరాలకు సంబంధించిన వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాట్లను శిబిరాలను తనిఖీ చేశారు ఆరోగ్య శిబిరాలు, ఉద్యోగస్తుల హాజరు, డ్యూటీ రోస్టర్,మందుల ఏర్పాటు లను పరిశీలించారు,అనంతరం ప్రోగ్రాం ఆఫీసర్లు కోర్ కమిటీ మెంబర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు పుష్కరాల సమయంలో విధిగా స్టాఫ్ అందరు ప్రజలకు అందుబాటులో ఉండి సరియైన వైద్యం అందించాలని సూచించారు కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ పి ఓ లు డాక్టర్ శ్రీదేవి,,ఉమాదేవి, సందీప్, ఎం ఓ లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు నాబార్డ్, సిఆర్ఐ సంస్థల ఆధ్వర్యంలో పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ.

**తిరుపతి జిల్లా,చంద్రగిరి,**



యర్రావారిపాలెం, మే13(వుదయం ప్రతినిధి): మండలంలోని ఉస్తి కాయల పెంట పంచాయతీలో నాబార్డ్ మరియు, సిఆర్ఐ సంస్థల ఆధ్వర్యంలో పచ్చి రొట్ట విత్తనాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నాబార్డ్ , సీఆర్ఐ అదికారులు మాట్లాడుతు సంస్థల ఆద్వర్యంలో వాటర్ షెడ్ కార్యక్రమాల భాగంలో రైతులు భూమిని సారవంతం చేయుటకు పిఎండిఎస్ పద్ధతిలో తొలకరి వర్షాలకు 11 నుంచి 12 రకాల ధాన్యపు గింజలను 21 మంది మోడల్ రైతులను ఎంచుకొని 21 ఎకరాల పొలంలో భూసారాన్ని పెంచే దిశలో దాన్యపు గింజలను సరఫరా చేయడం జరిగిందన్నారు. ఈ పద్ధతిలో పంటను పూత దశలో రైతులు భూమిలోనికి కలయదున్నాలి. ఈ విధంగా చేయడం వల్ల పచ్చి రొట్టె ఎరువులతో భూసారాన్ని పెంచగలిగిన వారమవుతామని రైతులకు ధాన్యపు గింజలను సరఫరా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు కమిటీ సభ్యులు సిఆర్ఈ సంస్థ ప్రెసిడెంట్ అయిన సి చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ వాటర్ షిప్ చైర్మన్ నాగభూషణం, సిఆర్ఐ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## అనర్హులైన పోడుదారుల కాస్తులో ఉన్న అటవీ భూములు స్వాధీనం సిహెచ్.పూర్ణచందర్ ,అటవీ క్షేత్రాధికారి ,బెల్లంపల్లి



కాసిపేట మే 12 (వుదయం విలేకరి) ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ముత్యంపల్లి సెక్షన్ పరిధిలోని వెంకటాపూర్ బీటు లో గల అనర్హులైన పోడుదారులు, హక్కు పత్రాలు లేకుండా అటవీ భూమిని ఆక్రమించిన వారు, అటవీ భూమిని సాగు చేయడానికి వీలులేదని, అటవీ క్షేత్రాధికారి బెల్లంపల్లి వారు తెలిపారు. మంగళవారం సంబంధిత అక్రమ పోడుదారులను, అటవీ శాఖ సిబ్బంది తో కలిసి ఈ సంవత్సరం నుండి అటవీ భూమిలో పంట పండించుకోవడానికి వీలులేదని అటవీ భూమిని అటవీశాఖ స్వాధీనం చేసుకుంటుందని తెలియజేశారు పోడుదారులు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ముత్యం పల్లి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బి ప్రవీణ్ నాయక్ వాచర్ లక్ష్మణ్ గ్రామస్తులు పాల్గొన్నారు

# మద్వార్ లో చిరుతదాడిలో గేద మృతి



మరికల్ మండల కేంద్ర పరిధిలోని మాదారం గ్రామంలో సోమవారం రాత్రి పొలం దగ్గర చిరుత దాడి చేయడంతో గేద దూడ మృతి చెంద విషయాన్ని రైతులు ఫారెస్ట్ అధికారి మల్లేష్ కు తెలియజేయడంతో అక్కడ ఆయన వచ్చి పరిశీలించగా చిరుత ఆనవాలు ఉన్నాయని తెలిపారు మరియు నాలుగైదు సార్లు పొలాలలో చిరుత తిరుగుతుందని రైతులు రాత్రి వేళలో పొలం దగ్గర జాగ్రత్త ఉండాలని ఆయన అన్నారు

# వనరుల సద్వినియోగంతో ఆర్టీసీ సేవలు విస్తృతం

**కరీంనగర్ జోన్ ఈడి పి. సోలోమాన్**



మధిర మే 13 (వుదయం ప్రతినిధి) వనరుల ను సద్వినియోగం చేసుకొని డిపో పరిధి లో ప్రజలకు మరింత ఆర్టీసీ సేవలు విస్తృతం చేయాలనీ కరీంనగర్ జోన్ ఈడి పి. సొలొమాన్ సూచించారు. మంగళవారం ఆర్టీసీ మధిర డిపో ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈడి మాట్లాడుతూ టీం-20 అనే కార్యక్రమాన్ని డిపో పరిధిలో అవలంబించాలని సూచించారు. మధిర డిపో నుంచి వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సుల ను నడిపేందుకు తగిన కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్, మధిర డిపో మేనేజర్ డి. శంకర్ రావు, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

**ఎమ్మెల్సీ. శంబిపూర్ రాజు**



కుత్బుల్లాపూర్, మే 13,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవింగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## గని మేనేజర్ ను శాలువతో సన్మానించిన హెచ్ఎంఎస్ నాయకులు



బెల్లంపల్లి, మే13 (వుదయం ప్రతినిధి) శ్రీ రాంపూర్ ఏరియా ఇందారం ఓసిపి గని మేనేజర్ ఆపరేషన్ గా శంకర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హెచ్ ఎం ఎస్ నాయకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గుండ్ల లక్ష్మన్ కుమార్, ఐకె ఓసిపి పిట్ సెక్రటరి యర్రం శెట్టి సాయి కుమార్, ఐకె 1 ఏ పిట్ సెక్రటరీ కంబాల నర్సయ్య, సెంటర్ కమిటీ సెంటర్ కమిటీ మెంబర్ , దుర్గం లక్ష్మన్, బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ , దుర్గం వెంకటేశ్వర్లు, బ్రాంచ్ నాయకులు పాల్గొన్నారు.

# సాధు సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులుగా సదురు శ్రీశ్రీ లక్ష్మీనారాయణ గురు భవాని ఎన్నిక



హనుమకొండ, మే 13(వుదయం జిల్లా ప్రతినిధి) : సాధు సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులుగా సదురు శ్రీశ్రీ లక్ష్మీనారాయణ గురు భవాని ఎన్నికయ్యారు. మంగళగిరిలో సాధుసంతుల సమక్షంలో జాతీయస్థాయిలో సాదు సంతుల ఆత్మీయత సమ్మేళనంలో అనేకమంది పీఠాధిపతులు మఠాధిపతులు సన్యాసులు గురువులు పాల్గొని దేశంలోని సాధుసంతుల సంరక్షణకు నడుం బింగిచడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో శృంగేరి విరూపాక్ష పీఠాధిపతి అయిన విద్యానంద భారతి జాతీయ అధ్యక్షులు రాజరాజేశ్వరి పీఠాధిపతులైన అంబికేశ్వరనంద భారతి శ్రీశైలం లోని శ్రీగిరి భువనేశ్వరి పీఠాధిపతులైన కళ్యాణ ఆనందభారతి సరస్వతి, శ్రీ మాత అనుగ్రహ పీఠం పీఠాధిపతులు జాతీయ ఉపాదక్షులు బ్రహ్మశ్రీ వంగల శ్రీనివాస్ అనేక మంది పీఠాధిపతులు గోసంరక్షణ సాధు సంరక్షణ, గీతా సంరక్షణ , వేద సంరక్షణ, సనాతన ధర్మ పరిరక్షణ కోసం కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు దీనిలోభాగంగా దశ మహా విద్యా సహిత మానసా దేవి ప్రత్యంగిరా దేవి ఉపాసకులు స్వర్ణ కంకణ దారుడు హనుమకొండ జిల్లా వాస్తవ్యుడైన శ్రీబాల మానస మహా విద్యాపీఠం పీఠాధిపతులైనటువంటి సద్గురు శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ గురుభవాని ఆనంద భారతి నీ రాష్ట్ర సాధు సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. వరంగల్ జిల్లా అధ్యక్షునిగా ఇంద్రాణి కాళీకాలభైరవ పీఠం రామకృష్ణ స్వామి నియామకం జరిగింది. ఇకనుండి రాష్ట్రంలోని జిల్లాల వారీగా సాధు రక్షణ సమితి ని ఏర్పాటు చేస్తూ అనేక ధర్మ కార్యక్రమాలు చేయవలసిన బాధ్యతను అప్పజెప్పారు ఈ నియామకం తేదీ మే నెల 10 తారీకు నుండి అమలుకు వస్తుందని తెలిపారు లక్ష్మీనారాయణ గురు భవానికి రాష్ట్ర అధ్యక్ష పదవిని ఇచ్చినందుకుగాను అనేక మంది భక్తులు మరియు నాయకులు స్వామీజీలు భవాని సేవకులు అయ్యప్ప సమాజం హర్షం వ్యక్తం చేసింది అలాగే రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నిక చేసిన జాతీయ స్థాయి నాయకులకు శ్రీ బాల మానస మహా విద్యాపీఠం కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీసుల నిఘా నీడలో ప్రపంచ సుందరీమణుల పర్యటన

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**



హనుమకొండ, మే 13(వుదయం జిల్లా ప్రతినిధి) :పోలీసుల భారీ భద్రతల నడుమ ప్రపంచ సుందరీమణుల రేపటి పర్యటన కొనసాగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. తెలంగాణ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వర్డల్ పోటీలకు సంబంధించి హెరిటేజ్ పర్యటనలో భాగంగా రేపు హన్మకొండ, వరంగల్ నగరాల్లో పర్యటిస్తున్న ప్రపంచ సుందరీమణుల భద్రత ఏర్పాట్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వేయిస్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్, హరిత కాకతీయ ప్రాంతాల్లో సుందరీమణుల భద్రత కోసం తీసుకుంటున్న భద్రత చర్యలపై పోలీస్ కమిషనర్ సెక్టార్ వారిగా ఇంచార్జ్ పోలీస్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు, సుందరీమణులు బస్సులో ప్రయాణించే రోడ్డు మార్గంలో ఎలాంటి సమస్యలు రాకుండా తీసుకుంటున్న భద్రత ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్షా జరిపారు. ముఖ్యంగా సుందరీమణుల పర్యటనను పర్యవేక్షించడం కోసం వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ప్రస్తుతం వున్న సిసి కెమెరాలతో పాటు అదనంగా మరిన్ని సిసి కెమెరాలను ఏర్పాటు చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. ప్రపంచ సుందరీమణుల పర్యటన సందర్భంగా వారి భద్రత కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ వేయి మందికి పైగా పోలీసులు ఇందుకు వినియోగించడం జరుగుతోందని. ఇందులో ముగ్గురు డిసిపిలు, ఒక అదనపు డిసిపిలు, 11ఏసిపిలు, 32మంది ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు 81ఏఎస్ఐ/హెడ్‌కానిస్టేబుళ్ళు 155 కానిస్టేబుళ్ళు 325, మహిళా పోలీస్ సిబ్బంది 106, హెూంగార్డ్స్ 210తో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్ విభాగాలకు చెందిన పోలీసులను వినియోగించడం జరుగుతోందని. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మన దేశంతో పాటు, తెలంగాణ కీర్తి ప్రతిష్టలు తీసుకవచ్చే రీతిలో అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తుండంతో ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

# సరస్వతి పుష్కరాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ దళ సేవలు



జయశంకర్ భూపాలపల్లి మే 13(వుదయం ప్రతినిధి) సరస్వతి పుష్కరాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సేవలు వినియోగించనున్నట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద కుమార్ తెలిపారు మంగళవారం కాళేశ్వరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం, భక్తులు పుష్కర స్నానాలు చేయు నది త్రివేణి సంగమం, గోదావరి ఘాట్, దేవాలయం, బందోబస్తు ప్రణాళిక తదితర రక్షణ ఏర్పాట్లు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి నదీ పుష్కర మహెూత్సవాల సందర్భంగా భక్తులకు అత్యుత్తమమైన భద్రత మరియు అత్యవసర సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుండి 25వ తేదీ వరకు కాళేశ్వరంలో జాతీయ, రాష్ట్ర విపత్తులు దళ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎన్డిఆర్ ఎఫ్ ఒక టీము 34 మంది, ఎస్డీ ఆర్ ఎఫ్ రెండు టీములు 66 మంది సిబ్బంది మూడు షిఫ్టుల్లో 24%శ%7 విధులు నిర్వహిస్తారని తెలిపారు. సరస్వతి పుష్కరాల సమయంలో ఏదైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు వెంటనే స్పందించి తక్షణమే సేవలు అందించేందుకు జాతీయ విపత్తుల స్పందనా దళం మరియు రాష్ట్ర విపత్తుల స్పందనా దళం బలగాలను వివిధ ఘాట్ల వద్ద సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు. రెండు టీములు ఘాట్స్ వద్ద ఒక టీము దేవాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రద్దీ నియంత్రణకు సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు భద్రతా నిబంధనలను పాటిస్తూ, అధికారుల సూచనల ప్రకారం పుష్కర స్నానాలు చేయాలని ఆయన సూచించారు. భక్తులు ప్రమాద హెచ్చరికల సూచికలు దాటి నదిలోకి వెళ్లకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. పుష్కరాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు అత్యంత ముఖ్యమని ఎప్పటి కపుడు వ్యర్థాలను తొలగిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని, నది, దేవాలయ పరిసరాలు మొత్తం జల్లెడ పట్టి పరిశుభ్రం చేయాలని, వ్యర్థాలు తొలగింపు పర్యవేక్షణ కు ప్రత్యేక అధికారులు ద్వారా పర్యవేక్షణ చేయాలని సూచించారు. పారిశుద్ధ్య. కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ఈ సత్యనారాయణ, జిల్లా అగ్నిమాపక అధికారి కెవి సతీశ్ కుమార్, తెలంగాణ రీజన్ ఎన్డి ఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ డిప్యూటీ కమాండెండ్ దామోదర్ సింగ్, కాటారం డిఎస్పీ రామిరెడ్డి, దేవస్థానం ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కౌరంపల్లి మైసమ్మ జాతర ఉత్సవాలు



నారాయణపేట టౌన్ మే13(వుదయం ప్రతినిధి) నారాయణపేట మండలం సింగారం గ్రామ శివారులోని కౌరంపల్లి మైసమ్మ జాతర మహెూత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఒకరోజు పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా ఉదయం అమ్మవారికి అభిషేకం, అలంకరణ, మహామంగళహారతితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని చౌడేశ్వరి ఆలయం నుంచి భారీ ఎత్తున మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి గ్రామ శివారులోని కౌరంపల్లి మైసమ్మ ఆలయం వద్దకు చేరుకున్నారు. మహిళలు అమ్మవారిని దర్శించుకుని బోనాలతో, కోళ్లతో, గొర్రెలతో నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదలు పంచి పెట్టారు. ఆలయ పునర్నిర్మాణం తరువాత ప్రతి ఏటా మే నెలలో జాతర ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయంతి శ్రీనివాస్ రెడ్డి కాత్రే చింతలప్ప, సిద్దప్ప, ఉషప్ప, అశోక్ కుమార్, జెంగిటి శ్రీనివాస్, బొంబాయి నర్సింహులు, శంకరప్ప, మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# కులాన్ని కాపాడే మాటలు ప్రజల అర్థవంతమైన జీవితాన్ని అణచివేయాలన్న కుట్ర

పెద్దపల్లి జిల్లా, మే 13 (వుదయం), ప్రతినిధి:"ప్రతి కులం వారు తమ కులానికి సంబంధించిన పనులే చేయాలి" అనే చిన్న జీయర్ వ్యాఖ్య, భారతీయ సమాజాన్ని శతాబ్దాలుగా గాయపరుస్తున్న కులవివక్షకు మరోసారి మద్దతుగా మారింది. ఇది ఒక మతప్రముఖుడి వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే కాదు %-% శ్రమజీవులను తిరిగి కుల సంకెళ్లలో బంధించాలన్న సంకుచిత ఆశయాన్ని ప్రతిబింబిస్తోంది. దొరలు పెత్తనం చేయాలన్న ఆకాంక్షకు గుర్తు? ఇప్పటికీ చెప్పులు కుట్టేవాడు చెప్పులే కుట్టాలి, బట్టలు ఉతికేవాడు అదే పని చేయాలి, మంగలి చవ్వారం చేయాలి, గౌడ్ కల్లే గీయాలి, కుమ్మరి కుండలే చేయాలి, ముదిరాజ్ చేపలే పట్టాలి, వడ్రంగి కనపడే చేయాలి, కమ్మరి కాలిమీ పనిలోనే ఉండాలి, చేనేతకార్మికుడు బట్టలే నేయాలి ం ఇలా వందలాది వృత్తులపై మూట కట్టి, వారిని ఒకే గరిష్ఠరేఖలో నిలబెట్టాలన్న ఆలోచన ప్రజాస్వామ్య విలువలకు తూటాగా నిలుస్తోంది. ఇది అభివృద్ధి స్వరాన్ని అణిచే ప్రయత్నం. ఈ రోజుల్లో అంతరిక్షంలో రియల్ ఎస్టేట్ చేసే స్థాయికి మానవ ప్రతిభ ఎదిగింది. విద్య, శ్రమ, పట్టుదల ఆధారంగా ప్రతీ ఒక్కరికీ జీవితాన్ని మార్చుకునే అవకాశం ఉంది. కాని "కులాలను పోకుండా ఉంచాలి" అన్న వ్యాఖ్య, పురోగతిని పునరాగమనం చేస్తూ చీకటి యుగాల వైపు తీసుకెళ్తోంది. ప్రజలు గళమెత్తుతున్నారు: చెప్పులు కుట్టేవాడు సైంటిస్టు ఎందుకు కాకూడదు? బట్టలు ఉతికేవాడు డాక్టర్ ఎందుకు కాకూడదు? చవ్వారం చేసే వాడు కలెక్టర్, పోలీసు అధికారి, నటుడు ఎందుకు కాకూడదు? కులవృత్తుల పునాది ఒక కాలంలో అవసరంగా కనిపించొచ్చు. కానీ నేటి సమాజంలో అదే కొనసాగించాలన్న ప్రయత్నం సమాజాన్ని చీల్చే ప్రయత్నమే. ఇది చట్టపరంగా తప్పు, నైతికంగా అన్యాయం, మానవత్వానికి మచ్చ. ఇప్పుడు సమాజం మారుతోంది. కులం కాదు, కృషి మాత్రమే ఎదుగుదలకి బేస్. సామాజిక న్యాయం కోసం ప్రజలు స్వరం లేపుతున్నారు. మనిషిని మనిషిగా చూసే సమాజ నిర్మాణంలో ఈ విధమైన వ్యాఖ్యలకు స్థానం లేదు. ప్రజలు ప్రశ్నిస్తున్నారు మనిషిగా ఎదగాలన్న హక్కును ఎవరి పేరుతో హరిస్తారు?



# ప్రెస్ క్లబ్ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





జన్నారం, మే 13(వుదయం విలేకరి) జన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనాన్ని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులు జర్నలిస్ట్ లను అన్నారు. సమాజంలో జరుగుతున్న సంఘటనలను ప్రతి ఇంటికి చేరవేయడంలో జర్నలిస్ట్ నిత్యం కృషి చేస్తున్నారన్నారు. పెన్నునే ఆయుధంగా చేసుకొని సమాజంలో జరుగుతున్న అన్యాయాలను రూపుమాపడంలో విలేకరుల పాత్ర కీలకమైందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి జర్నలిస్టు కుటుంబానికి అందేలా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజఫర్ అలీ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలువేరి నరసయ్య, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీ పుష్కర ఏర్పాట్లను పరిశీలించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



జయశంకర్ భూపాలపల్లి మే 13(వుదయం ప్రతినిధి) కాళేశ్వరం లో జరిగే సరస్వతీ పుష్కర ఏర్పాట్లను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సోమవారం రాత్రి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో రెండు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున పెండింగ్ పనులు త్వరతగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు సీఎం రేవంత్ రెడ్డి సరస్వతీ పుష్కరాలకు వస్తారని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలి అన్నారు మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పనులు స్పీడ్ గా జరుగుతున్నాయి తెలిపారు యూపీలో జరిగిన కుంభమేళా తరహాలో ఏర్పాట్లు అదిరిపోవాలి అని సూచించారు యూపీలో జరిగే మహాకుంభమేళా కు రావాలని కొందరు సీఎం రేవంత్ రెడ్డిని కోరితే తెలంగాణలోనే అత్యంత వైభవంగా పుష్కరాలు జరుగుతాయని దానికి ప్రధానమంత్రికి ఆహ్వానం పంపుతామని తెలిపారని గుర్తుకు చేశారు. కుంభమేళా కంటే పది రేట్లు ఎక్కువగా సరస్వతి పుష్కరాలు నిర్వహిస్తాం అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షా కు ఆహ్వానం అందిస్తాం అన్నారు మోదీ తప్పకుండా కాళేశ్వరం వచ్చి సరస్వతి పుష్కరాల్లో త్రివేణి సంఘంలో పుణ్యస్నానాలు ఆచరించే విధంగా మా తరపున ఆహ్వానిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పలు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పాలిసెట్ ప్రవేశ పరీక్ష

కొల్లాపూర్, మే13ప్రుదయం ప్రతినిధి): నారాయణపేట జిల్లాలో మంగళవారం జరిగిన పాలిసెట్ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు కోఆర్డినేటర్ శ్రీనివాసులు తెలిపారు. నారాయణపేట లో మూడు, కోస్గి పట్టణంలోని రెండు పరీక్ష కేంద్రాల్లో మొత్తం 1382 మంది విద్యార్థులకు గాను 1303 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 79 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు చెప్పారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని పేర్కొన్నారు.

# స్వచ్ఛత పాటిస్తేనే సంపూర్ణ ఆరోగ్యం





జన్నారం, మే 13(వుదయం విలేకరి) ప్రతి ఒక్కరూ పరిసరాల చుట్టూ స్వచ్ఛతను పాటించాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం జైబాపు...జైభీం...జై సంవిధాన్... కార్యక్రమాన్ని నిర్వహించారు. హరిత రిసార్ట్ నుండి బస్టాండ్ వరకు పాదయాత్ర చేపట్టి, శ్రమదానం నిర్వహించారు. రోడ్డుకు ఇరువైపుల గల చెత్త చేదారాన్ని తొలిగించారు. మురికి కాలువలను శుభ్రం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనాన్ని ప్రతి ఒక్కరు గడపాలంటే స్వచ్ఛతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. స్వచ్ఛత పాటిస్తేనే రోగాల బారిన పడకుండా ఉంటామని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త చేదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ప్లాస్టిక్ వల్ల భూకాలుష్యం పెరిగి తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తితో హక్కుల సాధనకై పోరాడాలన్నారు. బీజేపీ మత రాజకీయాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగమే సర్వోత్తమైనదని ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని అనుసరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, రాష్ట్ర జీసీసి చైర్మన్ తిరుపతి, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లాలో అర్థరాత్రి క్షుద్ర పూజలు కలకలం

నల్లగొండ, మే13ప్రుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లాలో అర్ధరాత్రి క్షుద్ర పూజలు కలకలం సృష్టించాయి. అడవిదేవులపల్లి మండలం మొలకచెర్లలో కొందరు ముగ్గులు వేసి, దున్నపోతును బలి ఇచ్చి నిప్పు పెట్టి కాల్చారు. మైసమ్మ గుడి ముందు ఏడు దిక్కుల్లో ఇనుప మేకులు కొట్టి, పసుపు, కుంకుమ వేసిన కుండలు పగలగొట్టారు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించారు. క్షుద్ర పూజలు ఎందుకు చేశారు అనే దానిపై పోలీసులు విచారణ చేపట్టారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎంపీ వంశీకృష్ణ



జయశంకర్ భూపాలపల్లి మే13ప్రుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండలంలో పర్యటించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పలు బాధ్యత కుటుంబాలను వరామర్శించారు. సోమవారం రాత్రి కాటారం మండలంలోపర్యటించి, ఇటీవల ధన్వాడలో జరిగిన విషాద ఘటనపై స్పందించారు. ఇటీవల ఇసుక లారీ ఢీకొనడంతో దుర్మరణం చెందిన తుల్సే రాజలింగు కుటుంబ సభ్యులను ఎంపీ వ్యక్తిగతంగా కలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. హమాలీ పనులు చేస్తూ జీవనోపాధి పొందుతున్న రాజలింగు ఆకస్మిక మరణం కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ఆర్థికంగా, న్యాయపరంగా ప్రభుత్వం తరఫున సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఇలాంటి ఘటనల్లో బాధిత కుటుంబాలు అనాథలుగా మిగలకుండా ప్రభుత్వం వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే, కాటారం సబ్ స్టేషన్ పల్లికి చెందిన తోట రవి ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాళ్ళు కోల్పోయిన ఘటనపై స్పందించారు. ఈ సందర్భంగా ఆయనను కలిసి సానుభూతి వ్యక్తం చేయడమే కాకుండా మెరుగైన వైద్యం, ప్రభుత్వ సహాయం అందేలా చూడనున్నట్లు హామీ ఇచ్చారు.

## విద్యుత్ సరఫరా సరిగానే ఉంది

షాద్‌నగర్, మే13ప్రుదయం ప్రతినిధి): షాద్ నగర్ పట్టణంలో విద్యుత్ సరఫరాకు ఇలాంటి డోకా లేదని పట్టణ విద్యుత్ శాఖ ఏఈ వినోద్ స్పష్టం చేశారు. సాంకేతిక కారణాలతో పాటు ఇతర అవసరాల దృష్ట్యా విద్యుత్ సరఫరాలో కొంత జాప్యం ఉంటుందని అంతకుమించి విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఆక్షేపణలు లేవని ఏఈ వినోద్ తెలిపారు. పట్టణంలో విద్యుత్ అంతరాయానికి ఇటీవల 11 కెవి విద్యుత్ స్తంభం లింగారెడ్డి గూడ వద్ద లారీ ఢీకొనడంతో సరఫరా లో అంతరాయం ఏర్పడిందని తెలిపార

# మద్యం మత్తులో కారు నడిపి ఇద్దరి మృతికి కారణం...

## ఇద్దరి మృతికి కారణమైన వ్యక్తిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు...



జగిత్యాల మే 13 (వుదయం ప్రతినిధి) మద్యం మత్తులో కారు నడిపి ఇద్దరి మృతికి కారణమైన వ్యక్తిపై నాన్ బెయిలబుల్ సెక్షన్ 105 బిఎన్ఎస్ (ఓల్డ్ సెక్షన్-304 పార్ట్ 2 ఐపిసి) క్రింద కేసు నమోదు చేయడం జరిగిందని జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ తెలిపారు ఈ నేరానికి గరిష్ఠంగా జీవిత ఖైదు శిక్ష విధించడం జరుగుతుంది ఎవరైనా ఒక వ్యక్తి తాగి వాహనం నడపడం వలన ప్రమాదం జరుగుతుందని తెలిసి కూడా మద్యం మత్తులో వాహనం నడిపి రోడ్డు ప్రమాదాలు చేస్తే ఈ సెక్షన్ కింద కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు జగిత్యాల పట్టణ హనుమాన్ వాడ లో నివాసం ఉంటున్న పాదం రాజశేఖర్ (31) ఫిర్యాదు చేయగా నిందితుడు నస్పూరి మణిదీప్ (28) జగిత్యాల పట్టణ కృష్ణానగర్ లో నివాసముంటున్న మణిదీప్ డ్రైవర్ ఆఫ్ కార్ టాటా టియాగో వాహనం బిఎస్ న టీఎస్ 21జీ 3465 తేదీ 12 5 2025 సోమవారం సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో జగిత్యాల పట్టణంలోని హనుమాన్ వాడ కు చెందిన పాదం మల్లేష్ (36) అను వ్యక్తి తన యొక్క తమ్ముని/ ఫిర్యాది కూతురు అయిన పాదం వితన్వి (23 నెలలు) తండ్రి రాజశేఖర్ పాపని తన యొక్క బజాజ్ మోటార్ సైకిల్ బి ఎన్ టి ఎస్ 21 కే 8137 గల దానిపై కూర్చుండబెట్టుకొని తన ఇంటి నుండి బయలుదేరి కండ్లపల్లి రోడ్డులో గల తన తోట వైపుకు వెళుతుండగా వారి ఇల్లు దాటి 100 మీటర్స్ దూరం వెళ్ళగానే అదే సమయంలో వారికి ఎదురుగా కండ్లపల్లి వైపు నుండి హనుమాన్ వాడ వైపు వస్తున్న టాటా టియాగో వాహనం బి ఎన్ టీఎస్ 21జి 3465 గల దానిని నడుపుతున్న వ్యక్తి (డ్రైవరు) అతిగా మద్యం సేవించి అట్టి కారును అజాగ్రత్తగా అతివేగంగా నిర్లక్ష్యంగా నడుపుతూ రోడ్డుకు కుడివైపునకు వచ్చి వారి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా అట్టి ప్రమాదంలో పాదం మల్లేష్ కు అతని తమ్ముని కూతురు వితన్వి కి తలకు శరీరంపై ఇతర చోట్ల బలమైన రక్త గాయాలు అవ్వడం వల్ల అదే సమయంలో అక్కడే ఉన్న ముధం రాజేష్ ఫిర్యాది యగు పాదం రాజశేఖర్ తో పాటు మరి కొందరు కలిసి వెంటనే అపస్మారాక స్థితి లో ఉన్న వారిద్దరినీ హాస్పిటల్ కి తరలించగా అక్కడ డాక్టర్లు పరిశీలించి పాదం మల్లేష్ చనిపోయినాడని నిర్ధారించినారు తర్వాత పాదం వితన్విని ఎంసిహెచ్ హాస్పిటల్ జగిత్యాలకు తరలించగా అక్కడ అదే రోజు సాయంత్రం 7 గంటల సమయంలో డాక్టర్లు పరీక్షించి చనిపోయినదని తెలిపారు అట్టి కారును నడిపిన వ్యక్తి నస్పూరి మనిదీప్ (28) హనుమాన్ వాడ జగిత్యాల ప్రస్తుతం నివాసం కృష్ణ నగర్ జగిత్యాల నివాసి సోమవారం సాయంత్రం సమయంలో జగిత్యాల పట్టణంలో గల ధర్మపురి రోడ్డులో మిషన్ కాంపౌండ్ ఏరియాలో ఉన్న శివ సాయి వైన్స్ లో బీర్లు కొనుగోలు చేసి తన మిత్రులను తీసుకొని పోరండ్ల వైపు వెళ్లి అక్కడ ఒక ప్రదేశం లో కూర్చొని అతిగా మద్యం సేవించి మళ్ళీ తిరిగి కారులో వస్తూ కండ్లపల్లి మీది నుండి హనుమాన్ వాడకు వస్తుండగా మద్యం మత్తులో కారు నడపడం వల్ల ఎదుటి వారికి ప్రమాదం జరుగుతుందని తెలిసి కూడా అజాగ్రత్తగా అట్టి వాహనాన్ని నడిపి ఇద్దరు మృతికి కారణమైనాడు కావున వెంటనే ఫిర్యాది పాదం రాజశేఖర్ దరఖాస్తు మేరకు నిందితునిపై జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ఎస్ ఐ వేణుగోపాల్ కేసు నమోదు చేసి నిందితుణ్ణి అరెస్టు చేసి జైలు కు తరలించనైనది

# ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్ 2025 ఎంట్రెన్స్ పరీక్ష...

జగిత్యాల మే 13 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలోని 6 పరీక్షా కేంద్రాలు కోరుట్ల పట్టణంలోని 5 పరీక్షా కేంద్రాలలో నిర్వహించిన పాలిసెట్ 2025 ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని అధికారులు తెలియజేశారు జగిత్యాల జిల్లాలోని జగిత్యాల పట్టణంలో 2190 విద్యార్థులకు 2085 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని 95.2 శాతం హాజరయ్యారని దాంతో పాటుగా కోరుట్ల పట్టణం కేంద్రంలో 5 పరీక్ష కేంద్రాలలో 1330 విద్యార్థులకు 1253 విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని కోరుట్ల పట్టణంలో 94.21 శాతం హాజరయ్యారని జగిత్యాల జిల్లా కోఆర్డినేటర్ ప్రొఫెసర్ అరిగల అశోక్ తెలియజేశారు జగిత్యాల జిల్లా కేంద్రంలో మొత్తం పాలిసెట్ పరీక్షకు హాజరైన విద్యార్థుల సంఖ్య 3520 కి గాను 3338 మంది విద్యార్థులు హాజరై 94.8 శాతం పరీక్షకు హాజరయ్యారని ప్రొఫెసర్ అరిగేలా అశోక్ పేర్కొన్నారు జగిత్యాల జిల్లా కేంద్రంలో సహ కోఆర్డినేటర్ గా సమన్వయకర్తగా డాక్టర్ జివిఆర్ సాయి మధుకర్ అసిస్టెంట్ సమన్వయకర్తగా డాక్టర్ పడాల తిరుపతి ప్రతీక రూట్ అధికారులుగా డాక్టర్ జి చంద్రయ్య డాక్టర్ కోలగాని మహేష్ ఎస్ కె ఎన్ ఆర్ పరీక్ష కేంద్రంలో పరిశీలకులుగా డాక్టర్ ఆర్ దశరథం విధులు నిర్వహించారు వీరితోపాటు టెక్నికల్ సాంకేతిక విభాగంలో ఎం గణేష్ ముఖ్య భూమిక పోషించారని పేర్కొన్నారు ఈ పరీక్ష ప్రశాంతంగా నిర్వహణలో పాల్గొన్న అధికార గణాంకానికి ముఖ్యంగా జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అడిషనల్ కలెక్టర్ కలెక్టరేట్ సిబ్బందికి రెవెన్యూ సిబ్బందికి పోలీసు సిబ్బందికి ఆరోగ్యశాఖ వారికి విద్యుత్ శాఖ వారికి విద్యాశాఖ వారికి మున్సిపల్ అధికారులకి సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు కోరుట్ల పట్టణ రీజనల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విజయమోహన్ పాలీసెట్ అధికార సిబ్బందికి జగిత్యాల జిల్లాలో విధులు నిర్వహించిన రాష్ట్ర ప్రత్యేక పరిశీలకులు డాక్టర్ సిహెచ్ యాదయ్య వివిధ పరీక్షా కేంద్రాల చీఫ్ సుపరెండెంట్లకు జాయింట్ చీఫ్ సూపర్వైజర్స్ కు అడిషనల్ చీఫ్ సుపరెండెంట్లకు రూట్ ఆఫీసర్లకు ప్రత్యేక ధన్యవాదాలు ప్రొఫెసర్ అరిగేలా అశోక్ తెలియజేశారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

బోధన్, మే13ప్రుదయం ప్రతినిధి): వరి ధాన్యం తూకంలో వ్యత్యాసం రాకూడదని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) అన్నారు. మంగళవారం లింగంపేట్ మండలం కోమటిపల్లి, పోతాయిపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం వాతావరణ శాఖ సమాచారం మేరకు అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉందని, రైతులు ధాన్యం కుప్పలపై టార్పాలిన్ కప్పి వేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లు టార్ఫాలిన్ లను అందుబాటులో ఉంచుకోవాలని, రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు.

# ప్రజల రక్షణకోసమే పోలీసులు

## బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్



బెల్లంపల్లి, మే13 (వుదయం ప్రతినిధి) తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేపల్లెవాడ జాతీయ రహదారి ఎన్ హెచ్ 363పై మంచిర్యాల జిల్లా సరిహద్దు చెక్పోస్టును మంగళవారం ఏసీపీ రవికుమార్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ వస్తున్న నేపథ్యంలో శాంతి భద్రతలో భాగంగా ముందస్తుగా చెక్ పోస్టును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . ప్రతిరోజు 24 గంటల పాటు ఈ చెక్ పోస్ట్ వద్ద తమ సిబ్బంది తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తనిఖీ సమయంలో ప్రతి ఒక్కరు తమ సిబ్బందికి సహకరించాలని లేనియెడల వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అత్యవసర ఆపద సమయాల్లో కానీ ఏదైనా ప్రమాదం జరిగిన తక్షణమే పోలీసు వారికి లేదా (డయల్ 100) కి సమాచారం 8712656575 అందించాలన్నారు. ఏసీపి వెంట తాండూర్ సి ఐ కుమార్ స్వామి ,ఎస్సై కిరణ్ కుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ

కామారెడ్డి, మే13ప్రుదయం ప్రతినిధి): పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (ఫ్రూజజు-2025) సందర్భంగా కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేశ్ చంద్ర గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని పరీక్ష కేంద్రాలను మంగళవారం సందర్శించారు. భద్రతా ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ఆయన వెంట పరీక్ష సిబ్బంది, నిర్వాహకులు ఉన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్

ఉప్పల్, మే13ప్రుదయం ప్రతినిధి): నాచారం ఓల్డ్ విలేజ్లో 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం కార్పోరేటర్ శాంతి సాయి జన్ శేకర్ పర్యవేక్షించారు. నాచారం ఓల్డ్ విలేజ్లో ఇదివరకు 54 లక్షల రూపాయలతో రోడ్లు వేయడం జరిగింది మిగిలిన రోడ్ల కొరకు 50 లక్షలు మంజూరు చేయించి పనులు ప్రారంభించడం జరిగిందని కార్పొరేటర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు సాయి జన్ శేకర్, భూపాల్ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, విటల్ యాదవ్, రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి వర్షానికి భారీగా నీటి నిల్వలు

కూకట్‌పల్లి, మే13ప్రుదయం ప్రతినిధి):కూకట్ పల్లిలో చిన్నపాటి వర్షానికి భారీగా నీటి నిల్వలు ఏర్పడడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. వర్షం తక్కువగానే ఉన్నప్పటికీ, రోడ్లన్నీ చెరువులాగా మారాయి. వరద నీరు ఇళ్లల్లోకి వచ్చి వస్తు సామగ్రి అన్నీ పాడైపోయాయి. వర్షపు నీరుతో పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మంగళవారం విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు ఘటన స్థలానికి వెళ్లి ప్రజలను పరామర్శించారు.

# దివ్యాంగులకు వీల్ చైర్లు పంపిణీ

ఎల్లారెడ్డి, మే13ప్రుదయం ప్రతినిధి): కామారెడ్డిలోని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు మంగళవారం వీల్ చైర్స్ పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షులు పి. రాజనర్సింహారెడ్డి మాట్లాడుతూ, రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి , షార్ ప్రాజెక్ట్ వారి ఆర్థిక సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ నార్త్, రోటరీ క్లబ్ ఆఫ్ పిడుగురాళ్ల లైమ్ సిటీ వారి సౌజన్యంతో 5 వీల్ చైర్స్ పంపిణీ చేశామన్నారు. ముఖ్య అతిథిగా మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు.

## హైదరాబాద్ సెంట్రల్ వద్ద సినిమా థియేటర్స్ ఉద్యోగుల నిరసన

ఖైరతాబాద్, మే13ప్రుదయం ప్రతినిధి): కార్మిక చట్టాలు సక్రమంగా అమలు చేయాలని ఈఎస్ఐ పిఎఫ్ కల్పించాలని డిమాండ్ చేస్తూ సినిమా థియేటర్స్ కార్మికులు పంజాగుట్ట హైదరాబాద్ సెంటర్ వద్ద నిరసన చేపట్టారు. మహిళా కార్మికులపై జరుగుతున్న వేధింపులు ఆపాలని, ఎనిమిది గంటల పని గంటలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పివిఆర్ యాజమాన్యం వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్లేకార్డులు చేతపట్టి నినాదాలు చేశారు.



# బిజినెస్



## ఆరు ప్రధాన నగరాలకు విమానాలు రద్దు..!

భద్రతా కారణాల దృష్ట్యా ఎయిర్ ఇండియా మే 13, 2025న జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు వెళ్లే అన్ని విమానాలను రద్దు చేసింది. ఇటీవలి పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భారతదేశం-పాకిస్తాన్ ఉద్రిక్తతల తర్వాత ఈ విమానాశ్రయాలన్నీ ఇటీవల తిరిగి ప్రారంభమయ్యాయి. పాకిస్తాన్‌తో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో, భారత విమానయాన సంస్థలు ప్రయాణీకులకు కీలక సూచనలు జారీ చేశాయి. భద్రతా కారణాల రీత్యా పలు విమానాలు రద్దు చేస్తున్నట్లు తెలిపింది. అలాగే, ప్రయాణీకులు చెక్ ఇన్ కోసం మూడు గంటలు ముందుగానే ఎయిర్ పోర్ట్‌కు చేరుకోవాలని ఎయిర్ ఇండియా ట్రావెల్ అడ్వైజరీ జారీ చేసింది. భారత్ - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నందున, దేశవ్యాప్తంగా విమానాశ్రయాలలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ నేపథ్యంలో 75 నిముషాల ముందే చెక్ ఇన్ క్లోజ్ అవుతుందని ఎయిర్ ఇండియా తెలిపింది. ప్రయాణీకులు భద్రతా తనిఖీలు చెక్ ఇన్ ఫార్మాలిటీస్ పూర్తి చేసుకోవడానికి సమయానికి ముందే తమ తమ విమానాశ్రయాలకు చేరుకోవాలని ఎయిర్ ఇండియా, ఇండిగోతో పాటు స్పైస్‌జెట్ విజ్ఞప్తి చేశాయి. మే 13న జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే విమానాలను ఎయిర్ ఇండియా రద్దు చేసింది. సోమవారం రాత్రి 11:38 గంటలకు సోషల్ మీడియా పోస్ట్‌లో ఎయిర్ ఇండియా కంపెనీ ఒక ప్రకటనలో, కొత్త పరిణామాల దృష్ట్యా, ప్రయాణికుల భద్రతను అత్యంత ప్రాధాన్యతగా పరిగణిస్తున్నామన్నారు. జమ్మూ, అమృత్‌సర్, చండీగఢ్, లేహ్, శ్రీనగర్, రాజ్‌కోట్‌లకు బయలుదేరే విమానాలను మే 13, 2025న రద్దు చేసినట్లు తెలిపింది. తమ బృందం పరిస్థితిని చురుగ్గా పర్యవేక్షిస్తోందని ఎయిర్‌లైన్ తెలిపింది. భారత్-పాకిస్తాన్ మధ్య సైనిక వివాదం నేపథ్యంలో తాత్కాలికంగా మూసివేసిన తర్వాత సోమవారం పౌర విమానాల కోసం తిరిగి తెరిచిన విమానాశ్రయాలలో ఈ ఆరు విమానాశ్రయాలు ఉన్నాయి. అమృత్‌సర్‌లో ముందుజాగ్రత్త బ్లాక్‌అవుట్ చర్యలు అమలు చేసిన తర్వాత సోమవారం సాయంత్రం అమృత్‌సర్‌కు వెళ్లే ఇండిగో విమానం దేశ




రాజధానికి తిరిగి వచ్చిందని వర్గాలు తెలిపాయి. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ తర్వాత, పరిస్థితి మెరుగుపడింది. విమానాశ్రయం మరోసారి కార్యకలాపాలతో సందడిగా మారింది. అయినప్పటికీ జమ్మూ, శ్రీనగర్, లేహ్, జోధ్‌పూర్, అమృత్సర్, భుజ్, జామ్‌నగర్, చండీగఢ్, రాజ్‌కోట్‌లకు విమానాలు మే 13 నుండి తిరిగి ప్రారంభమవుతాయని ఎయిర్ ఇండియా ట్వీట్ చేసింది.

## క్రమంగా దిగి వస్తున్న పసిడి, వెండి ధరలు..



అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం దేశీయంగా పడుతుంది. డాలర్ మారకం ఆధారంగా పసిడి ధరలు ఉంటాయి.

ఈ నేపథ్యంలో దేశీయంగా బంగారం ధరలు స్థిరంగా ఉండడం లేదు. అయితే ఇప్పుడిప్పుడే వాణిజ్య యుద్ధ భయాలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా దిగివస్తున్నాయి. దీంతో దేశీయంగా కూడా పసిడి ధర పరుగుకి కళ్ళెం పడింది. క్రమంగా దిగి వస్తుంది. ఇదే బాటలో వెండి కూడా పయనిస్తూ.. రోజు రోజుకీ దిగి వస్తుంది. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం దేశీయంగా పడుతుంది. డాలర్ మారకం ఆధారంగా పసిడి ధరలు ఉంటాయి. ఈ నేపథ్యంలో దేశీయంగా బంగారం ధరలు స్థిరంగా ఉండడం లేదు. అయితే ఇప్పుడిప్పుడే వాణిజ్య యుద్ధ భయాలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా దిగివస్తున్నాయి. దీంతో దేశీయంగా కూడా పసిడి ధర పరుగుకి కళ్ళెం పడింది. క్రమంగా దిగి వస్తుంది. ఇదే బాటలో వెండి కూడా పయనిస్తూ.. రోజు రోజుకీ దిగి వస్తుంది. ఈరోజు మంగళవారం మే 13 వ తేదీన తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరమైన హైదరాబాద్ లో ప్యూర్ గోల్డ్ అంటే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.96,870లు గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 88,790లు గా కొనసాగుతోంది. అయితే ఇవే ధరలు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన రాజమండ్రి, విశాఖ పట్నం, విజయవాడ, పొద్దుటూరు, వరంగల్ ల్లో కూడా కొనసాగుతున్నాయి.చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88 940లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 97,020లు గా కొనసాగుతోంది. కోల్ కతా లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది.బెంగళూరు లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. కేరళ లో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 88790లు ఉండగా 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 9 6,870లు గా కొనసాగుతోంది. బంగారం బాటలోనే పయనిస్తూ వెండి ధరలు కూడా దిగి వస్తున్నాయి. వరసగా కొన్ని రోజులుగా వెండి ధర నేల చూపు చూస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ మార్కెట్ లో నిన్నటి తో పోలిస్తే ఈ రోజు కిలో వెండి ధర వంద రూపాయలు తగ్గింది. దీంతో ఈ రోజు కిలో వెండి ధర రూ. 1,08,900లు గా కొనసాగుతోంది.




## మీ సేవలు అందించండి అమెరికా ఒత్తిడితోనే

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సన్నిహితుడైన ఎలన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ కంపెనీ త్వరలో మన దేశంలో కార్యకలాపాలు ప్రారంభించబోతోంది. స్టార్‌లింక్‌కు ఆహ్వానం పలుకుతూ కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ నుండి ఓ లేఖ పంపారు. భారత ప్రభుత్వ నూతన జాతీయ భద్రతా మార్గదర్శకాలను పాటించేందుకు స్టార్‌లింక్ అంగీకరించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

స్టార్‌లింక్ ప్రవేశాన్ని అనుమతిం చాల్సిందిగా సుంకాలు విధించిన కొన్ని దేశాలపై అమెరికా ఒత్తిడి చేసిందని విదేశాంగ శాఖ వర్గాలను ఉటంకిస్తూ వాషింగ్టన్ పోస్ట్ పత్రిక తెలియజేసింది. స్టార్‌లింక్ దరఖాస్తు కొంతకాలంగా పరిశీలనలో ఉన్నదని అధికార వర్గాలు చెబుతున్నాయి. గత వారం సవరించిన భద్రతా నిబంధనలు విడుదలైన తర్వాత వాటికి ఆ కంపెనీ అంగీకరించడంతో వెంటనే అనుమతులు లభించాయి. ఉపగ్రహ ఇంటర్నెట్ ప్రొవైడర్ల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన భద్రతా నిబంధనల ప్రకారం%ొ% వారు తమ వద్ద ఉన్న సమాచారాన్ని భారత సరిహద్దుల లోపలే ఉంచుకోవాలి. బయటకు పంపకూడదు. విదేశీ టర్మినల్స్ లేదా ఫెసిలిటీలకు యూజర్ కనెక్షన్లను అనుసంధానం చేయడాన్ని నిషేధించారు.

సంప్రదింపుల సమయంలో స్టార్‌లింక్ రెండు అంశాలపై అయిష్టత వ్యక్తం చేసింది. అంతర్జాతీయ సరిహద్దుల వద్ద టెర్మినల్స్‌ను పర్యవేక్షించడం, శాట్‌కామ్ కంపెనీలలో భారతీయులకు మెజారిటీ వాటాలు ఇవ్వడం%ొ% ఈ రెండు నిబంధనలను స్టార్‌లింక్ ఇష్టపడలేదు. దీంతో ఆ రెండింటినీ ప్రభుత్వం తొలగించిందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

# దలాల్ స్ట్రీట్ జిగేల్

## పెరిగిన రూ.16 లక్షల కోట్ల సంపద



భారత్, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం దలాల్ స్ట్రీట్‌ను జిగేల్ మనిపించింది. మరోవైపు అమెరికా, చైనా వాణిజ్య చర్చలు, రష్యా,ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ చర్చల్లో పురోగతి అంశాలు ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని నింపాయి. ఈ నేపథ్యంలోనే సోమవారం బిఎస్ఇ సెన్సెక్స్ 2975 పాయింట్లు లేదా 3.7 శాతం పెరిగి రూ.82,429.90కి చేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ916 పాయింట్లు లేదా 3.8 శాతం లాభంతో 24,925 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 3000 పైగా పాయింట్లు పెరిగింది. 2024 డిసెంబర్ 16 తర్వాత సూచీలు ఈ స్థాయిని చేరుకోవడం ఇదే తొలిసారి. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీ మార్కెట్ కాపిటలైజేషన్ రూ.16 లక్షల కోట్లు పెరిగి రూ.432 లక్షల కోట్లకు చేరింది. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు చల్లారాడంతో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపారు. సెన్సెక్స్ శుక్రవారం ముగింపు 79,454తో పోల్చితే సోమవారం ఉదయం 80,804 వద్ద ప్రారంభమైన సూచీ.. ఏ దశలోనూ వెనక్కి తగ్గలేదు. ఇంట్రాడేలో 3,000 పాయింట్లకు పైగా లాభంతో 82,495.97 వద్ద గరిష్ఠాన్ని తాకింది. బిఎస్ఇ మిడ్ క్యాప్ 3.85 శాతం, స్మాల్ క్యాప్ 4.18 శాతం చొప్పున లాభపడ్డాయి. నిఫ్టీలో అన్ని రంగాలు పరుగులు పెట్టాయి. ఐటి, రియాల్టీ సూచీలు ఏకంగా 6.7 శాతం, 5.9 శాతం చొప్పున రాణించాయి. లోహ, ఎనర్జీ, బ్యాంకింగ్, కన్సూమర్ డ్యూరెబుల్స్, ఆయిల్ అండ్ గ్యాస్, ఎఫ్ఎంసిజి రంగాలు 5.8 శాతం వరకు పెరిగాయి. గడిచిన ఐదేళ్లలో ఒక్కరోజులో ఈ స్థాయిలో పెరగడం ఇదే తొలిసారి. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంక్ మినహా మిగిలిన షేర్లు లాభాలు చవిచూశాయి. ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, ఎటర్నల్, టెక్ మహీంద్రా షేర్లు గరిష్టంగా 7.6 శాతం వరకు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ చమురు 65 డాలర్లుగా, బంగారం ఔన్సు 3222 డాలర్ల వద్ద నమోదయ్యాయి. భారత్, పాకిస్థాన్ మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడం మార్కెట్లకు కలిసివచ్చిందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు అమెరికా, చైనా మధ్య వాణిజ్య వివాదం ఓ కొలిక్కి రావడం, ఎఫ్ఐఐ కొనుగోళ్ల మద్దతతు ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని నింపిందన్నారు.

## కెనరా బ్యాంక్ ఉద్యోగులు భళా..




ప్రభుత్వ రంగంలోని కెనరా బ్యాంక్ ఉద్యోగులు డిపాజిట్ల సమీకరణలో భళా అనిపించుకున్నారు. డిపాజిట్ల వృద్ధి లేమితో సతమతమవుతున్న కెనరా బ్యాంకు చేపట్టిన వినూత్న కార్యక్రమంలో భాగంగా కేవలం 10 వారాల్లోనే రూ.16,700 కోట్లు సమీకరించారు. బ్యాంకులో పనిచేసే 82,000 మంది సిబ్బంది ఈ క్యాంపెయిన్‌లో పాల్గొని నిధుల సమీకరణ చేశారు. 2024 జనవరి 26న ప్రారంభమైన ఈ క్యాంపెయిన్‌లో తమ ఉద్యోగులు ఎంతో అంకితభావంతో పని చేశారని కెనరా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె సత్యనారాయణ రాజు తెలిపారు. కాసా లేదా రిటైల్ టర్మ్ డిపాజిట్ రూపంలో ఒక్కొక్కరూ రూ.10 లక్షలు తీసుకురావాలని కోరామన్నారు. కాసా బ్యాలెన్స్‌లలో కూడా స్థిరత్వం ఉన్నందున ఈ డ్రైవ్ మొత్తం వ్యాపారానికి సహాయపడిందని పేర్కొన్నారు. దీంతో కెనరా బ్యాంక్ బల్క్ డిపాజిట్లపై ఆధారపడటం కూడా తగ్గిందన్నారు.

## కిమ్స్ హాస్పిటల్స్ లాభం రూ 106 కోట్లు




కృష్ణా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లిమిటెడ్ (కిమ్స్ హాస్పిటల్స్).. గడచిన ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన చివరి త్రైమాసికంలో కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన రూ.801 కోట్ల మొత్తం ఆదాయంపై రూ.106 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఆదాయం రూ.637 కోట్లుగా ఉండగా లాభం రూ.72 కోట్లుగా ఉంది. మార్చితో ముగిసిన పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను రూ.3,067 కోట్ల మొత్తం ఆదాయంపై రూ.415 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరం అన్ని రకాలుగా బాగుందని, కేరళలో కొత్త హాస్పిటల్‌ను ప్రారంభించటంతో పాటు వివిధ ప్రాంతాల్లో కొత్త యూనిట్లను అందుబాటులోకి తీసుకురావటం ఎంతగానో కలిసి వచ్చిందని కిమ్స్ హాస్పిటల్స్ సీఎండీ బీ భాస్కర్ రావు తెలిపారు. కాగా ఈ ఏడాది ఏప్రిల్‌లో మహారాష్ట్రలోని థానేలో కొత్త హాస్పిటల్‌ను ప్రారంభించగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో బెంగళూరులో రెండు కొత్త యూనిట్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు.

# జాతీయం – అంతర్జాతీయం



## ఉగ్రవాద శిబిరాలు తుడిచిపెట్టాల్సిందే

న్యూఢిల్లీ : 'బతికి బట్టకట్టాలనుకుంటే ఉగ్రవాద శిబిరాలను తుడిచిపెట్టాలి' అని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాకిస్తాన్ నుద్దేశించి తీవ్ర హెచ్చరిక చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టిన తరువాత తొలిసారి ఆయన దేశ ప్రజల నుద్దేశించి సోమవారం రాత్రి మాట్లాడారు. ప్రధాని ప్రసంగానికి ముందు భారత్ – పాకిస్తాన్ దేశాల డైరెక్టర్స్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డిజిఎంవోలు) మధ్య హాట్‌లైన్‌లో ఉన్నతస్థాయి చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో పరస్పరం కవ్వింపు చర్యలను నిరోధించుకోవడం, కాల్పుల విరమణ పాటించడం తదితర అంశాలపై చర్చించారు. ఈ చర్చల ప్రక్రియ ముగిసిన తరువాత దేశ ప్రజల నుద్దేశించి మాట్లాడిన మోడీ వివిధ అంశాలను ప్రస్తావించారు. పాకిస్తాన్ తనంతట తానుగా ఉగ్రవాద శిబిరాలను తుడిచిపెట్టాలని ఆయన అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఎటువంటి చర్యలు తీసుకోవడానికైనా, దాడులు చేయడానికి వెనకాడేది లేదని చెప్పారు. ఉగ్రవాద నిర్మూలన సమయంలో పాకిస్తాన్ న్యూక్లియర్ బ్లాక్‌మెయింలింగ్ పాల్పడితే సహించేది లేదని అన్నారు. టెర్రరిజం, చర్చలు రెండూ ఏకకాలంలో ఉండవని, ఉగ్రవాదం.. వాణిజ్యం, ఉగ్రవాదం%ఔ% నీటి పంపిణీ కూడా ఏకకాలంలో ఉండవని ప్రధాని అన్నారు.

## పాక్ సరిహద్దు నగరాలకు విమాన సర్వీసులు రద్దు

కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్నప్పటికీ, పాకిస్థాన్ తరచుగా దాడులకు పాల్పడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. జమ్ము కాశ్మీర్‌లోని సాంబా సెక్టార్‌లో సోమవారం డ్రోన్లు సంచరించినట్లు నివేదికలు వెల్లడించాయి. ఈ ఘటనతో సరిహద్దు ప్రాంతాల ప్రజల్లో మళ్లీ భయాందోళన మొదలైంది. ఈ పరిణామాల నేపథ్యంలో దేశీయ విమానయాన సంస్థలు అప్రమత్తం అయ్యాయి. పాకిస్థాన్‌తో సరిహద్దును పంచుకునే నగరాలపై విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఎయిర్ ఇండియా, ఇండిగో సంస్థలు ప్రకటించాయి. ఈ సందర్భంగా ఎయిర్ ఇండియా ఓ ప్రకటన విడుదల చేసింది. " ప్రస్తుత పరిణామాలు, ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని మే 13 మంగళవారం నాడు జమ్మూ, లేహ్, జోధ్‌పూర్, అమృత్‌సర్, భుజ్, జామ్‌నగర్, చండీగఢ్, రాజ్‌కోట్ నగరాలకు విమాన రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నాం. పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ, అవసరమైన అప్‌డేట్‌లను అందిస్తాం " అని పేర్కొంది.

## బుర్కినా ఫాసోలో జిహాదీ మూకల దాడులు..

బమాకో: ఉత్తర బుర్కినా ఫాసోలో జిహాదీ మూకలు మారణహోమం సృష్టించారు. పలు ప్రాంతాల్లో విచక్షణారహితంగా జరిపిన దాడిలో 100 మందికి పైగా మరణించారు. చనిపోయినవారిలో ఎక్కువ మంది సైనికులు, సహాయ కార్మికులు ఉన్నారని స్థానిక నివాసితులు తెలిపారు. సైనిక స్థావరం, డిజిబో పట్టణంతో సహా అనేక ప్రదేశాలపై దాడులు చేశారు. సహెల్ ప్రాంతంలో ఉన్న జమాత్ నస్ర్ అల్–ఇస్లాం వాల్–ముస్లిమిన్ లేదా %జేఎన్ఐఎం% అని పిలువబడే అల్–ఖైదాతో జతకట్టిన జిహాదీ మూకలు దాడులకు పాల్పడ్డారు. అనంతరం ఈ దాడులకు బాధ్యత తమదేనని ప్రకటించాయి. 23 మిలియన్ల మంది జనాభా కలిగిన బుర్కినా ఫాసో దేశ పాలనా సైనిక జుంటా ఆధ్వర్యంలో కొనసాగుతోంది. ఆఫ్రికాలోని సహెల్ ప్రాంతంలో భద్రతా సంక్షోభం కారణంగా జిహాదీ, అల్ ఖైదా తీవ్రవాదులతో తీవ్రంగా దెబ్బతిన్న దేశాలలో ఇది ఒకటి. హింసాత్మక తీవ్రవాదానికి ప్రపంచ హాట్ స్పాట్‌గా మారింది. 2022లో రెండు తిరుగుబాట్లకు దారితీసిన హింస ఫలితంగా బుర్కినా ఫాసోలో దాదాపు సగం ప్రాంతం కోల్పోయింది.

## చైనా, అమెరికా డీల్

### సుంకాలకు 90 రోజుల విరామం

జెనీవా : వాణిజ్య యుద్ధాన్ని నివారించడానికి ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనా పరస్పర సుంకాలను ప్రస్తుతానికి తగ్గించేందుకు అంగీకరించాయి. ఈ మేరకు జెనీవాలో జరిగిన వాణిజ్య చర్చలు ఫలప్రదమయ్యాయి. సుంకాల అమలును 90 రోజుల పాటు నిలిపివేస్తున్నామని రెండు దేశాలు సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశాయి. చైనా అధికారులతో చర్చల అనంతరం అమెరికా వాణిజ్య మంత్రి స్కాట్ బెస్సెంట్ విలేకర్లతో మాట్లాడుతూ, ప్రస్తుత టారిఫ్ రేట్లను గణనీయంగా తగ్గించాలని కూడా నిర్ణయించామని చెప్పారు. రెండు దేశాలు తమ సుంకాలను 115 శాతం మేర తగ్గిస్తాయని చెప్పారు. ఈ 90 రోజుల విరామ సమయంలో చైనా దిగుమతులపై సుంకాలను 145 శాతం నుండి 30 శాతానికి తగ్గించాలని అమెరికా నిర్ణయించింది. చైనా కూడా అమెరికా ఉత్పత్తులపై తాము విధించిన టారిఫ్‌లను 125 శాతం నుండి 10 శాతానికి తగ్గించేందుకు అంగీకరించింది. ఈ నిర్ణయాలు ఈ నెల 14వ తేదీ నుండి అమలులోకి వస్తాయి. '90 రోజుల విరామంపై మేము ఒక ఒప్పందానికి వచ్చాము. సుంకాల స్థాయిని గణనీయంగా తగ్గించాలని కూడా నిర్ణయించాము' అని బెస్సెంట్ పేర్కొన్నారు. చైనాతో చర్చలు నిర్మాణాత్మకంగా సాగాయని, రెండు దేశాలు తమ జాతీయ



ప్రయోజనాలను ప్రదర్శించాయని చెప్పారు. సంతులన వాణిజ్యంలో ఇరు పక్షాలకు ఆసక్తి వుందన్నారు. ఆ దిశగా అమెరికా ముందుకు సాగుతుందన్నారు. భవిష్యత్తులో ఉద్రిక్తతలు తలెత్తకుండా నివారించేందుకు అమెరికా, చైనాలు సమర్ధవంతమైన ప్రొటోకాల్స్‌ను ఏర్పాటు చేసుకున్నాయన్నారు. గత నెల 2వ తేదీ నుండి అమలు చేసిన టారిఫ్ యేతర ప్రతీకార చర్యలను కూడా నిలిపివేయాలని తాము భావిస్తున్నామని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

## అణుయుద్ధం ఆపా: ట్రంప్

వాషింగ్టన్ : భారత్–పాక్ నడుమ అణ్వాయుధ ఘర్షణను అపగలిగానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. లేకపోతే లక్షలాది మంది ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చేందని అభిప్రాయపడ్డారు. ఘర్షణ నిలిపివేస్తే ఇరుదేశాలతో భారీ ఎత్తున వాణిజ్యం నెరుపుతామని చెప్పినట్టు వెల్లడించారు. 'శనివారంనాడు నా పాలనాయంత్రాంగం అత్యవసర సంపూర్ణ కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం నెరిపింది. భారీ ఎత్తున అణ్వాయుధాలు కలిగిన ఇరు దేశాల



మధ్య భయంకరమైన వివాదానికి ముగింపుపలకగలిగాం. రెండు దేశాలు ఏ మాత్రం వెనక్కి తగ్గని రీతిలో ఘర్షణను నిలిపివేసే ఉద్దేశంతో లేని సమయంలో చొరవ తీసుకున్నాం. కొద్ది రోజులుగా ప్రపంచ వ్యాప్తంగా చరిత్రాత్మక సంఘటనలు చోటుచేసుకుంటాయి' అని ట్రంప్ వైట్‌హౌస్‌లో వ్యాఖ్యానించారు. భారత్, పాక్ నాయకత్వాలు చూపిన చొరవకు గర్విస్తున్నట్టు చెప్పారు. భారత్, పాక్‌లతో మున్ముందు పెద్ద ఎత్తున వాణిజ్య వ్యాపారాలు చేయాల్సి ఉందని, ఈ ఘర్షణను ఇంతటితో ఆపండి, పరస్పర చర్యలు నిలిపివేస్తేనే అవి జరుగతాయని, లేకపోతే వాణిజ్యం ఇరు దేశాలతో నిలిచిపోతుందని కూడా చెప్పినట్టు ట్రంప్ వివరించారు. ఇప్పటికే భారత్‌తో టారిఫ్‌లపై చర్చలు కొనసాగుతున్నాయని, త్వరలో పాక్‌తో జరుగుతాయని అన్నారు. ఒక రకంగా తాము అణ్వాయుధ ఘర్షణను ఆపగలిగామని పేర్కొన్నారు. లక్షలాది మంది ప్రాణాలు కోల్పోకుండా కాపాడగలిగినందుకు గర్విస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, విదేశాంగ మంత్రి మార్క్ రూబియోకు కృతజ్ఞతలు తెలిపారు.

## పార్లమెంట్ ప్రత్యేక సమావేశం

### వెంటనే నిర్వహించాలి

న్యూఢిల్లీ : కాల్పుల విరమణకు, దేశ భద్రతకు సంబంధించిన అంశాలు, ఆందోళనలను పరిష్కరించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని వెంటనే నిర్వహించాలని సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ ప్రధాని నరేంద్ర మోడీని కోరారు. ఈ మేరకు ఆయన ఒక లేఖ రాశారు. ఆ లేఖ పూర్తి పాఠం ఇలా వుంది. భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్త తలు తగ్గించడానికి, కాల్పుల విరమణ ప్రకటించడా నికి సంబంధించి



చోటు చేసుకున్న తాజా పరిణా మాల నేపథ్యంలో ఈ లేఖ రాస్తున్నాను. ఈ ప్రకటన మన దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు అలాగే అంతర్జాతీయ శాంతి కాముకులకు ఉపశమనం కలిగించింది. అయితే, ఇంకా అనేక ఆందోళనలు–ముఖ్యంగా, పహల్గాంలో ఉగ్ర దాడికి సంబంధించినవి అపరిష్కృతంగానే వున్నాయి. ఏప్రిల్ 22న అమాయకులైన పర్యాటకులపై జరిగిన హేయమైన దాడి మన దేశ ప్రజల మనస్సులను కదిలించివేసింది. అయినా, దేశవ్యాప్తంగా ప్రజలందరూ ప్రదర్శించిన సమైక్యతా భావం అత్యంత శక్తివంతమైన, అమూల్యమైన శక్తిగా నిలిచింది. ఈ సంఘీభావాన్ని ఉపయోగించుకుని దేశీయ, విదేశీ ఉగ్రవాదులను, వారి మద్దతు దారులను ఏకాకులను చేయాలి. అయితే, ఈ జాతీయ ఐక్యతా భావనను విద్వేషం, దూకుడుతో కూడిన జాతీయవాదం (జింగోయిజం) వంటి ప్రచారాలు దెబ్బతీయడం విచారకరం. అలాగే కొన్ని మీడియా సంస్థలు, శక్తులు సామాజిక మాధ్యమాల వేదికలపై పాల్పడే తప్పుడు సమాచార వ్యాప్తి కూడా ఆందోళనకరం. ఇటువంటి చర్యలు ప్రజల్లో తీవ్రమైన గందరగోళాన్ని, అశాంతిని కలిగిస్తాయి. దీనికితోడు, భారత్, పాక్‌ల మధ్య కాల్పుల విరమణకు సంబంధించి ఆయా దేశాల ప్రతినిధుల నుండి ఎలాంటి అధికారిక ప్రకటన కూడా రాకముందే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడం తీవ్రమైన ఆందోళనలు రేకెత్తిస్తోంది. తృతీయ పక్షం జోక్యాన్ని అనుమతించకుండా మన వివాదాలను ద్వైపాక్షికంగా పరిష్కరించుకోవాలన్నది మన దేశం ఆమోదించిన స్పష్టమైన విధానంగా వుంది. అందువల్ల, ఈ పరిస్థితికి మన ప్రభుత్వంలో ఉన్నతస్థాయి వర్గాల నుండి స్పష్టమైన, అధికారయుతమైన వివరణ రావాల్సిన అవసరం వుంది. ఈ పరిణామాల నేపథ్యంలో సిపిఎం ఫ్లోర్ లీడర్లు ఇప్పటికే అభ్యర్థించినట్లుగా పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వ వైఖరిని వివరించడంలో ప్రధానిగా మీరు కూడా ఈ సమావేశాలకు హాజరు కావాలని కోరుతున్నాం.' అని బేబీ పేర్కొన్నారు.

## 10 భారతీయ ఉపగ్రహాల పహారా



:

ఇస్రో : పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో దేశ సరిహద్దుల తీరప్రాంతాన్ని పర్యవేక్షించడానికి, రక్షించడానికి 10 భారతీయ ఉపగ్రహాలు 24 గంటలు నిర్విరామంగా పనిచేస్తున్నాయని ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. కీలకమైన నిఘా డేటాను అందించడం ద్వారా పౌరులను రక్షించడంలో ఉపగ్రహాలు వ్యూహాత్మక పాత్ర పోషిస్తాయని అన్నారు. మణిపూర్‌లోని ఇంఫాల్‌లో ఆదివారం జరిగిన సెంట్రల్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ 5వ స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్ ప్రసంగించారు. దేశభద్రతను కాపాడుకునేందుకు భారతదేశపు 7,000 కిలోమీటర్ల సముద్ర తీరం, ఉత్తర భూభాగాలపై నిరంతరం నిఘా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. మొత్తం ఉత్తర భాగాన్ని నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. శాటిలైట్లు, డ్రోన్ టెక్నాలజీ లేకుండా భారతదేశం పూర్తి భద్రతా కవరేజీని సాధించలేమని నారాయణన్ స్పష్టం చేశారు. భద్రతాపరమైన అంశాలతోపాటు ఇస్రో ఉపగ్రహాలు వ్యవసాయం, టెలీ–ఎడ్యుకేషన్, టెలీ–మెడిసిన్, వాతావరణ అంచనాలు, పర్యావరణ పర్యవేక్షణ, ఆహార భద్రత వంటి అనేక పౌర సేవల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన వివరించారు. ముఖ్యంగా విపత్తుల సమయంలో నష్టాన్ని గణనీయంగా తగ్గించడంలో ఉపగ్రహాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. గతంలో విపత్తుల వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోతే నేడు ఆ పరిస్థితి లేదని గుర్తుచేశారు. చంద్రయాన్–1 ద్వారా చంద్రుడిపై నీటి జాడలను కనుగొన్న తొలి దేశంగా భారత్ నిలిచిందని నారాయణన్ ప్రకటించారు. ఇప్పటివరకు 34 దేశాలకు చెందిన 433 ఉపగ్రహాలను భారత్ విజయవంతంగా ప్రయోగించిందని తెలిపారు.

## మే 18న ఇస్రో ఎర్త్ ఇమేజింగ్ శాటిలైట్ ప్రయోగం



పాకిస్థాన్‌తో ఇటీవల తలెత్తిన ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని దేశ సరిహద్దుల్లో నిఘా, జాతీయ భద్రతను పెంచేందుకు భారత్ కొత్త ఉపగ్రహ ప్రయోగానికి సన్నాహాలు చేస్తోంది. భారత అంతరిక్షపరిశోధన సంస్థ (ఇస్రో) పిఎస్ఎల్‌వి సి61మిషన్ ద్వారా ఇఒఎస్09 (రిసాట్ 1బి) రాడార్ ఇమేజింగ్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి ప్రవేశ పెట్టనుంది. అన్ని వాతావరణ పరిస్థితులకు అనువైన ఈ శాటిలైట్‌ను మే 18న తెల్లవారు జాము 5.59 గంటలకు శ్రీహరికోట లోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగించనున్నారు. ఈ ఉపగ్రహాన్ని ఎర్త్ అబ్జరేషన్ శాటిలైట్ (ఇవొఎస్09)గా పిలుస్తారు. ఈ ఉపగ్రహం అత్యాధునిక సిబ్యాండ్ ఎస్ఎఆర్ వ్యవస్థతో అమర్చబడి ఉంది. దేశ సరిహద్దులో రాత్రింబవళ్లు శత్రువుల కదలికలను ఓ కంట కనిపెడుతూ నిఘా సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తుంది. చొరబాట్లను గుర్తించి, ఉగ్రవాద నిరోధక చర్యలకు సహాయపడుతుంది. దేశ రక్షణ రంగానికి ఈ ప్రయోగం కీలక అడుగుగా భావిస్తున్నారు. వ్యవసాయం నుంచి అడవులు, నేల తేమ పర్యవేక్షణ, భూగర్భశాస్త్రం, వరద ప్రమాద హెచ్చరికల వరకు 24 గంటలూ పనిచేస్తూ చిత్రాలను అందిస్తుంది. ఈ ఉపగ్రహం బరువు 1710 కిలోల బరువు ఉంటుంది. అంతరిక్ష విభాగం ఆహ్వానం మేరకు ఈ ప్రయోగాన్ని వీక్షించడానికి దాదాపు 24 మంది ఎంపీలు వస్తున్నారు. ప్రయోగం తరువాత సాయంత్రం వీరంతా తిరుపతికి వెళ్తారు. అక్కడ ముఖ్యమైన సెన్సు అండ్ టెక్నాలజీ సంస్థను సందర్శిస్తారు. బాలకోట్ స్ట్రైక్ వంటి కార్యకలాపాల్లో ఉపయోగించే ప్రస్తుత రీసాట్ సిరీస్ ఉపగ్రహాల అధునాత వెర్షన్ రిసాట్ 1బి . ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో రిసాట్ 1 బి కీలక పాత్ర పోషిస్తుంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత కొద్ది రోజులకే ఈ ప్రయోగం జరుగుతుండడం గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకుంది.

## పుల్వామా దాడి మా పనే..

ఇస్లామాబాద్ : 2019 పుల్వామా దాడిలో తమ సైన్యం దాడి ఉన్నట్లు పాకిస్థాన్ ఇప్పటికి అంగీకరించింది. అప్పటి పుల్వామా దాడిలో 40 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు చనిపోయారు. ఈ ఘటనతో తమ సైన్యానికి ఎటువంటి సంబంధం లేదని ఇన్నేళ్లుగా పాకిస్థాన్ చెపుతూ వస్తోంది.

అయితే ఇప్పుడు మాట మార్చింది. ఆపరేషన్ సిందూర్ ఇతర పరిణామాల నేపథ్యంలో పాకిస్థాన్ వైమానిక దళ అధికారి , వైస్ మార్షల్ ఔరంగజేబు అహ్మద్ పుల్వామా ఘటనపై ఇటీవల స్పందించారు. ఇది సామాజిక మాధ్యమాల ద్వారా ఆదివారం సర్వత్రా వెలుగులోకి వచ్చింది. పుల్వామా దాడి పాకిస్థాన్ సైన్యపు వ్యూహాత్మక చర్య అని ఈ అధికారి వ్యాఖ్యానించారు. పుల్వామా దాడి తమ దేశ సైనిక వర్గాలు కనబర్చిన అత్యంత వ్యూహాత్మక తెలివితేటల ఫలితం అని పుల్వామా దాడిపై ఇన్నేళ్ల ఖండనను తోసిపుచ్చుతూ చెప్పారు. అహ్మద్ ఇప్పుడు పాకిస్థాన్ వైమానిక దళం (పిఎఎఫ్) పౌర సంబంధాల ఉన్నతాధికారి బాధ్యతల్లో కూడా ఉన్నారు. పహల్గాం ఉగ్రదాడుల దశలో ఇప్పుడు పాకిస్థాన్ ఉగ్ర చర్యల లోగుట్టు



ఇప్పుడు పుల్వామా దాడుల అంగీకారంతో తేటతెల్లం అయింది. చాలాకాలంగా పుల్వామా దాడుల సంగతి తమకు తెలియదని, ఈ ఘటనతో తమ దేశ సైన్యానికి ఎట్టి సంబంధం లేదని చాలాకాలంగా పాకిస్థాన్ బుకాయిస్తూ వచ్చింది. ఇటీవలి పహల్గాం ఉగ్రదాడులతో తమకు ఎటువంటి సంబంధం లేదని, పైగా భారత ప్రభుత్వం కశ్మీర్ పాలనలో వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఈ దాడి ని పాకిస్థాన్‌పై నెట్టడానికి యత్నిస్తోందని పాక్ చెపుతూ వస్తోంది. అయితే పహల్గాం కన్నా ఘోరమైన పుల్వామా దాడి పని తమదే అని పాకిస్థాన్ ఇప్పుడు బహిరంగంగా తెలియచేయడంతో ఉగ్ర చర్యల పని పాకిస్థాన్‌దే అనే విషయం స్పష్టం అవుతోందని భారత అధికార వర్గాలు తెలిపాయి.

## నర్సింగ్ సేవల్లో అసమానతలు డబ్ల్యుహెచ్ఒ నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ : తక్కువ, మధ్య తరగతి ఆదాయాలు కలిగిన దేశాలు నర్సులను గ్రాడ్యుయేట్ చేయడం, తమ ఆరోగ్య వ్యవస్థల్లో వారిని నియమించడం, నిలుపుకోవడంలో అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) తన తాజా నివేదికలో పేర్కొంది. మానసిక ఆరోగ్యం, కార్మిక సంక్షేమం అనేవి ఆందోళనకరంగా వున్నాయని పేర్కొంది. అలాగే అంతర్జాతీయంగా నర్సింగ్ నియామకాల్లో నెలకొన్న అసమానతల వల్ల కీలకమైన ఆరోగ్య సేవలపై తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా పలు ప్రాంతాలు, దేశాల్లో నర్సుల సేవల లభ్యత విషయంలో అసమాతనలు అలాగే కొనసాగుతున్నాయని పేర్కొంది. ఇటువంటి పరిస్థితుల్లో నర్సుల ఉద్యోగాలను సృష్టించడానికి, కొనసాగించడానికి దేశీయంగా పెట్టుబడులను పెంచాల్సి వుందని 'స్టేట్ ఆఫ్ ది వరల్డ్స్ నర్సింగ్ 2025' నివేదికలో పేర్కొంది. అధిక ఆదాయం కలిగిన దేశాలతో పోలిస్తే తక్కువ ఆదాయం కలిగిన దేశాల్లో చాలా వేగంగా నర్సు గ్రాడ్యుయేట్లు పెరుగుతున్నారని నివేదిక పేర్కొంది. చాలా దేశాల్లో జనాభా వేగంగా పెరగడం, ఉపాధి అవకాశాలు తగ్గడం వల్ల నర్సుల గ్రాడ్యుయేషన్ రేటులో కష్టపడి సాధించిన ప్రగతి మెరుగైన రీతిలో కనిపించడం లేదని నివేదిక పేర్కొంది. దీన్ని పరిష్కరించడానికి, దేశాలు ఉద్యోగాలను సృష్టించాలి, అప్పుడే గ్రాడ్యుయేట్లను ఆరోగ్య వ్యవస్థల్లోకి మిళితం చేయడానికి వీలు వుంటుందన్నారు. తద్వారా పని పరిస్థితులు కూడా మెరుగవుతాయన్నారు. ఇక అధిక ఆదాయ దేశాలు ఎక్కువ సంఖ్యలో రిటైరయ్యే నర్సుల పరిస్థితులను ఎదుర్కొనడానికి కూడా సిద్ధం కావాల్సి వుంటుంది. విదేశాల్లో శిక్షణ పొందిన నర్సులపై ఆధారపడడాన్ని కూడా సమీక్షించుకోవాల్సి వుంటుందని నివేదిక పేర్కొంది. ఏ దేశాల నుండి నర్సులను నియమించుకుంటున్నామో ఆ దేశాలతో ద్వైపాక్షిక ఒప్పందాలను బలోపేతం చేసుకోవాల్సి వుందని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడుగురు నర్సుల్లో ఒకరు, అధిక ఆదాయం కలిగిన దేశాల్లో 23శాతం మంది నర్సులు విదేశీ నర్సులే అయి వుంటున్నారని సర్వేలో వెల్లడైంది. అంటే అంతర్జాతీయ వలసలపై అధికంగా ఆధారపడుతున్నామని తేలింది. దీనికి విరుద్ధంగా ఎగువ మధ్య తరగతి ఆదాయ దేశాల్లో విదేశీ నర్సులు ఎనిమిది శాతం కాగా, తక్కువ మధ్య తరగతి ఆదాయ దేశాల్లో ఒక శాతంగా, తక్కువ ఆదాయ దేశాల్లో 3శాతంగా వున్నారని వెల్లడైంది.

# చక్కని ఆరోగ్యం



## వేసవిలో కొబ్బరి నీళ్లు తాగుతున్నారా..?

కొబ్బరి నీళ్లు చాలా ఆరోగ్యకరమైనవి కూడా. కొవ్వు తక్కువగా ఉంటుంది, కొలెస్ట్రాల్ ఉండదు. జీర్ణక్రియను మెరుగుపరచడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి కూడా ఇవి సహాయపడతాయి. వ్యాయామం తర్వాత లేదా వేసవిలో శరీరాన్ని చల్లబరచడానికి ఒక అద్భుతమైన పానీయం. కొబ్బరినీరు తాగడం వల్ల శరీరం హైడ్రేట్ అవుతుంది. కొబ్బరి నీళ్లు ఒక సహజసిద్ధమైన పానీయం. ఎలక్ట్రోలైట్లు, పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది, డీహైడ్రేషన్‌ను తగ్గిస్తుంది. కొబ్బరి నీళ్లు చాలా ఆరోగ్యకరమైనవి కూడా. కొవ్వు తక్కువగా ఉంటుంది, కొలెస్ట్రాల్ ఉండదు. జీర్ణక్రియను మెరుగుపరచడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి కూడా ఇవి సహాయపడతాయి. వ్యాయామం తర్వాత లేదా వేసవిలో శరీరాన్ని చల్లబరచడానికి ఒక అద్భుతమైన పానీయం. కొబ్బరి నీళ్లను సాంప్రదాయ వైద్యంలో కూడా ఉపయోగిస్తారు. కొబ్బరి నీళ్లలో తక్కువ కేలరీలు ఉంటాయి. కొబ్బరినీరు తాగడం వల్ల శరీరం హైడ్రేట్ అవుతుంది. రోజుకి రెండుసార్లు కొబ్బరి నీరు తాగడం వల్ల శరీరంలో రక్తపోటు కంట్రోల్‌లో ఉంటుంది. కొబ్బరినీళ్లలో ఉండే పొటాషియం రక్తపోటు నియంత్రిస్తుంది. కొబ్బరినీరు తాగడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. దీని వల్ల రక్తం గడ్డకట్టడం తగ్గుతుంది. గుండెపోటు ప్రమాదాలు తగ్గుతాయి. కొబ్బరిలో చక్కెర, కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. వీటి వల్ల బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. వేసవిలో కొబ్బరినీళ్లు తాగడం వలన జీవక్రియను కూడా పెంపొందించుకోవచ్చు. దీంతో శరీర అవయవాల పనితీరు మెరుగుపడుతుంది. కొబ్బరినీటిలో ఉండే పొటాషియం శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. వేసవి కాలంలో వడదెబ్బ, డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండాలంటే కొబ్బరి నీరు తప్పకుండా తాగాలి.

## జీలకర్రతో ఇన్ని లాభాలున్నాయా..?

ఒత్తిడిని తగ్గించుకోవడానికి జీలకర్ర బాగా పనిచేస్తుంది. జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. జీలకర్రను తీసుకుంటే ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు కూడా ఉండవు. జ్ఞాపకశక్తిని పెంచుకోవడానికి జీలకర్ర బాగా పనిచేస్తుంది. జీలకర్రని తీసుకుంటే మెదడు చురుకుగా పని చేయడమే కాకుండా మెదడు ఆరోగ్యం మెరుగుపడుతుంది. మన వంట గదిలో వుండే మసాలా దినుసులతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు దాగివున్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా జీలకర్ర వల్ల కలిగే ప్రయోజనాలు చాలా తక్కువ మందికి మాత్రమే తెలిసి ఉంటుంది. కానీ, బరువు తగ్గాలనుకుంటే జీలకర్ర బెస్ట్ రెమిడీగా పనిచేస్తుంది. జీలకర్రను తీసుకోవడం వల్ల అధిక బరువు సమస్య నుంచి సులువుగా బయటపడొచ్చు. షుగర్ ఉన్నవారు జీలకర్రని తీసుకుంటే



మంచిది. టైప్-2 డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. ఇన్సులిన్ స్థాయిలు నియంత్రిస్తాయి. రక్తంలో చక్కెర లెవెల్స్ అదుపులో ఉంచుకోవచ్చు. జీలకర్రలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది అజీర్ణం, గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు తొలగించడంలో సహాయపడుతుంది. మలబద్ధకం సమస్య నుంచి బయటపడడానికి జీలకర్ర బాగా పని చేస్తుంది. జీలకర్రను తీసుకోవడం వల్ల పేగు కండరాలు బలంగా మారతాయి. కొలెస్ట్రాల్ తగ్గించడానికి జీలకర్ర అద్భుతంగా పనిచేస్తుంది. జీలకర్రని తీసుకోవడం వల్ల ఒంట్లో ఉన్న కొలెస్ట్రాల్ కరిగి అధిక బరువు సమస్య నుంచి కూడా బయటపడడానికి అవుతుంది. ఒత్తిడిని తగ్గించుకోవడానికి జీలకర్ర బాగా పనిచేస్తుంది. జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. జీలకర్రను తీసుకుంటే ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు కూడా ఉండవు. జ్ఞాపకశక్తిని పెంచుకోవడానికి జీలకర్ర బాగా పనిచేస్తుంది. జీలకర్రని తీసుకుంటే మెదడు చురుకుగా పని చేయడమే కాకుండా మెదడు ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీలకర్ర నీరు మధుమేహ రోగులకు ఔషధం లాంటిదని అంటారు. జీలకర్ర నీరు రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులే కాకుండా ఊబకాయం ఉన్నవారు కూడా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. క్యాన్సర్ సమస్యని అడ్డుకోవడానికి జీలకర్ర బాగా పనిచేస్తుంది. లివర్ క్యాన్సర్, పెద్ద ప్రేగు క్యాన్సర్ వంటి వాటి నుంచి దూరంగా ఉంచుతుంది. మంచి నిద్రని పొందాలంటే జీలకర్రను తీసుకోవాలంటున్నారు నిపుణులు. ఇందులో ఉండే మెలటోనిన్ హాయిగా నిద్ర పట్టేటట్టు చూస్తుంది. దీంతో నిద్రలేమి సమస్య నుంచి సులువుగా బయటపడవచ్చు. జీలకర్రలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి.

## కివితో బోలెడన్నీ బెనిఫిట్స్..!

కివీ ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది పోషకాల గనిగా పిలుస్తారు. కివీ పండులో విటమిన్ సి, కె మరియు విటమిన్ ,పొటాషియం,ఫైబర్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. రెగ్యులర్‌గా కివీ పండు తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఈ పండు ప్రతి రోజూ



ఒకటి తినటం వల్ల ఊహించని ప్రయోజనాలు పొందుతారని నిపుణులు చెబుతున్నారు. కివీ పండులో విటమిన్ కె, కాల్షియం, మెగ్నీషియం కంటెంట్ సమృద్ధిగా ఉంటాయి. దీని వలన ఎముకలు బలంగా ఉంటాయి. కవీ పండ్లలో విటమిన్ సి కంటెంట్ అధికంగా ఉంటుంది. దీని వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది, ఇన్‌ఫెక్షన్ల నుండి పోరాడే శక్తి పెరుగుతుంది. పొటాషియం కంటెంట్ మరియు యాంటీ ఆక్సిడెంట్లు కివీ పండులో సమృద్ధిగా ఉంటాయి. దీన వలన రక్తపోటు నియంత్రణలో ఉంటుంది, గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. రోజుకు కనీసం 7 నుండి 8 గంటల నిద్ర ఎంతో అవసరం.

కివీ పండలో సెరటోనిన్ హార్మోన్ ఉంటుంది. దీని వలన మంచి నిద్ర కలుగుతుంది. విటమిన్ సి కంటెంట్, యాంటీ ఆక్సిడెంట్లు కివీ పండులో సమృద్ధిగా ఉంటాయి. దీని వలన చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి, శరీర కణాలను దెబ్బతినకుండా కాపాడటానికి సహాయపడుతుంది.

కివీ పండ్లలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. కివీ పండ్లలోని ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి కూడా మంచివి. కివీ పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది మరియు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కివిలో ఆక్టినిడిన్ అనే ఎంజైమ్ ఉంటుంది, ఇది ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుంది, జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. కివీ పండులో సెరోటోనిన్ అనే న్యూరోట్రాన్స్‌మిటర్ నిద్రను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం, కివీ పండు తినడం వల్ల నిద్ర నాణ్యత, నిద్ర వ్యవధి మెరుగుపడుతుంది.

## వేసవిలో ఈ డ్రింక్ తీసుకుంటే ఎన్ని లాభాలో ?

ప్రస్తుత రోజుల్లో ఆరోగ్యంపై ప్రజలలో విస్తృత అవగాహన పెరుగుతోంది. ప్రకృతి సిద్ధంగా లభించే ధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు వంటి పదార్థాలు శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. వాటిలో రాగి ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. రాగి నుంచి తయారయ్యే జావను ప్రతి రోజు తీసుకుంటే ఆరోగ్యానికి అనేక విధాలుగా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రాగిలో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్ వంటి ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల దృఢతను మెరుగుపరుస్తాయి. వయస్సు పెరిగే కొద్దీ ఎముకల బలహీనత పెరగడం సహజం. అలాంటి సందర్భాల్లో రాగి జావ తీసుకోవడం వల్ల ఎముకలు బలపడుతాయి. ఇది పిల్లల నుంచి వృద్ధుల వరకూ అందరికీ అనుకూలంగా ఉంటుంది. రాగిలో డైటరీ ఫైబర్ అధికంగా ఉ



ంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియ చక్కగా జరిగితే శరీరంలో శక్తి ఉత్సాహంగా ఉండటం సహజం. మలబద్ధకం వంటి సమస్యలు ఉన్నవారు రాగి జావ తాగడం వల్ల ఉపశమనం పొందుతారు. ఉదయాన్నే దీనిని తీసుకోవడం వల్ల రోజంతా జీర్ణక్రియ సవ్యంగా సాగుతుంది.రాగిలో సహజంగా గ్లూటెన్ ఉండదు. అందువల్ల సెలియక్ వ్యాధి ఉన్నవారికి ఇది చాలా మంచిది. గ్లూటెన్ ను జీర్ణించలేని వారు ఇతర ధాన్యాలను తీసుకోలేరు. అటువంటి వారికి రాగి అనుకూలమైన ఎంపికగా నిలుస్తుంది. ఇది పొట్టపై ఒత్తిడి తక్కువగా ఉండేలా చేస్తుంది.రాగిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. దీంతో రక్తంలో షుగర్ స్థాయిలు స్థిరంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు ఈ జావను తాగడం వల్ల బ్లడ్ షుగర్ నియంత్రణలో ఉంటుంది. తిన్న తర్వాత గ్లూకోజ్ ఉధృతి ఉండకుండా నెమ్మదిగా విడుదలవుతుంది. రాగిలో పాలీ ఫీనాల్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించి సెల్ డ్యామేజ్‌ను నివారిస్తాయి. అలాగే ఒత్తిడిని తగ్గించడంలో సహకరిస్తాయి. మనసుకు ప్రశాంతతను అందిస్తాయి. రాగి జావలో మెగ్నీషియం కూడా ప్రాధాన్యం కలిగి ఉంది. ఇది రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. అధిక రక్తపోటుతో బాధపడుతున్న వారు దీన్ని తాగితే ఆరోగ్య పరిరక్షణలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి కూడా ఇది మేలు చేస్తుంది. ప్రతి రోజు ఉదయాన్నే రాగి జావ తీసుకుంటే శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. ఎముకలు బలపడుతాయి, జీర్ణక్రియ మెరుగవుతుంది, రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. మధుమేహం ఉన్నవారికీ ఇది మంచిది. ఇది ప్రతి వయస్సులోని వారికీ ఆరోగ్యబలాన్ని ఇచ్చే శ్రేష్ఠమైన డ్రింక్.

## వీటిలో విటమిన్లు, ఖనిజాలు బోలెడు..!



వేరుశనగలు చిన్నవిగా కనిపించినా అవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇందులో పుష్కలంగా ఉండే ప్రోటీన్, మంచి కొవ్వులు, విటమిన్లు శరీరానికి కావలసిన శక్తినిస్తాయి. చలికాలంలో కూడా వేడి కోసం, బరువు నియంత్రణ కోసం వేరుశనగలు హెల్తీ స్నాక్ లా పని చేస్తాయి. మనం తినే వాటిలో వేరుశనగలు కూడా చాలా ముఖ్యమైనవి. ఇవి చిన్నగున్నాగానీ, మన బాడీకి కావాల్సిన పోషకాలన్నీ ఇందులో ఉంటాయి. ఊర్లల్లో అయితే ఇవి బాగా దొరికేవి. ఇప్పుడు సిటీలల్లో కూడా చాలా మంది వీటిని హెల్తీ స్నాక్ లా తింటున్నారు. అంతేకాదు ఇవి మన ఆరోగ్యానికి కూడా చాలా మంచివి.వేరుశనగల్లో ప్రోటీన్ బాగా ఉంటుంది. మంచి కొవ్వులు, పీచు పదార్థం, విటమిన్లు, మెగ్నీషియం, ఫాస్ఫరస్, జింక్ లాంటి ఖనిజాలు కూడా చాలా ఎక్కువ. ఇవన్నీ మన బాడీకి కావాల్సిన పోషకాలు. వీటి వల్ల మనకు మంచి ఎనర్జీ వస్తుంది. అంతేకాదు జబ్బులతో కూడా పోరాడే శక్తి పెరుగుతుంది. వేరుశనగల్లో మోనోశాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతాయి. ఈ కొవ్వుల వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె సంబంధిత వ్యాధుల ముప్పు తగ్గుతుంది. ఇది వయోవృద్ధులకే కాక యువతకు కూడా మంచిది. చలికాలంలో వేరుశనగలు తినడం ద్వారా శరీరం వెచ్చగా మారుతుంది. ఎందుకంటే వీటిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు శరీరంలో వేడిని ఉత్పత్తి చేస్తాయి. ఇలా వేడి ఉత్పత్తి కావడం వల్ల చలి నుంచి రక్షణ లభిస్తుంది. శరీరంపై చలికాల ప్రభావం తక్కువగా ఉంటుంది. వేరుశనగలలో ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల బరువు నియంత్రణలో సహాయపడుతాయి. ఎక్కువసేపు ఆకలి అనిపించకుండా చేస్తాయి. దీని వల్ల అనవసరమైన తిండిని నివారించవచ్చు. దీనివల్ల బరువు పెరగడం వంటి సమస్యలు తగ్గిపోతాయి. బరువు నియంత్రణ కోరుకునే వారికి ఇది ఉత్తమమైన ఆహారం. విటమిన్-ఇ, విటమిన్-బి6, నయాసిన్, ఫోలేట్ వంటి విటమిన్లు, మెగ్నీషియం, జింక్ లాంటి ఖనిజాలు వేరుశనగలలో ఉంటాయి. ఇవి చర్మానికి మంచిగా పని చేస్తాయి. నరాలు, ఎముకలు బలపడుతాయి. జీర్ణక్రియ కూడా మెరుగవుతుంది. రోజూ కొద్దిగా వేరుశనగలు తీసుకుంటే దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. శారీరక శ్రమ ఎక్కువగా ఉన్నప్పుడు లేదా పని బరువు ఎక్కువగా ఉన్నప్పుడు వేరుశనగలు తినడం శక్తిని అందిస్తుంది. మానసిక ఒత్తిడిని తట్టుకునేందుకు శక్తినిస్తాయి. వ్యాయామం చేసే వారికి ఇది మంచి శక్తివంతమైన ఆహారం. వేరుశనగలు చిన్నవి అయినా శరీరానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. ఇవి నిత్యం ఆహారంలో భాగం చేస్తే ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు.

## ఇది తాగితే శాశ్వత పరిష్కారం..!



ఎసిడిటీ సమస్య నుంచి బయిటపడేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే, ఎసిడిటీ సమస్య రాకుండా కొన్ని సింపుల్ టిప్స్ పాటిస్తే సరిపోతుందని నిపుణులు చెబుతున్నారు. దాంతో పాటు సమస్య తీవ్రంగా ఉన్నప్పుడు కూడా కొన్ని ఇంటి చిట్కాలు అద్భుత పరిష్కారం చూపుతాయని చెబుతున్నారు. మారిన జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల కారణంగా చాలా మంది ఎసిడిటీ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. ఎసిడిటీ సమస్య ఉంటే బ్లోటింగ్, గొంతులో నొప్పి, ఛాతీలో నొప్పి, మంట వంటి ఇబ్బందులు వేధిస్తుంటాయి. ఎసిడిటీ సమస్య నుంచి బయిటపడేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే, ఎసిడిటీ సమస్య రాకుండా కొన్ని సింపుల్ టిప్స్ పాటిస్తే సరిపోతుందని నిపుణులు చెబుతున్నారు. దాంతో పాటు సమస్య తీవ్రంగా ఉన్నప్పుడు కూడా కొన్ని ఇంటి చిట్కాలు అద్భుత పరిష్కారం చూపుతాయని చెబుతున్నారు. సబ్జా గింజలను రోజూ నీటిలో నానబెట్టి తాగితే అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజు సబ్జా విత్తనాల నీటిని తాగడం వల్ల ఎన్నో రకాల పొట్ట సమస్యలనుంచి ఉపశమనం పొందవచ్చు. సబ్జా గింజల నీటిని తాగడం వల్ల మలబద్ధకం సమస్య నుంచి కూడా సులభంగా విముక్తి కలుగుతుంది. అలాగే సబ్జా గింజల నీటిని తాగడం వల్ల వివిధ రకాల కారణాలవల్ల వస్తున్న అసిడిటీ సమస్యకి కూడా శాశ్వత పరిష్కారం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. సబ్జా గింజల్లో లభించే ఎన్నో రకాల అద్భుతమైన గుణాలు గ్యాస్టిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం అందిస్తాయి. ఒక గ్లాసు సబ్జా గింజల నీటిలో ఐరన్: 2.27 మి.గ్రా, మెగ్నీషియం: 31.55 మి.గ్రా, జింక్: 1.58 మి.గ్రా లభిస్తుంది. ఇదే కాకుండా సబ్జా గింజల నీటిని ఉదయాన్నే తాగితే శరీరానికి కాల్షియంతో పాటు కాల్షియం, భాస్వరం, మాంగనీస్, రాగి, పొటాషియం కూడా పుష్కలంగా లభిస్తాయి. నానబెట్టిన సబ్జా నీటిని తాగడం వల్ల శరీరానికి విటమిన్ సి, ఫోలెట్ (విటమిన్ B9), విటమిన్ ఇ, విటమిన్ కె, కొన్ని B విటమిన్లు అందుతాయి.




# సినిమా



## నయన్ దూకుడు తగ్గడానికి రీజన్ అతనేనా..?



కోలీవుడ్ లేడీ సూపర్ స్టార్ నయనతార ఈమధ్య కాస్త దూకుడు తగ్గించిందని చెప్పొచ్చు. బాలీవుడ్ లో జవాన్ సినిమా చేసి సూపర్ హిట్ అందుకున్న నయనతార కోలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తుంది. ఐతే ఎందుకో అమ్మడు ఇదివరకు అంత దూకుడు చూపించలేక పోతుంది. అంతేకాదు స్టార్ సినిమా ఆఫర్లు కూడా చాలా తగ్గిపోయాయి. ఇదివరకు అక్కడ టాప్ స్టార్స్ ఒకరు కాకపోతే మరొకరు నయనతారతో సినిమాలు చేస్తుంటారు.

ఆమె డేట్స్ అడ్జెస్ట్ కాకపోయినా సరే టైం ఇచ్చి మరీ ఆమెను తీసుకునే వారు. కానీ ఇప్పుడు పరిస్థితి చూస్తే అలా లేదు. నయనతారకు అవకాశాలు రాకపోవడం వెనక రీజన్ ఆమె ధనుష్ తో పడిన గొడవే అన్న టాక్ ఉంది. నయనతార పెళ్లి డాక్యుమెంటరీ పై ధనుష్ కేసు వేయడంపై తిరిగి నయన్ కూడా అదే రేంజ్ లో ఎటాకింగ్ కి దిగింది.ఐతే ఇక్కడ తప్పు ఎవరిది అన్నది పక్కన పెడితే నయన్ ధనుష్ మధ్య ఉన్న దూరం ఆడియన్స్ కు తెలిసింది. ఈ క్రమంలో ధనుష్ వల్ల నయనతారకు అవకాశాలు రాకుండా అవుతున్నాయి. కారణం అతనా కాదా అన్నది పక్కన పెడితే ధనుష్ తో నయన్ గొడవ ఆమె కెరీర్ మీద ఎఫెక్ట్ పడేలా చేసిందని చెప్పొచ్చు. ధనుష్ తో నయనతార కూడా కలిసి నటించింది. వాళ్లిద్దరు కలిసి నటించినప్పుడు ఎలాంటి గొడవలు లేవు.ఎప్పుడైతే ధనుష్ నిర్మాణంలో చేసిన నాన్ రౌడీ ధాన్ సినిమా క్లిప్ ని తన డాక్యుమెంటరీలో వాడిందో అప్పటి నుంచి ఆమెకు ధనుష్ తో దూరం పెరిగింది. ఇద్దరు ఎదురుపడ్డా పలకరించుకోలేనంతగా పరిస్థితులు వచ్చాయి. ఇలా స్టార్ హీరో స్టార్ హీరోయిన్ ఫైట్ పరిశ్రమకు మంచిది కాదని తెలిసినా కూడా వాళ్లు దాన్ని కొనసాగిస్తున్నారు.ఇక ఇదే దారిలో నయనతారకు రావాల్సిన అవకాశాలు కూడా కొన్ని మిస్ అవుతున్నట్టు తెలుస్తున్నాయి. మరి నయనతార ధనుష్ మధ్య ఈ డిస్టన్స్ ని ఎవరు దగ్గర చేస్తారన్నది చూడాలి. ఎవరికి వారు తమ సినిమాలు చేస్తూ ఉన్నా కూడా నయనతార కెరీర్ లో స్పీడ్ తగ్గిందన్నది మాత్రం ప్రత్యక్షంగా కనిపిస్తుంది.

జినాల్ జోషి ఒక ఫ్రేమ్ కోసం చాలా గ్లామ్



ఆకాంక్ష సింగ్ ఒక ఫ్యాషన్ ట్రెండ్ సెట్టర్ కూడా అయిన బహుముఖ నటి

## చరణ్, తారక్, ప్రభాస్ లా మహేష్ శ్రమించలేదా?



బాహుబలి సమయంలో ప్రభాస్, రానాలు సినిమా ప్రారంభానికి ముందు ఎలా సన్నధం అయ్యారో తెలిసిందే. ప్రభాస్ డ్యూయెల్ రోల్స్ పోషించాల్సి రావడంతో ఒక పాత్రకు బరువు పెరగడం..మరో పాత్రకు బరువు తగ్గడం జరిగింది. ప్రభాస్ బాడీలో ఈ మార్పు స్పష్టంగా కనిపించింది. అమరేంద్ర బాహుబలిలో కనిపిచండం కోసం భారీ దేహం... మహేంద్ర బాహుబలిలో కనిపించడం కోసం మరోలా శరీరంలో మార్పులు తీసుకురావాల్సి వచ్చింది. అందుకోసం ప్రభాస్ ఎంతో కష్టపడ్డాడు. ఒకకొన దశలో అనారోగ్యానికి గురయ్యాడు. భల్లాల దేవ పాత్ర కోసం రానా కూడా అంతే శ్రమించాల్సి వచ్చింది. భారీ దేహంతో కూడిన శరీరం కోసం తీసుకునే ఆహారంలో మార్పులు, కసరత్తులు చేసే సమయంలో మార్పులు ఇలా ఎన్నో చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత %-%ఆర్ ఆర్ ఆర్%-% సినిమా కోసం రామ్ చరణ్, ఎన్టీఆర్ కూడా అంతే శ్రమిం చారు. బ్రిటీష్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో చరణ్ భారీ దేహం...సిక్స్ ప్యాక్ లుక్ ఆ ట్రాన్స్ పర్మేషన్ చూసే స్టన్ అయ్యారంతా. ప్రభాస్ కష్టమంతా అందులో కనిపించింది. అలాగే ఎన్టీఆర్ కొమారం భీమ్ రోల్ కోసం అంతకు మించి శ్రమించాడు. బరువు మరింతగా తగ్గి సిక్స్ ప్యాక్ లంగోటా లుక్ చూడొచ్చు. అడవి బిడ్డగా తారక్ ఎంతో శ్రమించాడు.

రాజమౌళితో సినిమా అంటే హీరో ఇలా తయారవ్వాల్సి ఉంటుంది. మహేష్ రాజమౌళి సినిమా విషయం బయటకు వచ్చినప్పుడు ఎన్టీఆర్ చేస్తున్నావ్ గా? జక్కన్న తో! సినిమా అంటే ఎలా ఉంటుందోనని ఓ షోలో ఆటపట్టించాడు. మరి మహేష్ అలా రెడీ అయ్యాడా? మిల్క్ బోయ్ ని జక్కన్న అంతగా కష్టపెట్టాడా? అంటే అదెక్కడా కనిపించడం లేదు. లుక్ పరంగా మహేష్ బాడీలో ఎలాంటి కొత్త మార్పులు రాలేదు. %-%గుంటూరు కారం%-% టైమ్ లో ఉన్న వెయిట్ లోనే కొనసాగుతున్నారు. వచ్చిన మార్పు ఏదైనా ఉంది? అంటే అది కేవలం ఒక్క హెయిర్ స్టైల్లో మాత్రమే. అంతకు మించి ఒక్క ఛేంజ్ కూడా మహేష్ లో రాలేదు.

విదేశాల్లో...ఆఫ్రికన్ అడవుల్లో ట్రైనింగ్ తీసుకున్నాడని ప్రచారం జరిగింది. కానీ అలా ట్రైనింగ్ తీసు కుంటే శరీరంలో కొన్ని మార్పులు కనిపిస్తాయి. స్కిన్ టోన్ మారుతుంది. ముఖంలో మార్పులొస్తాయి. కానీ అవెక్కడా మహేష్ లో కనిపించలేదు. దీంతో రాజమౌళి మహేష్ని పెద్దగా కష్టపెట్టినట్లు ఎక్కడా కనిపిం చడం లేదనే టాపిక్ మొదలైంది. మేకోవర్ టార్గెట్ లేకుండానే మహేష్ బరిలోకి దిగడంటున్నారు.

# పాక్ ఆక్రమిత కాశ్మీర్‌పై ట్రంప్‌నకు షాక్ ఇచ్చిన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ :** ఆక్రమిత కాశ్మీర్‌పై ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు పాక్ ఆక్రమిత కాశ్మీర్ అంశంపై మధ్యవర్తులు అవసరం లేదని ప్రధాని తేల్చి చెప్పారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను భారత్‌కు అప్పగించడం మినహా పాకిస్థాన్‌కు మరో మార్గం లేదని ఆయన అన్నారు. కాశ్మీర్ అంశం పరిష్కరించు కునేందుకు తాము మధ్యవర్తిత్వం వహిస్తామని అమెరికా చెప్పిన వేళ ప్రధాని వ్యాఖ్యలు ఒక్కసారిగా హీటెక్కించాయి. కాశ్మీర్ విషయంలో భారత్ వైఖరి ఎప్పుడూ ఒక్కటేనని మోదీ కుండ బద్దలు కొట్టారు. కాశ్మీర్ విషయంలో ఇంతకు మించి మాట్లాడేదేమీ లేదని సుస్పష్టం చేశారు. ఉగ్రవాదులను అప్పగించే విషయంపై పాక్ మాట్లాడితే.. మేమూ మాట్లాడు తామని ప్రధాని మోదీ చెప్పారు. ఇక త్రివిధ దళాల అధిపతులకు మోదీ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగిసిపోలేదని అన్నారు. పాక్ దాడులకు దిగితే, భారత్ సైతం ఎదురుదాడి చేస్తుందని ప్రధాని మోదీ హెచ్చరించారు. పాక్ కాల్పులకు దిగితే గట్టిగా బదులివ్వండంటూ త్రివిధ దళాల అధిపతులకు ప్రధాని మోదీ సూచించారు. అటు నుంచి తుపాకీ గుళ్ల వస్తే భారత్ నుంచి మిస్సైల్స్ ప్రయోగించాలని తెలిపారు. ఆపరేషన్ సింధూర్‌తో ప్రపంచానికి కొత్త సందేశం పంపామన్నారు. ఉగ్ర శిబిరాల సహా హెడ్ క్వార్టర్స్‌ను ధ్వంసం చేశామని చెప్పారు. వైమానిక దాడుల తర్వాత పాకిస్థాన్ చేతులెత్తేసిందని ఆయన పేర్కొన్నారు. సింధూ జలాల ఒప్పందాన్ని సీమాంతర ఉగ్రవాదంతో ముడిపెట్టామని.. ఉగ్రదాడులు ఆగే వరకు ఒప్పందం నిలుపుదలలోనే ఉంటుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మరోవైపు భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన కొన్ని గంటలకే ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఆదివారం అత్యున్నత స్థాయి సమావేశం జరిగింది. ప్రధాని మోదీ నివాసంలో జరిగిన ఈ భేటీకి త్రివిధ దళాల అధిపతులు, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తోపాటు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్ జయశంకర్ హాజరయ్యారు. అత్యున్నత స్థాయి అధికారులతో జరిగిన ఈ సమావేశంలో ప్రధాని మోదీ పైవిధంగా స్పందించారు. ఇక వరుసగా నాలుగు రోజులు పాటు పాకిస్థాన్ క్షిపణులు, డ్రోనులతో



భారత్‌పై దాడులకు తెగబడింది. వీటిని భారత్ తిప్పికొట్టింది. ఇంతలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణను ఆయన ప్రకటించారు. ఆ తర్వాత భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కాల్పులు విరమణను ఇరు దేశాలు పాటిస్తున్నాయంటూ ఆయన కీలక ప్రకటన చేశారు. అయితే ఈ ప్రకటన చేసిన కొన్ని గంటలకే పాకిస్థాన్ తన తెంపరితనాన్ని మరోసారి చాటింది. భారత్ సరిహద్దు భూభాగంలోకి కాల్పులు జరిపింది. వీటిని భారత్ సైన్యం తిప్పికొంది. ఇలాంటి పరిస్థితులు నెలకొన్న వేళ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ. పార్లమెంట్ ఉభయ సభల సమావేశాలు ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఇదే అంశంపై ఇప్పటికే ప్రధాని మోదీకి ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే సైతం లేఖ రాసిన విషయం విధితమే.

ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది మరణించారు. దీంతో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అలాగే పాకిస్థాన్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా స్పందించింది. ఆ క్రమంలో భారత్‌కు వ్యతిరేకంగా కీలక నిర్ణయాలు తీసుకుంది. దీంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు ఉప్పు నిప్పుగా మారాయి.

అలాంటి వేళ పాకిస్థాన్‌తో పాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాదులే లక్ష్యంగా దాడులు నిర్వహించింది. దీనికి ఆపరేషన్ సిందూర్ అని భారత్ పేరు పెట్టింది. ఈ దాడి తర్వాత భారత్‌లోని సరిహద్దు వెంబడి ఉన్న రాష్ట్రాలపైకి పాకిస్థాన్ క్షిపణులు, డ్రోనులతో దాడులకు తెగబడింది. వాటిని భారత్ తిప్పి కొట్టింది. ఈ నేపథ్యంలో ఇరుదేశాల మధ్య యుద్ధం తప్పదన్నట్లుగా పరిస్థితులు వేడెక్కాయి. అలాంటి వేళ అమెరికా జోక్యం చేసుకొని ఈ రెండు దేశాల కాల్పుల విరమణ పాటిస్తాయని స్పష్టం చేసింది.

# యూపీలో డిఫెన్స్ కారిడార్


**లక్నో :** భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, భారత్ తన సైనిక సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగు వేసింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో, యూపీ డిఫెన్స్ కారిడార్‌లోని ఆరు నోడ్‌ల లో ఒకటిగా, బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి తయారీ యూనిట్‌ను స్థాపించింది. రూ.300 కోట్ల పెట్టుబ డితో నిర్మితమైన ఈ యూనిట్ ప్రారంభమైంది. బ్రహ్మోస్ ఏరోస్పేస్ నేతృత్వంలో ఏర్పాటైన ఈ యూనిట్, రక్షణ రంగంలో స్వావలంబనను సాధించాలన్న భారత్ లక్ష్యానికి ఒక సంచలనాత్మక ముందడుగుగా పరిగణించ బడుతోంది. లక్నోలోని ఈ బ్రహ్మోస్ తయారీ యూనిట్ నిర్మాణం కేవలం 3.5 సంవత్సరాల వ్యవధిలో పూర్తయింది. ఇది రాష్ట్ర ప్రభుత్వం, బ్రహ్మోస్ ఏరోస్పేస్ సమర్థతను ప్రదర్శిస్తుంది. డిసెంబర్ 2021లో ఉత్తరప్రదేశ్ ఎక్స్‌ప్రెస్‌వేస్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ ప్రాజెక్ట్ కోసం 80 హెక్టార్ల భూమిని ఉచితంగా కేటాయించింది. శ్రీహరి ప్రతాప్ షాహి ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌ను నిశితంగా పర్యవేక్షించి, రికార్డు సమయంలో పూర్తి చేసింది. ఈ యూనిట్ బ్రహ్మోస్ క్షిపణులతో పాటు ఇతర రక్షణ పరికరాల ఉత్పత్తికి కూడా వేదికగా మారనుంది, లక్నోను రక్షణ తయారీ రంగంలో కొత్త గుర్తింపును సాధించే కేంద్రంగా నిలిపే అవకాశం ఉంది. బ్రహ్మోస్ క్షిపణి భారత్ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ రష్యాకు చెందిన ఔఖూ మాషినోస్ట్రోయెని సంయుక్త సహకారంతో రూపొందిన అత్యంత శక్తివంతమైన సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి. ఈ జాయింట్ వెంచర్‌లో భారత్ 50.5%, రష్యా 49.5% వాటాను కలిగి ఉంది, ఇది భారత ప్రభుత్వం విదేశీ ప్రభుత్వంతో చేపట్టిన తొలి రక్షణ సహకార సంస్థగా నిలిచింది. 'బ్రహ్మోస్' పేరు భారత్ యొక్క బ్రహ్మపుత్ర నది (బలం), రష్యా మోస్క్వా నది (శాంతి) నుంచి ఉద్భవించింది. 290?400 కిలోమీటర్ల పరిధి, మ్యాక్ 2.8 వేగం, 200?300 కిలోల వార్‌హెడ్‌తో, బ్రహ్మోస్ శత్రు రక్షణ



వ్యవస్థలను ఛేదించగల సామర్థ్యంతో ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన క్షిపణులలో ఒకటిగా పరిగణించబడుతుంది. భారత్?పాకిస్థాన్ సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో, లక్నోలో బ్రహ్మోస్ యూనిట్ స్థాపన భారత్ జాతీయ భద్రతను బలోపేతం చేసే కీలక చర్యగా పరిగణించబడుతోంది. ఈ యూనిట్ బ్రహ్మోస్ క్షిపణుల ఉత్పత్తిని వేగవంతం చేయడం ద్వారా భారత సైన్యం యొక్క సన్నద్ధతను మరింత పటిష్ఠం చేస్తుంది. అదనంగా, ఈ ప్రాజెక్ట్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధికి ఊతం ఇస్తుంది. ఈ యూనిట్ సుమారు 500 మంది ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులకు ప్రత్యక్ష ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది, అలాగే వేలాది నైపుణ్యం కలిగిన, సాధారణ కార్మికులకు పరోక్ష ఉపాధిని అందిస్తుంది. ఈ ప్రాజెక్ట్ యూపీలో ఏరోస్పేస్ పరిశ్రమను అభివృద్ధి చేయడానికి, ఆధునిక తయారీ సాంకేతికతలను రాష్ట్రంలోకి తీసుకురావడానికి దోహదపడుతుందని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. లక్నోలోని బ్రహ్మోస్ యూనిట్ ఉత్తరప్రదేశ్‌లో అధునాతన రక్షణ తయారీ రంగంలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ యూనిట్ రాష్ట్రంలో ఏరోస్పేస్, రక్షణ పరిశ్రమలకు కొత్త ఊపును అందిస్తుంది. స్థానిక సంస్థలకు సాంకేతిక అభివృద్ధి, వ్యాపార అవకాశాలను సృష్టిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా యూపీ డిఫెన్స్ కారిడార్ భారత్ యొక్క రక్షణ తయారీ రంగంలో కీలక కేంద్రంగా రూపొందుతోంది, ఇది జాతీయ భద్రత, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది. అదనంగా, ఈ యూనిట్ భవిష్యత్తులో ఇతర రక్షణ పరికరాల ఉత్పత్తిని కూడా చేపట్టే అవకాశం ఉంది, ఇది రాష్ట్రాన్ని రక్షణ ఆవిష్కరణల కేంద్రంగా మార్చవచ్చు.

# గతకొన్నేళ్లుగా ఉగ్రవాదం తీరులో మార్పు వచ్చింది

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతంగా చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ త్రివిధ దళాలు మీడియా సమావేశం నిర్వహించి ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఉగ్రవాదుల స్వభావం మారిపోయిందని ఈ సందర్భంగా లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ అన్నారు. 'గత కొన్నేళ్లుగా ఉగ్రవాదం తీరులో మార్పు వచ్చింది. ఉగ్రవాదులు తమ స్వభావాన్ని మార్చుకున్నారు. అమాయకులను లక్ష్యంగా చేసుకుంటు న్నారు. పర్యాటకులు, భక్తులు, యాత్రికులే లక్ష్యంగా దాడులు చేస్తున్నారు' అని రాజీవ్ ఘాయ్ పేర్కొన్నారు. ఆ సమావేశంలో లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ మాట్లాడుతూ ఓ క్రికెట్ స్టోరీ చెప్పారు. మన ఎయిర్ ఫీల్డ్‌లను, లాజిస్టిక్స్‌ను టార్గెట్ చేయడం చాలా కఠినమైన అంశమన్నారు. ఆ అంశాన్ని ఆయన వివరిస్తూ ఓ క్రికెట్ సంఘటన గుర్తు చేశారు. అయితే ఇవాళ క్రికెటర్ విరాట్ కోహ్లీ టెస్టుల నుంచి రిటైర్ అయ్యారని, అతను తనకు ఫేవరేట్ క్రికెటర్ అని తెలిపారు. ఇక 1970 దశకంలో యాషెస్ సిరీస్ ఒకటి జరిగిందని, ఆస్ట్రేలియాకు చెందిన ఇద్దరు బౌలర్లు ఇంగ్లండ్ బ్యాటర్లను



ముచ్చమటలు పట్టించారన్నారు. ఇంగ్లండ్ బ్యాటింగ్ లైనప్‌ను ఆస్ట్రేలియా బౌలర్లు జెఫ్ థాంప్సన్, డెన్నిస్ లిల్లీలు కూల్చేశారన్నారు. ఆ సమయంలో ఆస్ట్రేలియాలో ఓ నానుడి వచ్చిందని, యాషెస్ టు యాసెస్, డస్ట్ టు డస్ట్, ఇఫ్ థామో డోంట్ గెట్ యా, లిల్లీ మస్ట్ అన్న ప్రావర్బ్ పుట్టింద న్నారు. అంటే ఒకవేళ జెఫ్ థాంప్సన్‌ను తప్పించుకున్నా.. డెన్నిస్ లిల్లీకి బ్యాటర్ చిక్కాల్సిందే అన్న రీతిలో ఆ స్టేట్మెంట్ ఉంది. ఈ అంశాన్ని పరిశీలిస్తే, నేను చెప్పేది మీకు అర్థం అవుతుందని, ఒకవేళ అన్ని పొరలు దాటినా.. ఈ వ్యవస్థలోని ఏదో ఒక దగ్గర గట్టి ప్రతిఘటన తప్పదని పాకిస్థాన్‌కు తనదైన స్టయిల్‌లో ఘాయ్ హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ గురించి ఇవాళ త్రివిధ దళాలు మీడియా సమావేశం నిర్వహించాయి. మూడు దళాలకు చెందిన డీజీఎంవోలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్రవాద మౌళిక సదుపాయాలు, ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ఫైట్ చేసినట్లు తెలిపారు. ఉగ్రవాదులను టార్గెట్ చేసిన సమయంలో పాకిస్థాన్ మిలిటరీ జోక్యం చేసుకున్నదని, ఉగ్రవాదులకు అనుకూలంగా వ్యతిరేకించిందని, అందుకే తాము రెస్పాండ్ అయినట్లు వారు వివరించారు.

## కరాచీలోని క్షిపణి స్థావరంపై భారత్ దాడి




**న్యూఢిల్లీ:** పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో చేపట్టిన సైనిక దాడిలో పాకిస్థాన్‌కు భారత్ చుక్కలు చూపించింది. సరిహద్దులో ఉద్రిక్తతలు పెంచిన ఆ దేశానికి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (ఐఏఎఫ్) ధీటుగా బదులిచ్చింది. కరాచీ సమీపంలోని కీలకమైన సైనిక స్థావరం మాలిర్ కంటోన్మెంట్‌పై దాడి చేసింది. అక్కడున్న సర్ఫేస్ టు ఎయిర్ క్షిపణి స్థావరానికి నష్టం కలిగించింది.

కాగా, సోమవారం త్రివిధ దళాధికారుల మీడియా సమావేశం సందర్భంగా ఎయిర్ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్, ఎయిర్ మార్షల్ కేకే భారతి దీనిని ధృవీకరించారు. పాకిస్థాన్ డ్రోన్, యూఏవీ దాడులకు ప్రతిస్పందనగా ఆ దేశ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపారు. 'మా వైమానిక రక్షణ సంసిద్ధత సైనిక స్థావరాలకు లేదా పౌరులకు భూమిపై ఎలాంటి నష్టం జరుగకుండా చూసుకున్నది. అయితే, శత్రువు మరోసారి బలప్రదర్శనకు దిగాడు. పోరాటం కోరుకున్నాడు. దానికి మేం సిద్ధంగా ఉన్నాం. కచ్చితమైన ప్రతిస్పందనలో మరోసారి అతడి (పాకిస్థాన్) సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నాం. మాలిర్ కంటోన్మెంట్‌లోని ఎస్ఏఎం (సర్ఫేస్–టు–ఎయిర్ క్షిపణి) స్థావరం కూడా ఇందులో ఉన్నది' అని మీడియాకు వెల్లడించారు. భారత వైమానిక దాడుల్లో పాకిస్థాన్‌లోని సర్గోధా, రహీం యార్ ఖాన్, చక్లాలాలోని నూర్ ఖాన్, సుక్కూర్, భోలారి, జకోబాబాద్ వైమానిక స్థావరాలకు గణనీయంగా నష్టం జరిగిందని ఆధారాలతో సహా ఆయన వివరించారు.

## రష్యా మరో ఆఫర్.. భారత్‌కు ఎస్-500



ఇంటర్నెట్ డెస్క్: భారత గగనతల రక్షణ వ్యవస్థకు ఎస్–400 సిస్టమ్ కీలకంగా మారింది. పాక్ ప్రయోగించిన మిసైళ్లు, మొదలు అనేక గగనతల దాడులను ఎస్–400 సమర్థవంతంగా తిప్పికొట్టింది. అయితే, ఇంతకు మించిన సామర్థ్యం గల ఎస్–500 క్షిపణి విధ్వంసక వ్యవస్థను కూడా అందించేందుకు రష్యా ఆఫర్ చేసినట్టు తెలుస్తోంది. దేశీయంగా వీటిని తయారు చేద్దామని ప్రతిపాదించినట్టు సమాచారం.

**ఏమిటీ ఎస్–500**

ఎస్–400 కంటే ఎక్కువ సామర్థ్యంతో ఎస్–500ను రూపొందించారు.. నిపుణులు చెప్పేదాని ప్రకారం, బహుళ దశలు కలిగిన ఈ వ్యవస్థ శత్రుదేశ అస్త్రాలను ధ్వంసం చేయగలదు. అటు అంతరిక్షంలోని టార్గెట్స్ కూడా ధ్వంసం చేయగలదు. భూవాతావరణంలో వచ్చే దాదాపు అన్ని రకాల టార్గెట్స్‌ను నాశనం చేయగలిగే సామర్థ్యం దీని సొంతం. ఫైటర్‌జెట్స్, క్రూయిజ్ మిసైల్స్, హైపర్‌సానిక్ మిసైల్స్, శత్రుదేశ నిఘా శాటిలైట్స్‌ను కూడా తుత్తునియలు చేయగలదు. భూఉపరితలం నుంచి 200 కిలోమీటర్ల పైన ఉన్న టార్గెట్స్‌ను కూడా నాశనం చేయగలిగే సామర్థ్యం దీని సొంతం. మొత్తం 600 కిలోమీటర్ల పరిధిలోని శత్రుదేశ మిసైళ్లు మొదలు విమానాల వరకూ ఏవీ దీని ధాటి ముందు నిలువలేవు. మాక్ 20 వేగంతో వస్తున్న 10 టార్గెట్స్‌ను ఏకకాలంలో ధ్వంసం చేయగల సత్తా దీనికి ఉంది. ఎస్–500ను అల్మాజ్ ఆంటే సంస్థ డిజైన్ చేసింది. 2021లో దీన్ని రష్యా అంతరిక్ష భద్రతా దళంలో ప్రవేశపెట్టారు. దీనికి సంబంధించిన తొలి రెజిమెంట్ ఇప్పటికే అందుబాటులో ఉంది. ఒక వేళ ఈ వ్యవస్థ అందుబాటులోకి వస్తే భారత్ దీన్ని సరిహద్దు రాష్ట్రాలైన పంజాబ్, రాజస్థాన్, ఈశాన్య రాష్ట్రాలు, లద్దాఖ్ అరుణాచల్ ప్రదేశ్‌లతో పాటు తీర ప్రాంతాలై ముంబై, చెన్నై, వైజాగ్ నగరాలకు రక్షణగా మోహరించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. చైనా, పాక్ దాడులను తిప్పి కొట్టేందుకు వీలుగా వీటి మోహరింపు ఉంటుందని చెబుతున్నారు.

## భారత్‌కు మద్దతుగా బెలుచిస్తాన్ ఆర్మీ

**ఇస్లామాబాద్ :** భారత్ పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది.. సోమవారం ఇరు దేశాల మధ్య చర్చలు జరగనున్నాయి. ఈ క్రమంలో బలూచ్ లిబరేషన్ ఆర్మీ కీలక ప్రకటన చేసింది. భారత్‌కు మద్దతు ప్రకటించిన బలూచ్ లిబరేషన్ ఆర్మీ .. పాకిస్తాన్ పై దాడి చేయాలని విజ్ఞప్తి చేసింది. పశ్చిమ సరిహద్దు నుండి మద్దతు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపింది. పాక్‌పై భారత్ నిర్ణయాత్మక చర్య తీసుకుంటే.. పాక్‌పై దాడి చేస్తామని పేర్కొంది.. భారత్ చర్యను మేం స్వాగతిస్తున్నామని.. భారత్‌కు సైనిక శక్తిగా నిలుస్తామని ప్రకటించింది.. పాక్‌ను ఉగ్రవాద దేశంగా గుర్తించాలంటూ కోరింది. పాకిస్తాన్ సైన్యంతో యుద్ధం చేస్తున్న బలూచ్ లిబరేషన్ ఆర్మీ భారతదేశం నుంచి సహాయం కోరుతూ.. ఆదివారం లేఖ రాసింది.. భారతదేశం పాకిస్తాన్ పై దాడి చేయాలని కోరింది. భారతదేశం ఒక అడుగు ముందుకు వేయాలి.. పశ్చిమ దేశాల నుండి దానిని నాశనం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపింది. బలూచ్ లిబరేషన్ ఆర్మీ ఏ దేశానికీ కీలుబొమ్మ కాదని, ప్రాంతీయ సైనిక.. రాజకీయ సమీకరణాలలో నిర్ణయాత్మక పార్టీగా ఎదిగిందని స్పష్టం చేసింది. పాకిస్తాన్ శాంతి ? కాల్పుల విరమణ ప్రకటనలను తప్పుడు ప్రచారం.. మోసంగా అభివర్ణించింది. ఇది పాకిస్తాన్ వ్యూహాత్మక చర్య మాత్రమే అని లేఖలో పేర్కొంది. పాకిస్తాన్ మాటలకు బలైపోవద్దని, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని తాము భారతదేశం, ప్రాంతీయ శక్తులకు విజ్ఞప్తి చేస్తున్నామని కోరింది.. పాకిస్తాన్‌ను ఉగ్రవాద దేశంగా అభివర్ణించిన , పాకిస్తాన్ నిఘా సంస్థ ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రంగా పనిచేస్తుందని పేర్కొంది. ఎలాంటి బాహ్య మద్దతు లేకుండా, బలూచిస్తాన్ గడ్డపై పాకిస్తాన్ లాంటి అణ్వాయుధ శక్తిని అనేక రంగాల్లో ఓడించామని బలూచ్ లిబరేషన్ ఆర్మీ ప్రకటించింది. పాకిస్తాన్‌ను దాని మూలాల నుండి నిర్మూలించడానికి భారతదేశం తమకు రాజకీయ, దౌత్య, సైనిక మద్దతు ఇవ్వాలి. పాకిస్తాన్ ఉన్నంత కాలం ఈ ప్రాంతంలో ఉగ్రవాదం, అస్థిరత కొనసాగుతాయని బిఎల్ఏ తెలిపింది. భారతదేశం పాకిస్తాన్‌ను నాశనం చేయాలని నిర్ణయించుకుంటే, పశ్చిమ సరిహద్దు నుండి సైనిక మద్దతు అందించడానికిసిద్ధంగా ఉందని బలూచ్ లిబరేషన్ ఆర్మీ తెలిపింది. ప్రపంచం ఈ అవకాశాన్ని గుర్తించకపోతే, బలూచ్ ప్రజలు ఈ పోరాటాన్ని స్వయంగా కొనసాగిస్తారని చెప్పింది. స్వతంత్ర బలూచిస్తాన్ మాత్రమే ఈ ప్రాంతంలో శాశ్వత శాంతి, సమతుల్యత, ఉగ్రవాదాన్ని అంతం చేయగలదని పేర్కొంది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.